ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

21-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 141, పేజీలు : 10+4 వెల : 6.50

కాంగ్రెస్‌లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీనం? పిసిసిచీఫ్‌గా షర్మిల? 2లో

మార్గదర్శిలో అక్రమాలు 6లో
నిజమే: ఎపిసిఐడి అదనపు డిజి

## అమెరికా, ఈజిప్ట్ పర్యటనకు

# ప్రధాని మోడీ పయనం



నేడు యుఎన్ అంతర్జాతీయ యోగా వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని
తర్వాత అధ్యక్షుడు బైడెన్‌తో భేటీ
అమెరికా కాంగ్రెస్ ఉభయసభల్లో ప్రసంగం

**న్యూఢిల్లీ, జూన్20:** నాలుగు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ మంగళవారం ఉదయం ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో వెళ్లారు. ప్రధాని బుధవారం నుంచి అమెరికాలో అధికారిక పర్యటన చేయనున్నారు. ఈ పర్యటన ఇండో, అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు దోహదపడుతుందని ప్రధాని తెలిపారు. ఈ పర్యటనలో మోడీ తీరిక లేకుండా గడపనున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో భేటీ కానున్నారు. ఈ నాలుగు రోజుల పర్యటనలో ట్విటర్ అధినేత ఎలాన్ మస్క్ సహా దాదాపు రెండు డజన్ల మందితో సమావేశం కానున్నారు. అమెరికా పర్యటనలోభాగంగా తొలుతమోడీ న్యూయార్క్ నగరంలో పర్యటించనున్నారు. 21బుధ వారం ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యాలయంలో అంత ≫2



మంగళవారం పూరీ జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న లక్షలాది భక్తజనం 5లో

## నా సవాల్ స్వీకరించకపోతే

# తోక ముడిచినట్లే!

## పవన్‌కు ద్వారంపూడి రెండో సవాల్



**కాకినాడ సిటీ/రూరల్, జూన్ 20, ప్రభాతవార్త:** నన్ను డెకాయిట్, అక్రమార్కుడు అంటూ సంభోదించి నన్ను ఓడిస్తానని బీరాలు పలికిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తనపై పోటీకు సిద్ధమా.. పోటీ చేస్తావా లేదా క్లారిటీ ఇచ్చి జిల్లా దాటి పోవాలని, లేని పక్షంలో నాపై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకున్నట్టు తాను భావిస్తానని, కాకినాడ నగర ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు రెండవసారి సవాల్ విసిరారు. మంగళవారం మద్యాహ్నం కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. ఈనెల 18న వారాహి సభలో నాపై చేసిన వ్యక్తిగత దూషణలు, ఆరోపణలను నిరూపించి, కాకినాడ నగరంలో తనపై పోటీ చేసి గెలవమని సవాల్ విసిరారు.

నా సవాల్ స్వీకరించకపోతే, నీ సభలో నువ్వు మాట్లాడిన మాటలు, ఆరోపణలు అబద్ధం అని ప్రజలు గ్రహిస్తారని ఆయన తెలిపారు. ఎక్కడ నీ సభ జరిగితే అక్కడ స్థానిక శాసనసభ్యుడిని దూషించడం అలవాటు అని నీ ≫2



## విజయవాడలో

# భారీ వర్షం

**విజయవాడ, జూన్20, ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యధిక వేసవి ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న విజయవాడ నగరానికి ఉపశమనం లభించింది. మంగళవారం సాయంత్రం ఒక్క సారిగా వాతావరణం చల్లబడింది,గత నెలతో సహా ఈ నెలలో ఇప్పటి వరకు విజయవాడ నగరంలో సగటు ఉష్ణోగ్రత దాదాపు 42 డిగ్రీలుఉంది.ఎండ వేడిమి, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోయారు.ఈ నేపథ్యంలో నైరుతి రుతుపవనాల కదలిక ప్రభావంతో విజయవాడలో భారీ వర్షం కురిసింది,ఈ వానతో వాతావరణంలో మార్పుచోటు చేసుకుంది. భారీ వర్షానికి నగరంలో రోడ్లన్ని ≫2

# పేద విద్యార్థులను తీర్చిదిద్దుతాం

## టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు 'ఆణిముత్యాలు' ప్రదానం చేసిన సిఎం జగన్

### ప్రథమస్థానానికి రూ. లక్ష, ద్వితీయస్థానానికి రూ. 75వేలు, తృతీయస్థానానికి రూ. 50 వేలు అందజేత



టెన్త్ టాపర్‌కు ఆణిముత్యాలు అవార్డు అందిస్తున్న సిఎం జగన్

**విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచాన్ని శాసించే దిశలో పేదవర్గాలకు చెందిన విద్యార్థులను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.చదువులకు పేదరికం ఆటంకం కాకూడదన్నారు.ప్రతి ఒక్కరు కనీసంమ డిగ్రీ చదవాలన్నారు."జగన్ మామ" ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మార్పులు వస్తున్నాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎపి విద్యార్థులు పోటీపడాలనేది తమ తపన అన్నారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో అంతర్జాతీయ స్థాయి సిలబస్‌ను అమలు చేస్తామన్నారు.పరీక్షా విధానంలోను ఇప్పటికి మార్పులు చేసామన్నారు. కొత్తగా అంతర్జాతీయ స్థాయి పరీక్షా విధానం అమలుకు యోచిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు స్కూల్స్‌తో పోటీ పడేలా ప్రభుత్వ పాఠశాలలు రూపు రేఖలు మార్చామన్నారు. సౌకర్యాలన్ని మెరుగయ్యాయని వివరించారు. రాష్ట్ర ≫2




మంగళవారం రాష్ట్రపతి ముర్ముకు పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# కాంగ్రెస్‌లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విలీనం?

## ఆంధ్రప్రదేశ్ పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిల?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్20:** కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీనం కానుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలను కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలు ఆమెతో సంప్రదింపులు జరిపే యత్నంలో ఉన్నారని తెలుస్తోంది. వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలన్న అంశంపై షర్మిల భర్త అనిల్‌కు ఫోన్ చేసి కాంగ్రెస్ అగ్రనేత కెసి వేణుగోపాల్ మాట్లాడారని తెలుస్తోంది. ఈ విషయంలో రెండు,మూడు రోజుల్లో విజయమ్మ,షర్మిలతో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చర్చలు చేసే అవకాశం ఉందని సమాచారం. కాగా, జగన్ టార్గెట్‌గా కాంగ్రెస్ వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటున్నట్లుందని మరో సమాచారం. ఈ నేపథ్యంలో ఏపి పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిలను కాంగ్రెస్ అధిష్ఠానం నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏపిలో బలమైన నాయకత్వం లేనందున అక్కడ కాంగ్రెస్ చాల బలహీన పడిపోయింది. ఇప్పటికే గత 7,8 ఏళ్లగా ఇద్దరు,ముగ్గురు పిసిసి చీఫ్‌లు మారారు. దీంతో బలమైన నాయకత్వం కోసం కాంగ్రెస్ శ్రేణులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపి పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిల వస్తే ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, వైఎస్ షర్మిల ఇటీవల రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన నాయకత్వ తీరును అభినందించారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపించిన డిప్యూటీ ముఖ్యమంత్రి డికె శివకుమార్‌ను కూడా కలిసి ఆమె అభినందించారు కూడా. అంతకు ముందు డికెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మొత్తంగా వైఎస్ షర్మిల పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనమైన పక్షంలో ఆమెకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జూలై 8న ఇడుపుల పాయకు సోనియా,రాహుల్‌గాంధీ ఇతర కాంగ్రెస్ అగ్రనేతలు దివంగతనేత వైఎస్సార్‌కు నివాళులర్పించ నున్నారని తెలుస్తోంది. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని దివంతగత నేత వైఎస్సార్ కోరిక ఉండేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. తండ్రి కోరిక నెరవేర్చేందుకు కాంగ్రెస్ వైపు షర్మిల అడుగులు వేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.


మంగళవారం జమ్మూ ప్రాంతంలోని ఒక బ్రిడ్జిపై యోగా సాధన చేస్తున్న సైనిక సిబ్బంది

# ప్రధాని మోడీ పయనం

జాతీయ యోగా వేడుకల్లో ప్రధాని పాల్గొననున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలన్న భారత ప్రతిపాదనకు ఆమోదం లభించిన చోట యోగా వేడుకల్లో పాల్గొనే అవకాశం రావడం సంతోషంగా ఉందని మోడీ వెల్లడించారు. న్యూయార్క్ తర్వాత నేరుగా ప్రధాని వాషింగ్టన్ వెళ్లనున్నారు. వాణిజ్యం, సాంకేతికత, సృజనాత్మకత వంటి పలు రంగాల్లో ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతాన్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. రక్షణ రంగంలో ఇరు దేశాలు పరస్పరం సహకారం కోసం ఈ పర్యటన చేపట్టినట్లు తెలుస్తోంది. బైడెన్‌తో చర్చల్లోభాగంగా ఉమ్మడిగా రక్షణ ఉత్పత్తుల తయారీ, అభివృద్ధికి రోడ్డు మ్యాప్ రూపొందించాలని భారత్ భావిస్తోంది. ఈ పర్యటనలోనే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దంపతులు శ్వేతసౌధంలో మోడీకి విందు ఇవ్వనున్నారు. తర్వాత అమెరికా కాంగ్రెస్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారు. గతంలో ట్రంప్ హయాంలో అమెరికన్ కాంగ్రెస్‌ను ఉద్దేశించి మాట్లాడిన మోడీ ఈ ఘనత సాధించిన తొలి భారత ప్రధానిగా రికార్డు సృష్టించారు. ఈ పర్యటన అనంతరం మోడీ ఈజిప్టులో పర్యటించనున్నారు. జూన్ 25న భారత్ చేరుకోనున్నారు. ప్రపంచంలోనే అపర కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ భేటీ కానున్నారు. తర్వాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త, రచయిత, సైన్స్ కమ్యూనికేటర్ నీల్ డి గ్రాస్సే టైసన్‌తో ప్రధాని సమావేశం కాన్నుట్లు తెలు స్తోంది. వరల్డ్ బ్యాంక్ మాజీ చీఫ్ ఎకనమిస్ట్ పాల్ మైకెల్ రోమర్‌తోనూ మోడీ భేటీ కానున్నారు. ఇదే పర్యటనలో భారత మూలాలున్న సింగర్, 2022 గ్రామీ అవార్డు విన్నర్ ఫాలూ షాతో మోడీ సమావేశం కానున్నారు. వీరితోపాటుచాలామంది అమెరికాలోని రక్షణశాఖలో పనిచేసిన మాజీఅధికారులను కలవనున్నారు.

## వివేకా హత్యకేసులో అప్రూవర్ దస్తగిరిపై కేసు నమోదు

**పులివెందుల, జూన్ 20, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిపై పులివెందుల పోలీసుస్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పట్టణంలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం సమీపంలోని జయమ్మ కాలనీలో ఉంటున్న దస్తగిఇ తన నివాసంలో అదే వీధికి చెందిన తన కుమారుడు గూగూడువల్లీని నిర్బంధించి చిత్రహింసలకు గురి చేస్తున్నాడని, కాపాడాలంటూ అతని తల్లి కుళ్లాయమ్మ పోలీసులను ఆశ్రయిం చారు. దీంతో ఎస్ఐ హుసేన్ తన సిబ్బందితో కలిసి దస్తగిరి ఇంట్లో నిర్బంధించిన ఆ బాలుడిని విడిపించారు. పులివెందులలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యసేవలందించారు. ఈ విషయం తెలుసుకున్న బాధితుల బంధువులు, వైఎస్సార్సీపీ నాయకులు ఆసుపత్రి వద్దకు చేరుకు న్నారు. వైద్యసేవల అనంతరం బాలుడిని స్టేషన్‌కు తీసుకువెళ్తుండగా పోలీసుల వాహనాన్ని బాధితుడి బంధువులు అడ్డగించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# తోక ముడిచినట్లే!

పార్టీకి చంద్రబాబు నాయుడు స్క్రిప్ట్ తప్ప జెండా, అజెండాలు లేవని ఎద్దేవా చేశారు. కొన్ని సంవత్సరాలుగా కాపులు, రెడ్డిలు కలిసి ఉంటున్నారని, వారిని విడదీసి పబ్బం గడుపుకోవాలనే దుష్ట ఆలోచన నీ ద్వారా చంద్రబాబు తీర్చుకుంటున్నాడని దుయ్యబట్టారు. నువ్వు నాపై చేసిన వ్యక్తిగత ఆరోపణలకు నేను, నామద్దతు దారులు వలన అనుకోని అలజడి జరిగితే, దాన్ని రాజకీయానికి వాడుకోవాలని చంద్రబాబు నాయుడి గుంటనక్క బుద్ధి అని విమర్శించారు. తనకు తన కుటుంబానికి అండగా నిలిచిన ముద్రగడ పద్మనాభానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత మాట్లాడారు. గతం వారం రోజులుగా వారాహి యాత్రలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మాట్లాడుతున్న మాటలు అభ్యంతరకరంగా, జగుప్సాకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై యువతకు దిశానిర్దేశం ఇస్తారని చాలామంది ఆశించారని కానీ అందుకు భిన్నంగా ఈ యాత్ర జరుగుతోందన్నారు. ప్రజాక్షేత్రంలో పోరాడి గెలిచిన సిఎం జగన్, ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డిని విమర్శించడం అనైతికం అని గీత దుయ్యబట్టారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడారు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు చేయడం పరిపాటిగా మారిందని దాన్ని సమాజం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ ఆత్మ పరిశీలన చేసుకుని తాను మాట్లాడే భాష మార్చుకోవాలన్నారు. రాజకీయాల్లో అహ్లాదకరమైన పోటీ ఉండాలి కానీ అసభ్య పదజాలం మంచిది కాదన్నారు. తన పార్టీ విధి విధానాలు తెలియజేయకుండా ఎటువంటి నిర్ణయాలు లేకుండా టిడిపి కోసం చంద్రబాబు నాయుడు కోసం పవన్ కల్యాణ్ రాష్ట్రంలో యువతను మోసం చేయవద్దని హితవుపలికారు. తాను రాజకీయాల్లో తాను హీరోనని భావిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని, నాయకులను విలన్లుగా ఊహించుకోవడం వెనుక అతని మానసిక పరిస్థితి సరిగ్గా లేదని అవగతం అవుతుందన్నారు. బొత్స సత్యనారాయణ, అవంతి శ్రీనివాస్, పేర్ని నానీ, కొడాలి నాని, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలు చేయడం పవన్‌కల్యాణ్‌కు అలవాటుగా మారిందని, అవసరంకోసం రాజకీయాలు చేయడం, అప్పుడప్పుడు యాత్రలు చేయడం సీజనల్ రాజకీయాలు పవన్ కల్యాణ్‌కే చెల్లిందన్నారు. సిఎం జగన్‌పైకాని అనవసర ఆరోపణలు చేస్తే తిప్పి కొడతామని హెచ్చరించారు. సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడిపై చేసిన ఆరోపణలు నిజమైతే, మీరు కాకినాడ నుండి పోటీ చేసి మీ నిజాయితీ నిరూపించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, జడ్పిటిసీలు నులుకుర్తిరామకృష్ణ, యాళ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షం

జలమయం అయ్యాయి. పలు చోట్ల లోతట్టు ప్రాంతాల్లో కాల్వలు పొంగి వాహనాల రాకపోకలు కొంత ఇబ్బంది కలిగింది. జాతీయ రహదారిపైన సైతం వాన నీరు కాసేపు నిలిచివుంది.కారల్‌మార్క్స్,మహాత్మాగాంధీ రోడ్డులో పలు క్రాస్‌లపైకి వాన నీరు చేరడంతో పాదచారులు, ద్విచక్రవాహన దారులు ఇబ్బంది పడ్డారు. నైరుతి రుతు పవనాల కదిలకతో విజయవాడ నగరంతో పాటు ఎన్టీఆర్, కృష్ణా,గుంటూరు,ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాలో వాతావరణం చల్లబడటంతో పాటు ఒకమోస్తరు నుంచి భారీ వానలు కురిసాయి. ఆయా ప్రాంతాల్లో ఎండ వేడిమితో ఇబ్బంది పడ్డ ప్రజలు వాన రాకతో సంతోషపడ్డారు.లభించిన సమాచారం మేరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలు వానలు పడ్డాయి.కొన్ని చోట్ల ఈదురు గాలులతో కూడిన వానలు పడ్డాయి,ఇక నైరుతి పవనాల రాయలసీమ,దక్షిణాం ధ్రలోని పలు ప్రాంతాలకు, కీలకంగా నెల్లూరుజిల్లా కావలి వరకు విస్తరించినట్లు రాష్ట్ర విపత్తు నిర్వాహణ సంస్థ ఎండీ డాక్టర్ బీఆర్ అంబేద్కరు నేటి రాత్రి మీడియాకు వివరిచారు.రెండు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు, మిగిలిన చోట్ల తేలిక పాటి జల్లులు పడే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. రేపు పార్వతిపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,పల్నాడు,బాపట్ల ,,ప్రకాశం, నెల్లూరు జిల్లాల వరకు సన్నపాటి జల్లుతో కూడిన వానలతో పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.వాతావరణ శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి నేటిసాయంత్రం ఆరుగంటల ప్రాంతానికి విజయవాడలో 66.5 మి.మీలు, ప్రకాశం జిల్లా కొండెపిలో 64 మి.మీ ,ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరులో 58.5 మి.మీలు,గుంటూరు జిల్లా కొల్లిపరలో 49.5 మిమీ వర్షపాతం నమోదూనట్లు వివరించారు. భారీ వర్షాల నేపధ్యలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అక్కడక్కడ పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఖరీఫ్ పనులకు ఉపక్రమించే రైతులు, వ్యవసాయ కార్మికులు జాగ్రత్తగా ఉండాలి.

# అభద్రతాభావం వీడండి

## ముస్లిం ఆత్మీయ సమావేశంలో పవన్ కల్యాణ్

**కాకినాడ బ్యూరో, జూన్ 20, ప్రభాతవార్త:** ఈ దేశంలో అన్ని మతాలుకు, రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని ముస్లిం సామాజిక వర్గం వారు తాము మైనారిటీస్ అనే అభద్రత భావం వీడాలని జనసేనఅధినేత పవన్ తెలిపారు. మంగళవారం జనసేన వారాహి యాత్రలో భాగంగా స్థానిక హెలికాన్ టైమ్స్ (ముత్తా క్లబ్ నందు) ముస్లిం సామాజిక ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ మతమైన అతివాదం ప్రమాదకర మన్నారు.

మన మతాన్ని విశ్వసిస్తూ పరమత సహనం ఉండాలన్నారు. స్వాతంత్ర్య తర్వాత మహ్మద్ జిన్నా ప్రతిపాదనతో అఖండ భారతదేశం ముస్లిం, హిందూ దేశాలుగా విడిపోయాయన్నారు. పాకిస్తాన్‌లో ఉన్న లక్షల మంది మత గొడవలలో చనిపోయారన్నారు. తాను అధికారంలోకి వస్తే ముస్లిం సామాజికవర్గం వారు గౌరవంగా జీవించేలా పరిపాలన చేస్తానన్నారు. తనను నమ్మి అధికారం ఇవ్వాలని కోరారు.

# పేద విద్యార్థులను తీర్చిదిద్దుతాం

స్థాయిలో పదో తరగతిలో టాపర్స్‌గా నిలిచిన 42 మంది విద్యార్థిని, విద్యార్థులకు, ఇంటర్మీడియట్‌లో గ్రూపులు వారిగా ప్రతిభను చూపిన 26 మందికి ఏపీ ప్రభుత్వం విద్యార్థులకు 'జగనన్న ఆణిముత్యాలు-స్టేట్ బ్రిలియెంట్స్' అవార్డులను ఇస్తోంది. మంగళవారం విజయవాడలో ఎ-కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వేడుకల్లో టెన్త్, ఇంటర్‌లో ఆణి ముత్యాలుగా నిలిచిన విద్యార్థులకు సీఎం జగన్ సంబంధిత నగదు అవార్డులను, జ్ఞాపికలు, పతకాలు, ప్రశంసా పత్రాలను అందించారు.వారిని సముచిత రీతిలో సిఎం జగన్ సత్కరించారు. రాష్ట్ర స్థాయిలో టెన్త్‌లో ప్రతిభ కన్పర్చిన విద్యార్థులకు ప్రథమస్థానం కింద రూ.లక్ష,ద్వితీయ స్థానం కింద రూ.75వేలు, తృతయ స్థానం కింద రూ.50వేలు అందించారు. జిల్లా స్థాయిలో నగదు పురస్కారం ప్రథమ స్థానానికి రూ.50వేలు, ద్వితీయ స్థానం కింద రూ.30వేలు, తృతీయ స్థానం కింద మొత్తం 609 మంది విద్యార్థులకు, నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానానికి నగదు పురస్కారం 15వేలు, ద్వితీయ నగదు పురస్కారం కింద రూ.10వేలు, తృతీయ నగదు పురస్కారంగా విద్యార్థులకు 681 మంది విద్యార్థులకు, ఆయా పాఠశాల స్థాయిలో నగదు పురస్కారం కింద ప్రథమ స్థానానికి రూ.3వేలు ద్వితీయ స్థానం కింద రూ.2వేలు, తృతీయ స్థానం కింద రూ.1000లు మొత్తం 20,299 మంది విద్యార్థులకు అందిస్తారు. ఇంటర్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో గ్రూపుల వారిగా 26మంది టాపర్స్‌కు రూ.లక్ష చొప్పున, జిల్లా స్థాయిలో గ్రూపులు వారిగా టాపర్స్‌కు రూ.50వేలు చొప్పున 662 మందికి ప్రధానం చేస్తారు. ర్యాంకర్లుకు సమాన మార్కులతో ఎంత మంది ఉన్నా అందరిని సత్కరించనున్నారు.ప్రతి ఒక్క విద్యార్థికి నగదుతో పాటు సర్టిఫికేట్,పతకం అందిస్తారు.రాష్ట్ర స్థాయి ఆణిముత్యాలు అవార్డుల కార్యక్రమంలో సిఎం జగన్ రాష్ట్రస్థాయి ర్యాంకర్లుకు అవార్డులు ప్రధానం చేసారు.మిగిలిన వారికి జిల్లా, నియోజకవర్గ, పాఠశాల స్థాయిలో అవార్డులను మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రముఖుల ద్వారా అందజేస్తారు.అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సిఎం జగన్ ఉద్వేగభరితంగా ప్రసంగిస్తూ చదువు కోసం తమ వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని సిఎం వైఎస్ జగన్ హామీ ఇచ్చారు.మట్టి నుంచి గడ్డిగా పెరిగిన ఈ మొక్కలు, ప్రపంచానికి అభివృద్ధి ఫలాలు అందించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలను మరింతగా మార్చాలని అనిపిస్తోందన్నారు. జగనన్న గోరు ముద్దలోను మార్పులు చేసామని తెలిపారు. మొదటి సారి ప్రభుత్వ స్కూళ్ళలోను ఇంగ్లీష్ మీడియం, సిబిఎస్ఇ సిలబస్ అందుబాటులోకి వచ్చిందన్నారు. తొలిసారి బైజూస్ కంటెంట్ కుడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందుబాటులోకి వచ్చిందన్నారు.

మూడవ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లను నియమిస్తున్నామని పునరుద్ఘాటించారు.విదేశీ విశ్వ విద్యాలయాల్లో సీటు తెచ్చుకుంటే వారి రూ.1.80కోట్లు వరకు ఫీజు కట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి రంగంలో మన పిల్లలు ఎదగాలని, ఎగరాలని కోరుకున్నారు.మన పిల్లలు ప్రపంచానికి నాయకత్వం వహించాలన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్‌లు కుడా తీసుకుని వస్తామన్నారు.ఆ రోజు దగ్గరలోని ఉందని ఉద్ఘాటించారు. పరీక్షా విధానంలోను సమూల మార్పులు తీసుకొస్తామని సిఎం జగన్ చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఛాట్ జీపీటీ యుగంలో ఉన్నామన్నారు. మనం వేగంగా మారకపోతే, మనం ఎక్కడ ఉన్నామో మనకే తెలియని పరిస్థితులు ఏర్పడతాయని హెచ్చరించారు. ర్యాంకులు తెచ్చుకోక పోయిన విద్యార్థులు కూడా మనకు ముఖ్యమన్నారు. అరకదున్నినప్పుడే వజ్రాలు బయటకు వస్తాయని విద్యార్థులకు స్ఫూర్తిదాయక మార్గదర్శనం చేసారు.గతంలో ఏ ప్రభుత్వాలు కుడా చదువుపై దృష్టి పెట్టలేదన్నారు.తాము క్వాలిటీ విద్యపై ఎక్కువగా దృష్టి పెట్టామని అన్నారు. విద్యాదీవెన పాటు వసతి దీవెన పథకాల్ని చేపట్టామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలనుంచి చదివి పదవ తరగతిలో ప్రతిభావంతమైన రీతిలో మార్కులు సాధించడం పట్ల విద్యార్థుల మోములో కన్పిస్తున్న ఆత్మస్థయిర్యం తనకు నచ్చిందన్నారు.అందుకే ప్రభుత్వ బడులు, ప్రభుత్వ కళాశాలల్లో మరినిమ్న మార్పులు తీసుకునియ రావాలనే కోరిక పెరిగిందన్నారు. బడులు తెరిచ సమయానికి జగనన్న విద్యాకానుక కిట్ అందజేసామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మార్పులు చేసామన్నారు.మనం చదువుకుంటున్న స్కూళ్లలో అన్ని మారాయన్నారు. గతంలో సబ్జెక్టు టీచర్లు లేని పరిస్థితి ఉందన్నారు.ఇప్పుడు మూడవ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు ఉండేలా చూస్తున్నామని సిఎం తెలిపారు. క్లాస్ రూమ్‌లో డిజిటల్ బోధనతో ప్రతి పిల్లలకు చదువు మరింత నేర్పించేంతగా ప్రభుత్వ బడుల్లో జరుగుతుందన్నారు.లీడరు షిప్ పెంచే విధంగా చదువులు ఉండాలని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యారంగం మారబోతుందన్నారు.ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతిభను కన్పర్చిన 22,710 మంది విద్యార్థులను సత్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది విద్యార్థులను సత్కరిస్తామని అన్నారు.బడుల్లో మార్పులు చేస్తామన్నారు. విద్యార్థులు మరింత రాణించాలన్నారు.టెన్త్‌లో 18 మంది అబ్బాయిలు 24 మంది ఆడపిల్లలు,ఇంటర్‌లో ఇద్దరు అబ్బాయిలు, 25మంది అమ్మాయిలు ప్రతిభ కన్పర్చారని తెలిపారు.

ఆడపిల్లలను బడులకు పంపిస్తే మరింతగా రాణిస్తారనడానికి ఇది మంచి ఉదాహరణ అన్నారు..గత ప్రభుత్వంలో పెత్తందార్లు చేతిలో బందీ అయిన విద్యా వ్యవస్థలో ప్రస్తుతం తమ ప్రభుత్వం మంచి మార్పులు తెచ్చిందన్నారు. రూ.లక్షల్లో విద్యార్థులనుంచి డబ్బులు గుంజే కార్పొరేట్ పాఠశాలల కన్నా మిన్నగా పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ బడుల్లో వసతలు కల్పించిందన్నారు. ఇంగ్లీషు మీడియం తీసుకొచ్చి, డిజిటల విద్యను ప్రవేశపెట్టి మెరుగైన విద్యనందిస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబం నుంచి ఒక డాక్టర్,ఒక ఇంజినీర్, ఒక కలెక్టర్, ఒక సైంటిస్ట్, ఒక ఎంటర్‌ప్రైన్యూర్, ఒక లీడరు వంటి ఆణి ముత్యాలు రావాలన్న తపన, తాపత్రయంతో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, హోం మంత్రి తానేటి వనిత, మంత్రి ఉషశ్రీచరణ్,కారుమూరు నాగేశ్వరరావు,మెరుగు నాగార్జున,విజయవాడ మేయర్ రాయన భాగలక్ష్మి, హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

21-6-2023 బుధవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి మృగశిర

తదియ మ.12-39; పుష్యమి రా.11-32

వర్జ్యం ఉ.05-54 ల 07-39

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** విశేష వస్తువులు లభిస్తాయి. క్రయ-విక్రయాలు యథాతథం.

**వృషభం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. ప్రయాణ సూచన.

**కర్కాటకం:** ప్రశాంతత కరువవుతుంది. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**కన్య:** శారీరక శ్రమ అధికం. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**తుల:** ఉన్నతాధికారం లభిస్తుంది. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు పొందుతారు.

**వృశ్చికం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. మొండి బకాయిలు వసూలవుతాయి.

**ధనస్సు:** ఖర్చులు అధికం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** కోర్టు విషయాలు సానుకూలం. వ్యాపారులకు పోటీ అధికంగా ఉంటుంది.

**కుంభం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. వృత్తి రంగాల్లోనివారికి లాభం.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కుటుంబ సమస్యలు తీరుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:20/06/23

| DAY - SINGAM SERIES Dr No:192 | DAY - KUIL SERIES Dr No:192 |
|---|---|
| 1st Prize Rs.100000/- 129976 | 1st Prize Rs.100000/- 259423 |
| 2nd Prize Rs.7000/- 47555 | 2nd Prize Rs.7000/- 22087 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00157 01218 43518 53732 55346 | 12007 23932 29065 29527 31137 |
| 66931 67764 78742 87932 93262 | 33962 54343 66627 73140 97412 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2133 2379 5229 5537 6391 7319 7793 | 0089 0453 0627 2200 2512 2583 2970 |
| 8205 8813 9038 | 3576 7324 9477 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1551 1728 2978 3962 3976 4779 6974 | 0295 1770 3398 5469 5851 5854 5993 |
| 8013 8876 9211 | 7548 8198 8904 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0036 1472 3191 5158 6711 8259 9236 | 0202 1784 3232 4787 6868 7906 9219 |
| 0131 1621 3209 5210 6775 8260 9398 | 0252 1867 3290 4876 7070 7934 9238 |
| 0335 1646 3255 5266 6890 8295 9467 | 0263 1900 3523 4994 7097 7989 9345 |
| 0551 1798 3815 5294 7029 8419 9556 | 0458 1967 3532 5003 7200 8017 9361 |
| 0677 1843 4088 5400 7152 8679 9659 | 0502 2045 3560 5126 7211 8135 9682 |
| 0679 1901 4118 5647 7205 8693 9724 | 0583 2079 3651 5368 7327 8336 9805 |
| 0804 1915 4194 5718 7414 8744 9752 | 0847 2172 3660 5386 7340 8363 9900 |
| 0815 1960 4242 5820 7435 8788 9843 | 0986 2193 3682 5415 7352 8505 9927 |
| 0935 2048 4245 6043 7463 8858 9901 | 0997 2292 3739 5670 7455 8511 9971 |
| 0975 2128 4260 6130 7600 8930 9965 | 1023 2587 3837 5697 7489 8565 9996 |
| 0985 2305 4278 6157 7751 8945 | 1070 2636 4052 5860 7649 8710 |
| 0991 2549 4570 6430 7901 9043 | 1204 2867 4217 6160 7716 8908 |
| 1066 2800 4611 6489 7955 9057 | 1329 2902 4225 6327 7819 9019 |
| 1208 3072 4718 6527 8177 9066 | 1369 2903 4251 6568 7829 9074 |
| 1365 3082 4900 6588 8223 9093 | 1383 3022 4262 6709 7839 9218 |

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:20/06/23

| DAY - ROSA SERIES Dr No:192 | DAY - DEAR SERIES Dr No:192 |
|---|---|
| 1st Prize Rs.100000/- 871284 | 1st Prize Rs.100000/- 329841 |
| 2nd Prize Rs.7000/- 90744 | 2nd Prize Rs.7000/- 13432 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04149 07107 14433 16435 27876 | 07645 35309 54690 68172 72730 |
| 34561 86486 89240 90716 95637 | 74064 78070 87666 90128 91855 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0113 0227 0682 1657 2893 3423 5883 | 1117 2564 3420 5975 6639 7021 7124 |
| 6896 8082 9206 | 8505 8762 9884 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0768 1443 1530 3099 4066 5682 7231 | 0520 1341 1371 2829 3159 3780 4597 |
| 7539 8499 9309 | 4992 5926 7473 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0003 2368 4376 5041 6869 8036 9218 | 0025 1639 2930 4141 5633 7500 8851 |
| 0008 2564 4379 5193 6974 8171 9356 | 0095 2030 3007 4154 5709 7538 8914 |
| 0093 2630 4408 5202 7087 8186 9498 | 0102 2192 3055 4469 5843 7543 9014 |
| 0140 3077 4438 5482 7145 8218 9531 | 0133 2272 3120 4484 6065 7661 9078 |
| 0200 3132 4484 5513 7164 8269 9652 | 0397 2278 3160 4559 6371 7662 9335 |
| 0237 3291 4516 5847 7224 8295 9704 | 0448 2314 3195 4802 6376 7748 9431 |
| 0377 3338 4528 5916 7391 8376 9737 | 0540 2380 3257 4815 6418 7773 9707 |
| 0853 3447 4542 5961 7530 8417 9751 | 0553 2434 3387 4820 6698 7799 9734 |
| 0885 3585 4597 6086 7537 8523 9874 | 0580 2441 3474 4871 6886 8187 9863 |
| 0977 3679 4617 6163 7624 8710 9920 | 0617 2534 3607 5081 7091 8190 9885 |
| 1004 3710 4644 6180 7636 8957 | 0863 2634 3790 5179 7197 8346 |
| 1702 4100 4753 6188 7771 9012 | 1015 2713 3816 5268 7255 8467 |
| 1736 4118 4920 6411 7787 9056 | 1269 2742 3900 5406 7327 8555 |
| 2248 4224 5006 6572 7840 9063 | 1370 2804 4026 5494 7370 8589 |
| 2359 4316 5013 6659 7885 9093 | 1524 2874 4074 5566 7421 8712 |

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:20/06/23

| DAY - THANGAM SERIES Dr No:192 | DAY - VAIRAM SERIES Dr No:51 |
|---|---|
| 1st Prize Rs.100000/- 473859 | 1st Prize Rs.50000/- 148437 |
| 2nd Prize Rs.7000/- 85314 | 2nd Prize Rs.7000/- 97029 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07264 19386 20492 29991 37399 | 13865 33496 35683 41374 59817 |
| 42677 53475 54633 66180 94862 | 70731 70985 85200 97247 98266 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0107 2412 2798 2966 3183 5394 5675 | 0561 0650 1279 3009 3627 3803 4695 |
| 5824 6574 7582 | 4875 8301 9763 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2907 4401 4781 4996 5407 5780 7165 | 0176 0591 1118 3262 5066 5151 6276 |
| 7357 7686 8009 | 7805 9232 9967 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0144 1706 3140 4534 5851 7719 9192 | 0044 1520 3149 4944 6319 7489 9077 |
| 0435 1727 3259 4570 6257 7768 9505 | 0148 1752 3336 4950 6353 7574 9125 |
| 0713 1877 3260 4640 6287 7779 9529 | 0238 1832 3338 5092 6361 7619 9153 |
| 0745 2081 3277 4657 6442 7791 9625 | 0296 1833 3715 5099 6442 8097 9401 |
| 0793 2224 3371 4767 6511 7879 9637 | 0513 1993 3725 5125 6486 8321 9454 |
| 0965 2399 3427 4772 6743 7994 9684 | 0526 1996 3775 5224 6535 8378 9538 |
| 1043 2447 3601 4795 6883 8053 9853 | 0545 2411 4013 5537 6545 8385 9600 |
| 1068 2467 3795 4921 6908 8259 9859 | 0598 2414 4158 5568 6854 8417 9651 |
| 1192 2536 3922 5114 6922 8440 9898 | 0666 2465 4185 5708 6901 8498 9669 |
| 1269 2555 4153 5127 6990 8659 9918 | 0700 2474 4384 5766 6932 8522 9776 |
| 1396 2709 4189 5135 7003 8775 | 1105 2539 4584 5899 6952 8588 |
| 1431 2717 4323 5478 7208 8842 | 1436 2844 4748 6201 7004 8711 |
| 1610 2721 4348 5747 7538 8876 | 1441 2974 4824 6218 7062 8734 |
| 1618 2924 4369 5834 7639 9084 | 1462 3001 4837 6221 7160 8773 |
| 1670 2972 4496 5837 7646 9085 | 1497 3005 4925 6257 7451 9035 |

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:20/06/23

| DAY - NALLANERAM SERIES Dr No:192 | DAY - MANI SERIES Dr No:51 |
|---|---|
| 1st Prize Rs.50000/- 385583 | 1st Prize Rs.50000/- 652276 |
| 2nd Prize Rs.7000/- 75796 | 2nd Prize Rs.7000/- 00451 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00766 31414 34291 42694 51391 | 02453 16638 24997 27455 46171 |
| 63088 85346 97641 98732 99244 | 68406 71471 75877 80099 86436 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0511 1706 1916 2547 3094 4598 6022 | 0116 0903 3013 5443 6430 6474 9290 |
| 7862 8152 8431 | 9316 9744 9804 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0587 0618 2570 2612 3563 3883 4086 | 0027 0572 1069 4785 5066 7412 7963 |
| 5131 5891 7766 | 8363 8528 9218 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0107 2185 3820 4925 6314 7527 9177 | 0062 2415 3510 4855 5822 7241 8486 |
| 0230 2221 3875 5061 6322 7828 9189 | 0353 2434 3569 4883 5967 7302 8547 |
| 0265 2433 3895 5185 6398 7920 9712 | 0564 2448 3593 5076 6108 7360 8622 |
| 0280 2441 3901 5241 6545 8003 9769 | 0980 2560 3662 5166 6158 7610 8744 |
| 0392 2464 3978 5311 6555 8068 9770 | 1205 2576 3686 5223 6221 7702 9033 |
| 0684 2572 4017 5317 6839 8211 9827 | 1293 2668 3766 5316 6371 7736 9094 |
| 0688 2601 4115 5517 6916 8314 9840 | 1331 2707 3934 5322 6417 7883 9105 |
| 0775 2716 4271 5738 6992 8324 9841 | 1383 2773 3993 5408 6559 7885 9170 |
| 0938 2922 4427 5763 7023 8478 9871 | 1414 2827 4232 5410 6590 7923 9584 |
| 1243 3235 4538 5804 7041 8616 9920 | 1550 2949 4257 5524 6763 8104 9992 |
| 1341 3551 4539 5828 7118 8734 | 1650 3083 4292 5599 6811 8122 |
| 1461 3572 4633 5839 7431 8779 | 2057 3125 4396 5609 6943 8182 |
| 1510 3586 4789 5902 7473 8794 | 2062 3170 4465 5641 7055 8282 |
| 2042 3801 4838 5967 7478 8957 | 2080 3184 4509 5665 7181 8381 |
| 2140 3812 4903 6311 7489 9084 | 2401 3299 4544 5783 7235 8439 |

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:20/06/23

| DAY - KUMARAN SERIES Dr No:192 | DAY - VISHNU SERIES Dr No:192 |
|---|---|
| 1st Prize Rs.50000/- 942169 | 1st Prize Rs.50000/- 738452 |
| 2nd Prize Rs.7000/- 34351 | 2nd Prize Rs.7000/- 63689 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03650 03812 19015 20879 52926 | 20199 42839 49041 58971 68861 |
| 56526 68880 78126 91531 97703 | 75913 78699 78719 83815 85490 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0756 4560 4893 5819 7029 7270 7441 | 1181 1583 2054 3055 4629 5424 5513 |
| 9191 9884 9987 | 5666 7361 7950 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0335 0536 1458 3242 3513 4266 5761 | 2106 2186 2357 2595 3610 5202 5302 |
| 6973 9020 9370 | 5413 5682 7456 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0108 1535 2522 4426 5557 7051 8951 | 0082 1380 2998 4514 5660 7034 9164 |
| 0204 1557 2555 4523 5611 7070 9270 | 0108 1589 3068 4536 5789 7263 9209 |
| 0333 1564 2598 4715 5944 7074 9351 | 0118 1677 3152 4638 5803 7386 9218 |
| 0365 1577 3262 4716 6031 7263 9379 | 0166 1684 3159 4686 5810 7556 9244 |
| 0501 1651 3397 4726 6124 7440 9414 | 0269 1894 3168 4704 6026 7851 9276 |
| 0684 1735 3581 4744 6150 7459 9435 | 0337 2016 3179 4716 6193 8007 9377 |
| 1000 1779 3605 4769 6210 7611 9730 | 0623 2345 3493 4850 6303 8074 9607 |
| 1059 1896 3640 4814 6371 7776 9796 | 0669 2374 3688 5151 6381 8095 9626 |
| 1117 1942 3785 4999 6429 8207 9856 | 0781 2601 3703 5199 6428 8141 9649 |
| 1182 2100 3822 5119 6543 8532 9998 | 0858 2618 3767 5237 6510 8626 9664 |
| 1284 2161 4013 5138 6630 8595 | 0864 2633 3857 5278 6520 8670 |
| 1302 2178 4240 5143 6656 8855 | 0902 2659 3888 5432 6644 8727 |
| 1336 2334 4318 5222 6725 8856 | 1151 2733 3913 5468 6700 8821 |
| 1462 2414 4361 5270 6870 8857 | 1318 2871 3990 5576 6871 8913 |
| 1471 2438 4375 5339 6877 8921 | 1339 2936 4028 5612 6875 8995 |

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:20/06/23

| SWARNALAXMI SERIES Dr No:192 | DAY - LION SERIES Dr No:51 |
|---|---|
| 1st Prize Rs.50000/- 218452 | 1st Prize Rs.50000/- 139278 |
| 2nd Prize Rs.7000/- 75917 | 2nd Prize Rs.7000/- 63836 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18113 29390 31505 42237 53804 | 17287 28693 39782 41365 52600 |
| 64442 64927 75211 86630 97597 | 63227 74363 74716 85613 96837 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0187 0385 0776 1168 1486 3063 3591 | 1517 2284 2540 4110 4288 5287 8530 |
| 6240 7888 8125 | 8532 9205 9657 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0990 1320 1831 1942 3794 6363 6436 | 0824 1482 2845 3139 4257 5571 5706 |
| 7879 7891 8119 | 6048 7120 7460 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 1012 2890 4020 5487 7541 8189 | 0085 1614 2695 3833 5392 7420 8984 |
| 0263 1140 2914 4132 5725 7547 9048 | 0162 1659 2704 4025 5632 7499 9041 |
| 0278 1164 2922 4155 5767 7581 9385 | 0198 1738 2780 4128 5726 7528 9223 |
| 0292 1536 3040 4225 5860 7678 9395 | 0206 1915 2786 4237 5973 7561 9341 |
| 0302 1555 3107 4324 5947 7683 9400 | 0339 1997 2895 4315 6049 7566 9627 |
| 0368 1599 3218 4344 5998 7686 9426 | 0452 2092 3020 4327 6105 7677 9651 |
| 0543 1646 3244 4363 6093 7783 9742 | 0671 2108 3070 4345 6205 8048 9755 |
| 0589 1703 3348 4542 6323 7889 9764 | 0719 2346 3210 4484 6479 8185 9810 |
| 0770 1776 3382 4661 6340 7917 9898 | 0735 2363 3280 4614 6610 8357 9822 |
| 0791 1861 3444 4695 6398 7924 9991 | 0991 2364 3288 4744 6760 8522 9974 |
| 0797 1968 3653 4854 6417 8101 | 1376 2399 3319 4826 6845 8621 |
| 0803 2057 3698 4908 6661 8136 | 1399 2421 3322 4839 6892 8632 |
| 0865 2069 3961 5014 6718 8163 | 1527 2516 3695 5006 6928 8673 |
| 0962 2719 3982 5335 7077 8167 | 1539 2543 3700 5010 7046 8777 |
| 0982 2804 4017 5366 7437 8183 | 1544 2627 3798 5186 7179 8943 |

# రూ.6కోట్లతో భక్తులకు 'శివయ్య జలప్రసాదం'



రూ.6కోట్లతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి, సినీనటులు జెడి చక్రవర్తి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ కె వి సాగర్‌బాబు

## భక్తుల సదుపాయాలకే పెద్ద పీట: ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి,జూన్ 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి భక్తి శ్రద్ధలతో వస్తున్న శివభక్తులకు సకల సదుపాయాలు కల్పించటమే లక్ష్యంగా పని చేస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డిఅన్నారు. మంగళవారం ఆయన రూ.6 కోట్లతో ఏర్పాటు చేసిన మూడు జల ప్రసాదం యూనిట్‌లను ప్రారంభించారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవతో హైదరాబాదుకు చెందిన దివిస్ లేబోరేటరీస్ అధినేత రూ, 6కోట్లతో ఇక్కడ భక్తులకు మంచినీటి సదుపాయం కల్పించుటకు మూడు చోట్ల మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేసారు. వాటిని మంగళ వారం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, సినీ నటుడు జడి చక్రవర్తిలు ప్రారంభించారు.

**భక్తులకు సదుపాయాలకే ప్రాధాన్యత:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించుటకు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటున్నామని ఎంఎల్ఏవివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆలయానికి భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని దీనికి తోడు ఆలయ ఆదాయాలు కూడ గతంలో రూ.వంద కోట్లు ఉంటే ప్రస్తుతం రూ. రెండు వందల కోట్లకు పెరిగిందని వివరించారు.గతంలో ఆలయంలో కేవలం రెండు వేల మందికి నిత్యాన్న ప్రసాదంలో భక్తులకు భోజన వసతి కల్పిస్తుంటే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రస్తుతం ఏడు వేల మందికి భోజన వసతి కల్పిస్తున్నామన్నారు.ఈ సదుపయాల్ని పదివేలకు పెంచాలని సూచిస్తున్నామని వివరించారు. యువ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవతో ఆలయానికి వచ్చే అతిధుల నుంచి విరాళాల వెల్లువగా మారిందన్నారు.

ముఖ్యంగా కర్నాటక, తమిళనాడు, తెలంగాణ నుంచి వస్తున్న విఐపిలు భూరి విరాళాలతో సదుపాయాల కల్పనకు అవకాశం కల్పిస్తున్నట్లు ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు.వచ్చే భక్తులకు లోబావి అనే భరద్వాజతీర్థంలో భారీ ఎత్తున కాటేజీల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించి అమలుచేస్తున్నామని ఎంఎల్ఏ వివరించారు.గతంలో ఇక్కడ కర్నాటకభక్తుల సౌకర్యార్థం సత్రాలు నిర్మాణం ప్రతిపాదన ఉన్నట్లు తెలిసిందని ప్రస్తుతం ముఖ్యమంత్రి సిద్దారామయ్యతో చర్చించి ఆ ప్రతిపాదన అమలుకు చర్యలు తీసుకుంటామని మధుసూధనరెడ్డి వివరించారు.

**ఒక్కమాటతో రూ.6కోట్ల ప్రాజెక్టు: అంజూరు**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఇక్కడ దర్శనానికి వచ్చిన దివీస్‌లేబోరేటరీస్ అధినేత మురళీకృష్ణను మంచినీటి సదుపాయం కోసం కోరగా ఆయన మాతవతా దృక్పథంతో రూ.6కోట్లతో మినరల్ వాటర్ ప్లాంట్లను ఐదుచోట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసారన్నారు.అంతేకాక వెంటనే అమలుకు టెండర్లు పిలిచి సదుపాయంకల్పించారన్నారు. ప్రస్తుతం ఇక్కడకు వచ్చే భక్తులు మంచినీటి కోసం సొమ్ములు వెచ్చించాల్సి వస్తుందని ఇక భక్తులకు ఆలయం చుట్టూ చల్లని మంచినీటి లభ్యత దొరికిందన్నారు. స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకున్న మురళీకృష్ణ కేవలం ఒకే మాటతో రూ.6కోట్లతో భక్తుల సదుపాయాలకు అవకాశం కల్పించటం ఆయనలోని భక్తి భావానికి నిదర్శనం అన్నారు.ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా తాను బాధ్యతలు చేపట్టిన తరువాత పురాతన ఆలయాల జీర్ణోద్ధారణ, అలాగే భక్తుల సదుపాయాలకు సంబంధించి పలు సంస్కరణలు తీసుకురావటం ఆనందంగా ఉందన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమా లకు సినీనటులు జెడి చక్రవర్తి హాజరు కావటం అదృష్టంగా భావిస్తున్నామని వివరించారు. ఏర్పా ట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి కెవి సాగర్ బాబు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ శ్యాం,సాధన మునస్వామి, పసల సుమతి, ఇఇ నూకారత్నం, పౌరోహితులు అర్ధగిరి, వేదపండితులు హేమంత్‌శర్మ, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలకొండపై అనధికార వ్యక్తుల తిష్టపై కొరడా!



## ఇళ్లను అద్దెకిచ్చినా క్రిమినల్ కేసుల దిశగా అడుగులు: ఎస్‌పి

**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల కొండ పవిత్రతను కాపాడేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం వేస్తున్న అడుగుల్లో అనధికారికంగా, అక్రమంగా నివాసముంటున్న వ్యక్తులపై కొరఢా ఝుళిపించేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు కొండపై ఇలాంటి వ్యక్తులకు ఇళ్ళను అద్దెకిచ్చిన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తిరుమలలో అనధికార హాకర్లు వ్యాపార లావాదవీల్లో గొడవలు పడటం, హత్యాయత్నాలకు పాల్పడటం, ఒకరిపై నొకరు ఫిర్యాదులుకు దిగడంతోబాటు కొన్ని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం వంటివి జరుగుతున్నాయి. అంతేగాక ఇతర రాష్ట్రాల నుంచి బ్రతుకుదెరువుకోసం తిరుమలకు వచ్చి హోటళ్లలో పనిచేసుకోవడం, టిటిడి సివిల్ ఇంజనీరింగ్ కాంట్రాక్టర్‌ల వద్దకూలీలుగా కొత్తకొత్తవాళ్లు రావడం, మద్యం, గంజాయి. మాంసం వంటి నిషేదిత పదార్థాలు తీసుకురావడం వంటివి జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరుమల పవిత్రతను, పుణ్యక్షేత్రం ప్రాశస్త్యం కాపాడేందుకు అక్రమంగా నివాసముంటున్న వారిని ఇక ఉపేక్షించేది లేదని పోలీసువర్గాలు హెచ్చరించాయి.

ఇప్పటికే తిరుమలలో సిఆర్ఒ, హెచ్‌విసి కాంప్లెక్స్, పిఎసి 1,2,సముదాయాల వద్ద, ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో, దేవదేవుడు వెంకన్న ఆలయం ముందు హాకర్లు ఫోటోలు తీస్తుండటం, భక్తులను నమ్మించడం వంటివాటిని తీవ్రంగా పరిగణిస్తున్నారు. చాలావరకు అనధికార వ్యక్తులు తిష్టవేశారు. పలు చోట్ల వ్యాపారాల్లో, హోటళ్లలో కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరంతా ఎక్కడి నుంచి వచ్చారో, ఇక్కడ ఏమి చేస్తున్నారనేది అంతుచిక్కని విషయం. ఈ నేపథ్యంలో తిరుమలలో శాంతిభద్రతల పరిరక్షణతో బాటు నేరాల నియంత్రణ, ప్రధానంగా నిషేధిత వస్తువులు తీసుకురాకుండా చూడాలనేది లక్ష్యంగా వ్యూహం రూపొందిస్తున్నారు. మంగళవారం తిరుపతిలో జరిగిన జిల్లా పోలీసుఅధికారుల నెలవారీ నేరసమీక్షలో తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వర్‌రెడ్డి తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, సిఐలు పి.జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌తో ప్రత్యేకంగా ఈ విషయంపై సమీక్షించడం ప్రత్యేకతగా మారింది. తిరుమలలో భక్తుల భద్రత, చిన్నపిల్లల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకునేలా కార్యాచరణ సిద్ధం చేశారు. తిరుమల పుణ్యక్షేత్రం ముసుగులో నేరస్తులు తలదాచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. విజిబుల్ పోలీసింగ్‌లో ఇలాంటి వారిని గుర్తించాలని ఆదేశించారు. తిరుమలలో చిన్నపిల్లలను, వృద్దులను, మహిళలను కొంతమంది కావాలనే వదలిపెట్టి వెళ్లిపోతున్నారని, ఈ సంఘటనలు చాలా బాధాకరంగా మారాయి.

# 'శ్రీవాణి'ట్రస్ట్‌పై రాజకీయ ప్రకంపనలు!

## దాతల నుంచి రాని అనుమానాలు!

### ఆలయాల నిర్మాణం...పునరుద్దరణ లక్ష్యంగా టిటిడి వ్యూహం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనంలో డబ్బున్న వాళ్లకు ప్రత్యేకంగా టిటిడి తీసుకువచ్చిన 'శ్రీవాణి' ట్రస్ట్ బ్రేక్ దర్శనంపై కొందరు రాజకీయనాయకులు చేస్తున్న ఆరోపణలతో దుమారం రేగుతోంది. దేశవిదేశాల్లో డబ్బున్న ధనవంతులైన యాత్రికులు దేవుని దర్శనాలకు దళారుల బారిన పడకుండా ఎంతో పారదర్శకంగా వినూత్నంగా సదుద్దేశ్యంతో ప్రవేశపెట్టిన శ్రీవాణి ట్రస్ట్‌పై, నిధులు పక్కదారిపట్టిస్తున్నారనే కొందరు రాజకీయనాయకులు ఇటీవల విమర్శలు, ఆరోపణలు ప్రకంపనలు సృష్టిస్తుండటంతోసర్వత్రా చర్చనీయాంశంగామారింది. 10,500 రూపాయలు శ్రీవాణి బ్రేక్ దర్శనం పేరుతో టిటిడి 2018వ సంవత్సరంలోనే ఈ ట్రస్ట్‌ను నెలకొల్పినా 2019 నుంచి పూర్తిస్థాయిలో అమలవుతోంది. ఈ దర్శనాల టిక్కెట్ కలిగిన భక్తులను ఆలయంలోపల ఆనందనిలయంలో కులశేఖరపడి వరకు (మూల విరాట్టు వెంకన్న దివ్యమంగళరూపాన్ని మరింత దగ్గరగా వీక్షిస్తున్నారు) అనుమతిస్తున్నారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా దేశ్యవ్తంగా పురాతన పాడుబడిన ఆలయాలు పునరుద్దరణ, తెలుగు రాష్ట్రాల్లోనేగాక పాండిచ్చేరి, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోని వెనుకబడిన ప్రాంతాల ప్రజలు మత మార్పిడులు జరగకుండా ఆలయాల నిర్మాణం జరుగుతోంది.

శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు పొందుతున్న దాతలైన భక్తుల నుంచి ఇప్పటివరకు విమర్శలు, ఆరోపణలు లేని దానిపై రాజకీయంగా ఆరోపణలు చేయడం తీవ్ర దుమారం రేపుతోంది. ఇటీవల జనసేనాని పవన్ కల్యాణ్ శ్రీవాణి పథకంపై ఆరోపణలు గుప్పించగా, తాజాగా మంగళవారం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, ఆ పార్టీ నేత బండారు సత్యనారాయణ కూడా చేసిన ఆరోపణలతో టిటిడి అధికారులు కూడా కౌంటర్‌కు సిద్ధమయ్యారు. దేవుని దర్శనాలపై పసలేని ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు ఎవరైనా వారివారి ఆడిటర్లతో నేరుగా తిరుమలకు వచ్చి శ్రీవాణి ట్రస్ట్‌నిర్వహణ తీరును పరిశీలించుకోవచ్చని సవాల్ విసిరారు. డబ్బున్న భక్తులు దళారులను ఆశ్రయించకూడదనే నేపథ్యంలో పురాతన ఆలయాల పునరుద్దరణ, నూతన ఆలయాల నిర్మాణానికి ట్రస్ట్‌ను నిర్వహిస్తున్నారు. సోమవారం జరిగిన టిటిడి ధర్మకర్తలమండలి సమావేశంలోనూ శ్రీవాణి ట్రస్ట్ ఆరోపణలపై సభ్యులు ఖండించారు.

**పారదర్శకంగా శ్రీవాణిట్రస్ట్ నిర్వహణ: టిటిడి ఇఒ ధర్మారెడ్డి**
కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని భక్తులు మరింత ప్రశాంతంగా, దళారుల బారిన పడకుండా చూడటానికి 10,500 రూపాయలకు శ్రీవాణిట్రస్ట్‌ను ఏర్పాటుచేశాం. ఈ ట్రస్ట్‌ద్వారా ఇప్పటివరకు ఎక్కడా అక్రమాలు, నిధులు పక్కదారిపట్టలేదు. ప్రత్యేక బ్యాంకు అకౌంట్ తెరిచి నిధులు అందులో జమచేస్తున్నాం. రెండు రకాల రశీదులు ఇస్తున్నాం.ట్రస్ట్ విరాళాతో 2,445 ఆలయాల నిర్మాణం జరుగుతోంది. శ్రీవాణి ట్రస్ట్ నిధులు నిర్వహణ ఆడిటర్లతో వచ్చి పరిశీలించుకోవచ్చు.గత50ఏళ్ళలో టిటిడి పరిపాలనలో అవినీతికి ఆస్కారం లేదు.

# లింగమనేని రమేష్‌కు హైకోర్టులో చుక్కెదురు

## ఎసిబి కోర్టు ఆదేశాలపై స్టేకు హైకోర్టు నిరాకరణ

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు నివాసముంటున్న వ్యాపారవేత్త లింగమనేని రమేష్ ఇంటి జప్తు కేసు వ్యవహారంలో స్టే ఇవ్వడానికి రాష్ట్ర హైకోర్టు నిరాకరించింది. విజయవాడ సమీపంలోని ఉండవల్ల కరకట్టవద్ద ఉన్న ఇళ్ల జప్తు విషయంలో వ్యాపారవేత్త లిరగమనేని రమేష్ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది.ఇల్లు జప్తుకు సంబంధించి ఏసీబీ కోర్టు తమ వాదనలు వినలేదని లింగమనేని దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. తమ వాదనలు విన్పించడానికి అవకాశం లేదని తీర్పు ఇచ్చిన కింద కోర్టు తదుపరి చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలని లింగమనేని రమేష్ న్యాయవాది హైకోర్టును కోరారు.అయితే అందుకు హైకోర్టు నిరాకరించింది.ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.చంద్రబాబు నివాసముంటున్న ఇళ్ళు లింగమనేనిది.పరస్పర ప్రయోజనాల్లో భాగంగా చంద్రబాబుకు లింగమనేని ఈ ఇంటిని ఇచ్చారని సిఐడి ఆరోపిస్తుంది.ఈ ఇంటికి అద్దెను చెల్లించిస్తున్నట్లు విపక్షనేత హోదాలో చంద్రబాబు ప్రభుత్వం దగ్గర క్లయిం చేస్తున్నారనే అభియోగం ఉంది.ఈ నడుమ ఇంటిని జప్తుచేయడానికి అనుమతిని కోరుతూ సిఐడి విజయవాడ ఎసిబి కోర్టు ఆశ్రయించింది.ఈ ఇటీవలే ఈ కేసులో ఇరువర్గాల వాద ప్రతివాదనలు విన్న ఏసీబీ కోర్టు తీర్పును ఈనెల 28కి రిజర్వు చేసింది.ఇదే సందర్భంలో ఈకేసులో లింగమనేని రమేష్‌కి వాదనలు విన్పించే అవకాశంలేదని ఎసిబికోర్టు స్పష్టంచేసింది. ఎసిబి కోర్టు ఆదేశాలను లింగమనేని హైకోర్టులో సవాల చేసారు. ఎసిబి హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వా లని ఆయనకోరారు.అయితే హైకోర్టు నిరాకరించింది.

# మైనర్ బాలికపై అత్యాచార యత్నం

## ఫోక్సో చట్టం కింద కేసు నమోదు

**గోనెగండ్ల,జూన్ 20,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా గోనెగండ్ల, మండలపరిధిలోని గంజహళ్లి గ్రామంలో సోమవారం రాత్రి మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడినట్లు ఎస్ఐ తిమ్మారెడ్డితెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు అత్యాచారయత్నంకు పాల్పడిన వ్యక్తి తన భార్యతోకలిసి మైనర్‌బాలికపై అత్యాచారానికి పాల్పడాలని పథకంవేశారు. దీంతో సోమవారం రాత్రి అత్యాచార యత్నంకు పాల్పడిన వ్యక్తి భార్య మైనర్ బాలికను బహిర్భూమికి వెలదాం రమ్మని పిలిచింది. దీంతో బాలిక ఆమెతో కలిసి వెళ్లింది. బహిర్భూమి ప్రాంతంలో చెట్ల చాటున ఉన్నవ్యక్తి బాలికపై అత్యాచార యత్నంకు పాల్పడ్డాడు. బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరడంతో ఆ వ్యక్తి పారిపోయాడు. భాదితురాలు మైనర్ బాలిక కావడంతో ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఏఎన్‌యులో 22,23 తేదీల్లో మెగా జాబ్‌మేళా



సమావేశంలో మాట్లాడుతున్న విసి ప్రొ. రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్19,ప్రభాతవార్త:** ఏఎన్‌యులో ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాకు వర్సిటీ ముస్తాబౌతుంది. ఈ జాబ్‌మేళాకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. జాబ్‌మేళాకు యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులతో పాటు అనుబంధ కళాశాలల విద్యార్థులు, ఇతర కళాశాలల్లో చదువుకున్న వారు అర్హులని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వెల్లడించారు. శ్రీకాకుళం నుంచి కడప వరకు ఎవరైనా ఉద్యోగాలకు అర్హులుంటే ఏఎన్‌యు నిర్వహిస్తున్న జాబ్‌మేళాకు హాజరుకావచ్చునన్నారు. డిగ్రీ, పీజీ, టెక్నికల్, నాన్ టెక్నికల్, కొత్తవారితో పాటు అనుభవం ఉన్నవారు సైతం జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని వీసి తెలిపారు. జాబ్‌మేళాకు ప్రతిష్టాత్మక కంపెనీలు, సంస్థలు, ఇండస్ట్రీలు రానున్నాయని పేర్కొన్నారు. జాబ్‌మేళాకు సంబంధించిన ఏర్పాట్లపై అతిధి అధ్యాపకులు, కాంట్రాక్ట్ టీచర్లతో జాబ్‌మేళా కన్వీనర్, హెచ్‌ఆర్‌డి డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు ఆద్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వీసి మాట్లాడుతూ గతేడాది రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళా ఎంతో విజయవంతం అయ్యిందని అందుకు సహకరించిన ప్రతీ అధ్యాపకునికి అభినందనలు తెలిపారు. రానున్న రెండురోజుల్లో యూనివర్సిటీ నిర్వహించే మెగాజాబ్‌మేళాకు కూడా విజయవంతం చేయాలన్నారు. అందుకు ప్రతీ ఒక్క అధ్యాపకుడు తనకు అప్పగించిన విధులను నిర్వహించాలని ఆదేశించారు.

నిరుద్యోగులు వర్సిటీ నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. బట్టు నాగరాజు మాట్లాడుతూ వర్సిటీ నిర్వహించే మెగాజాబ్ మేళాకు మద్రాస్‌కు చెందిన సిటిజన్ ఫర్ చేంజ్ అనే ఇంటర్నేషనల్ సంస్థ సమన్వయంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేళాకు ఐటి, ఐటిఇఎస్. బిపిఒ, కేపి.ఒ, ఆటోమైబైల్ మాన్యుఫ్యాక్చరింగ్, మొబైల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రా నిక్స్, ఎలక్ట్రికల్స్. రిటైల్, ఇండస్ట్రీస్, బ్యాంకింగ్, ఎన్‌బిఎఫ్‌సి, టెలికామ్, ఇన్సూరెన్స్, మెడికల్, ఫార్మా వంటి దాదాపు 100కు పైగా కంపెనీలు వస్తున్నా యన్నారు. ఈ మేళాకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్ధయ్య, ఇంజనీర్ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాలు తప్పక పాటించాలి

## గుంతకల్లులో నిర్వహించిన రైల్వే భద్రతా సదస్సులో జిఎం జైన్




రైల్వే భద్రతా సదస్సులో సిబ్బందితో మాట్లాడుతున్న జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 20 ప్రభాతవార్త:** .రైళ్ల రాకపోకల కార్యకలాపాలు, నిర్వహణ అంశాలపై ఆయా విభాగాలలో పనిచేసే సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ ఏకాగ్రతతో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ విధులు నిర్వర్తించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఉద్ఘాటించారు. గుంతకల్లు రైల్వే డివిజన్ మంగళవారం స్థానిక రైల్వే క్లబ్‌లో ఏర్పాటు చేసిన భద్రతా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైల్వేలో భద్రతా విభాగాలైన ఇంజినీరింగ్, ఆపరేటింగ్, విద్యుత్ ట్రాక్షన్, మెకానికల్, సిగ్నల్, టెలికాం, కమర్షియల్ విభాగాలకు సంబంధించిన అధికారులు, సీనియర్ సబార్డినేట్లు, సిబ్బందితో కలిసి మాట్లాడుతూ.. వారి అభిప్రాయాలను ఆసక్తిగా విన్నారు. ప్రస్తుత స్పీడ్ యుగంలో రైళ్ల వేగం పెరిగిందని అందుకనుగుణంగా రైళ్లను నడిపేందుకు రైలు మార్గాలు, వంతెనలు పటిష్ట పర్చడంతోపాటు నిత్యం పర్యవేక్షిస్తుండాలని సూచించారు. పలు ప్రాంతాల్లో ఎనిమో మీటర్లను ఏర్పాటు చేసి ప్రతి గంటకు ఒకసారి గాలి వేగాన్ని పరిశీలించి, 50 కిలోమీటర్ల కంటే అధికంగా ఉంటుందనే విషయాన్ని గుర్తించామని పేర్కొంటూ ఈ సమయంలో రైళ్లను రైళ్లను నియంత్రించడం లేదా ఈ సమయంలో రైళ్లను ఆపివేయడం జరుగుతుందన్నారు. మరీ ముఖ్యంగా రైల్వే లోకో పైలెట్‌లు, సహాయ లోకో పైలెట్‌లు, ట్రైన్ మేనేజర్లు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలన్నారు. రైల్వే భద్రతా విషయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అనంతరం డివిజనల్ కంట్రోల్ కార్యాలయాన్ని సందర్శించి కంట్రోలర్ల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం విరామం అనంతరం న్యూమీటింగ్ హాలులో డివిజన్ పరిధిలోని అన్నివిభాగాల ఉన్నతాధికారులతో సమావేశమై ఆయా విభాగాల పనితీరును సమీక్షించారు.

# పొన్నాలమ్మకు పొంగళ్లు, పానగల్ గంగమ్మకు సారె



## కన్నుల పండువగా జాతర సంబరాలు

**శ్రీకాళహస్తి,జూన్ 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నగరాన్ని పూర్వం పాలించిన రాజుల కాలంలో పట్టణాన్ని రెండుగా విభజించారు. ఇందులో పడమర వైపు ఉన్న ప్రాంతాన్ని పానగల్ అని నామకరణం చేసారు. ఇక్కడే వారు నివాసమున్నారు.ఈ ప్రాంతంలో జాతర సంబరాలు ప్రత్యేకంగా నిర్వహిస్తారు.వేసవి కాలంలో నిర్వహించే జాతరకు చుట్టుపక్కల పది గ్రామాల నుంచి జనం రావటం ఆనవాయితి. పానగల్‌లో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. మంగళవారం ఉదయం నుంచి పొన్నాలమ్మకు పొంగళ్లను చుట్టుపక్కల ఏడు గ్రామాలకు చెందిన మహిళలు చెల్లించుకున్నారు. అమ్మవారికి విశేష అలంకారాలు జరిపారు. దాంతో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి.ఆదివారం రాత్రి చాటింపుతో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తిలో అంతర్భాగమైన పానగల్‌లో జాతరకు ఎంతో ప్రాధానత్య ఉంది. మంగళవారం ఉదయం విశేష సంఖ్యలో పొన్నాలమ్మ ఆలయంనందు పొంగళ్లపెట్టారు. మొక్కులు తీర్చుకున్నారు.

**తూర్పు మండలాల్లో ఆధ్యాత్మిక చింతన:**
తూర్పు మండలాల్లో వేసవి సందర్భంగా గ్రామాల్లో జాతర, పొంగళ్లు, పాండురంగ స్వామి తిరునాళ్ల సంబరాలు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని ఏడుగంగమ్మల జాతర మాత్రం మంచుకాలం వస్తుంది. మిగిలిన గ్రామాల్లో జాతర్లు పొంగళ్ల నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి నుంచి పలు గ్రామాల్లో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తిలోని పానగల్ జాతరకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ గ్రామ దేవతకు చుట్టుపక్కల ఏడుగ్రామాల నుంచి మహిళా భక్తులువచ్చి మొక్కులు చెల్లించుకోవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో మంగళవారం పొన్నాలమ్మ ఆలయంలో మహిళల సందడి చోటు చేసుకుంది. మంగళవారం రాత్రినుంచి పానగల్‌లో జాతర సంబరాలు చోటుచేసుకున్నాయి. వేలాది మంది మహిళలు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చి పొన్నాలమ్మకు పొంగళ్లు పెట్టారు. కోళ్లను బలి ఇచ్చారు.శ్రీకాళహస్తి పట్టణంలోని బంధువుల్ని స్నేహితుల్ని విందు, వినోదాలకు ఆహ్వానించారు. యువకులు పానగల్ జాతరను ఘనంగా నిర్వహించుటకు తీర్మానించి చేపట్టారు. గ్రామంలో విద్యుత్‌దీపాల కాంతులతో కళ కళ లాడుతుంది. నేడు సమాజం సుభిక్షంగాఉండాలని పుణ్యక్షేత్రంలో శాంతి భద్రతలు సుభిక్షంగా ఉండాలని నియోజక వర్గం అభివృద్ధి పథంలో నడుపుటకు శాసన సభ్యునికి అమ్మవారు ఆశీర్వదించాలని ప్రార్థిస్తూ జాతరలో అమ్మవారిని మొక్కుకుంటున్నారు వర్షాలు బాగా కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ జాతర్లు పొంగళ్లు నిర్వహించారు. బుధవారం గ్రామంలో అమ్మవారిని ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తారు. ఇందుకు ఏర్పాట్లు చేపట్టారు. పానగల్ జాతరలో ప్రధానంగా ఉభయదారులుభారీ ఎత్తున నిర్వహించటం ఆనవాయితి. కాగా పలుగ్రామాల్లో 'పాండురంగ స్వామి తిరునాళ్ల' అగ్నిగుండం కార్యక్రమాలకు సమాయత్తమౌతున్నారు. దాంతో గ్రామాల్లో సంబరాలు చోటు చేసుకున్నాయి. గ్రామాల్లో దేవాలయాల వద్ద పొంగళ్ల నిర్వహించటం జరుగుతుంది.

**పొన్నాలమ్మకు విశేష అలంకారాలు:**
శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్ వద్ద గల పొన్నాలమ్మను పెద్దక్కయ్యఅని పిలుస్తారు. పానగల్ జాతర సందర్భంగా ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తుల సందడి చోటు చేసుకుంది. ఆలయంలో వెలసి అమ్మవారి మూల విరాట్టుకు విశేష అభిషేకాలతో పాటు అలంకారాలు నిర్వహించారు. రక రకాల పరిమళాలు కల్గిన పువ్వులతో అలంకరించారు. అమ్మవారికి రాజరాజేశ్వరి దేవి అలంకారం నిర్వహిం చారు. ఆలయ ఆవరణలో చుట్టు పక్కల గ్రామాలతో పాటు పానగల్ శ్రీరామ నగర్ కాలనీ వాసులు పొంగళ్లపెట్టడం కనబడింది. కొందరు పాలపొంగళ్ల పెట్టారు. అమ్మవా రికి కొత్త చీరల్ని సమర్పించారు. ఓ వైపు ఎండ దడపుట్టిస్తున్నా ఖాతరు చేయక పొంగళ్ల పెట్టారు. ఇక్కడ ఓ దాతలు ముందుకు వచ్చి వచ్చిన భక్తులకు మినరల్ వాటర్ బాటిల్స్‌ను అందించారు. భక్తులకు అంబలి అనే పిండి పదార్థాన్ని అందించారు.

# 'జై తెలుగు' పేరిట కొత్త పార్టీ: జొన్నవిత్తుల

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాష పరిరక్షణ కోసం 'జై తెలుగు' పేరిట రాజకీయ పార్టీ ఏర్పాటవుతుంది. ప్రముఖ భాషావేత్త, చలనచిత్ర,సామాజిక గేయాల రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు ఈ పార్టీని వ్యవస్థాపిస్తున్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జొన్నవిత్తుల ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు.ఆగస్టు 15వ తేదిన పార్టీ విధి.విధానాలను వెల్లడిస్తామన్నారు. తెలుగు భాషా ఉనికి ప్రమాదం తీసుకుని వచ్చే దిశలో వర్తమాన, సామాజిక రాజకీయ పరిస్థితులున్నాయన్నారు. తెలుగు బాషాభ్యున్నతికి శక్తివంచన లేకుండా తాము కృషి చేస్తున్నామన్నారు. మాతృభాషలో పట్టు ఉంటేనే ఎవ్వరైనా ఏ భాషనైనా అవగాహన చేసుకోగలరన్నారు. ఎక్కడైనా రాణించగలరన్నారు. అయితే మాతృభాషకు ముప్పును తీసుకుని వచ్చే దిశలో ప్రస్తుత సామాజిక,రాజకీయ వ్యవస్థల వ్యవహరిస్తున్నారన్నారు. తెలుగుభాషకు పూర్వవైభవం తీసుకుని రావాల్సి ఉందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిశ్రమించాలన్నారు.భాషకు పునర్ వైభవం తీసుకురావాలన్నదే తమ సంకల్పమ న్నారు. తెలుగు భాష, పరిరక్షణ అజెండాతో రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు.


**CSB Bank** — **PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 29th June 2023 at 12 noon. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 19-06-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | ELURU | KANCHARLAPALLI SIVA PRASAD | 7439085 | 1 | 99569.14 | 26.2 |
| 2 | ELURU | KOTTE LAVANYA | 7404640 | 1 | 173533.39 | 45.9 |
| 3 | ELURU | MATTA NAGA PRAVEEN KUMAR | 7446539 | 1 | 75877.4 | 18.2 |
| 4 | ELURU | REMALLI MALLESWARA RAO | 7353751 | 1 | 31630.27 | 7.9 |
| 5 | ELURU | SINGIDI SRINIVASU | 7446693 | 1 | 237715.34 | 56.8 |
| 6 | ELURU | VATAPALLI AVINASH BABU | 7338503 | 1 | 60961.38 | 14.9 |
| 7 | TADEPALLIGUDEM | GUNJE RAMANA | 4416021 | 1 | 69440.44 | 16 |
| 8 | AKIVIDU | GANTA NAGARAJU | 7474198 | 1 | 30106.26 | 7.5 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

WEST GODAVARI | 21 June 2023

వార్త

ఖర్చు పెట్టాక బాధపడే బదులు, ఖర్చు పెట్టడానికి ముందు పడేబాధను బడ్జెట్ అంటారు.

-వాల్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అందరికి కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్నివ్యాధులను కొందరు వ్యక్తులు తమకు తాముగా తెచ్చుకొని సమాజంపైకి వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించు కున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరు అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కొత్తకొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నా రు.లక్షల సంఖ్యలో ప్రాణాలు వదులుతున్నారు. మొన్న కరోనా రక్కసి సృష్టించిన బీభత్సం నుంచి మానవజాతి ఇంకా కోలుకోలేదనే చెప్పొచ్చు. ఈ వ్యాధిసోకినవారు బయటపడినా ఇంకా దాని ప్రభావం వదిలిపెట్టడం లేదు. గుండెజబ్బులు, లివర్, కిడ్నీ లాంటి అవయవాలపై దాని ప్రభావం చూపడంతో ఇప్పటికీ బయటపడలేకపోతున్నారు. అయితే రోగనిరోధక శక్తి ఉన్నవారు కొంతమేరకు తట్టుకోగలుగుతున్నారని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. మధుమేహం, గుండెపోటు, రక్తపోటు, వ్యాధులున్నవారు తట్టుకోలేకపోయారు. ఇప్పుడిక వర్షాకాలం ఆరంభం కాబోతున్నది. దీంతో దోమలద్వారా వచ్చే సీజనల్ వ్యాధులు విజృంభించబోతున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. భారత్‌లో కొవిడ్ తర్వాత అత్యంత ప్రమాదకరమైన వ్యాధుల్లో డెంగ్యూ ఒకటని చెప్పొచ్చు. ప్రధానంగా నైరుతి ఈశాన్య రుతుపవనాలతోపాటు ఈ డెంగ్యూ వ్యాధి కూడా విస్తరించడం సర్వసాధారణమైపోయింది. పగటిపూట మాత్రమే కుట్టే ఎయిడిస్ ఈజిప్ట్ ఫ్లయి అనే దోమకారణంగా డెంగ్యూ వ్యాపిస్తుంది. ఈ వ్యాధి వచ్చిన తర్వాత కోలుకోవడం కొంత క్లిష్టతరంగానే మారుతున్నది. ప్రపంచవ్యాప్తంగా యేటా పది, ఇరవై కోట్ల మంది వరకు ఈవ్యాధిబారిన పడుతున్నట్లు ప్రభుత్వ అంచనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం గుర్తించిన ప్రమాదకర వ్యాధుల్లో ఒకటిగా డెంగ్యూని ప్రపంచ ఆరోగ్యసంస్థ 2019లోనే గుర్తించింది. 2022 లో దేశం మొత్తం మీద నమోదైన డెంగ్యూ కేసుల్లో 60 శాతం తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోనే నమోదయ్యాయి. డెంగ్యూను నియంత్రించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలం కావడం లేదు. ఈ వ్యాధి విస్తరించకుండా నిరోధించేందుకు టీకా కనుగొనే ప్రయత్నాలు ఇంకా ఒక కొలిక్కిరాలేదు.ఇన్‌ఫ్లూయెంజా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే శరీరంలో ఇమ్యూనిటీని పెంచు కోవడంతోపాటు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చునని డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లేకాదు ఆయుర్వేదిక్, హోమియో అన్ని విభాగాల డాక్టర్లు, వైద్యరంగ నిపుణులందరూ శరీరంలోని ఇమ్యూనిటీని పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. అయితే ప్రజలు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధక శక్తిని ఎందుకు పెంచుకోలేక పోతున్నారు. రోగనిరోధకశక్తి ఒక్క రోజు లోనో, ఒక వారంలోనో నెలరోజుల్లోనో పెరిగేది కాదు. బాల్యం నుండి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని అందివ్వాలి. ఏ మేరకు అందిస్తున్నామో చెప్పాల్సిన పనిలేదు. పౌష్టికాహార లోపంతో కోట్లాది మంది ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్నవారే కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుండి వస్తుంది? మరోకపక్క ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ధూమపానం, మద్యపానం వల్ల జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ప్రపంచ వ్యాప్తంగా అనారోగ్య కారణాల్లో ధూమపానం ఇప్పుడు రెండోస్థానానికి చేరుకున్నది. ధూమపానం చేసేవారికే కాదు వారి చుట్టుపక్కల ఉన్నవారికి కూడా వ్యాధులను వ్యాపింపచేయగలిగే శక్తి దానికి ఉంది. సిగరెట్‌పొగలో 4,800 ప్రమాదకర విషవాయువులున్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. ధూమపానాన్ని నియంత్రించేందుకు పాలకులు తీసుకున్న చర్యలు ఆశించిన లక్ష్యాన్ని చేరుకో లేకపోతున్నాయి. ప్రధానంగా ధూమపానం నిషేధం వల్ల జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపకుండా చట్టాలు చేయడంతో అవి నిరుపయోగంగా మారిపోతున్నాయి. ఇక మద్యపానం కూడా ప్రజా రోగ్యాన్ని కాటువేస్తున్నది. ఇక కల్తీ గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. రోగనిరోధకశక్తి తగ్గిపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధక శక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పాలకులే ఆలోచించాలి.

చదరంగంలో వలెనే జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది.



బెంజమిన్ డిజ్రాయలి

గొప్ప మేధ నలుగురు నడిచిన దారిలో నడవదు. అది ఇంతవరకూ ఆవిష్కరించని మార్గాలను అన్వేషిస్తుంది.



లింకన్

## ప్రజావాక్కు

### వ్యవస్థల వైఫల్యం!

రాష్ట్రంలో యువకుల్లో రోజురోజుకు హింసా ప్రవృత్తి పెరిగిపోవడం ప్రతిష్ఠకరమైనే ఆందోళనకు గురిచేస్తున్నది. సమస్య మూలాల్లోకి వెళితేచాలు, పోలీసువ్యవస్థ తమను ఏమీ చేయలేదన్న ధీమా పెరిగిపోయింది. ఆపైన రాజకీయ అండదండలతో మరింత బరితెగిస్తున్నారు.గతనాలుగు సంవత్సరాలుగా హత్యలు, అత్యాచారాలు, ఇంకా అనేక చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారికి శిక్షలు పడిన దాఖలాలు లేవు. పాలకులు చట్టసభల్లో ఊకదంపుడు, బడాయికబుర్లు చెప్పడం, అందుకు విరుద్ధంగా పోలీసు వ్యవస్థను దుర్వినియోగ పరచి కేసులను నీరుగార్చే ప్రక్రియ యథేచ్ఛగా కొనసాగుతున్నది. విధి నిర్వహణలో భాగంగా హంతకులను పట్టుకోవడానికి వచ్చిన కేంద్ర సిబిఐ అధికారుల మీదే ఎదురు కేసులు పెట్టిస్తున్నారంటే రాజకీయ అధికార దుర్వినియోగం ఏ స్థితికి వెళ్లిందో ప్రతి ఒక్కరికి అర్థం అవుతున్నది. ఇంకాగొంగళ్లో తింటూ వెంట్రుకలు ఏరుకోవడం ఎందుకు? ప్రజాక్షేత్రంలో పాలకులే ముద్దాయిలు?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బాధ్యులను కఠినంగా శిక్షించాలి

రాష్ట్రంలో పలు చోట్ల భారీగా దొంగ ఓట్లు నమోదు అయినట్లు పత్రికల్లో నిత్యం వార్తలు వస్తున్నాయి. అది కూడా ఒక ఇంటి నంబరుతో, ఒకే తండ్రి పేరుతో వందల సంఖ్యలో నమోదు అయినాయంటే అది ఉద్దేశ్యపూర్వకంగా చేసిన దుశ్చర్య అని స్పష్టంగా తెలుస్తుంది. ఓటర్లజాబితా అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైనది. ఇలాంటి తప్పుడు జాబితాలతో ఎన్నికైన ప్రతినిధులు మరిన్ని దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది. ఈ విధంగా దొంగ ఓట్లు నమోదుచేయడంలో బాధ్యులెవరోగుర్తించి శిక్షించాలి ఈ బాధ్యత ఎన్నికలసంఘంపైన ఉంది.ఎప్పుడో పరిశీలించి తొలగిస్తామని చెప్పడం బాధ్యతారాహిత్యం అవుతుంది.తప్పుచేసిన వారికి తగిన శిక్షపడకపోతే అవే తప్పులు పునరావృతం అవుతాయి.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### అధిక ఫీజులపై ఉక్కుపాదం మోపాలి

పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయోలేదో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ మొదలైంది. ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్లకు సంబంధించి మార్గదర్శకాలు ఫీజులను నిర్ణయించింది. అంతకుమించి అదనంగా వసూలు చేసినట్లు తెలిస్తే ఆ స్కూల్ అనుమతులను రద్దుచేస్తామని హెచ్చరించింది.అయినా ప్రైవేట్ స్కూళ్లు ఫీజులు పెంచుతూనే ఉన్నాయి.ముఖ్యంగా ఆదిలాబాద్ విద్యాశాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### యోగాతో లాభమే

జూన్ 21న ప్రపంచ యోగాదినోత్సవం అన్ని దేశాల్లో జరుపుకోవడం యోగా పుట్టినిల్లుగా ఉన్న దేశానికి గర్వకారణం. ఈ యేడు భారత ప్రధాని మోడీ అమెరికాలో ఐక్యరాజ్యసమితి ఆవరణలో యోగాకార్యక్రమాలు నిర్వహించబోవడం మరింత హర్షణీయం. ఆరోగ్యానికి బాటలువేసే సహజమార్గమైన యోగాని జనబాహుళ్యంలోకిప్రాచుర్యంలోకితీసుకురావడం,అవగాహన కలిగించి ఆదరణ మార్గంపట్టించడం దేహానికి, దేశానికి లాభదాయకమే. ఈ మధ్యనే ఐసిఎంఆర్ ఆధ్వర్యంలో జరిగిన ఒక పరిశోధన ప్రకారం దేశంలో చక్కెరవ్యాధి, రక్తపోటు, స్థూలకాయం జీవన శైలివ్యాధులు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. దాదాపు పదేళ్లలో 13 కోట్ల మంది కొత్తగా చక్కెర వ్యాధి బారిన పడే అవకాశాలు ఎక్కువగానున్నాయి. ఇప్పటికే దేశం ఈ వ్యాధికి ప్రపంచ రాజధానిగా తయారైంది. కాబట్టి వెంటనే మేలుకొంటే ప్రమాద తీవ్రతను తగ్గించొచ్చు. స్కూల్ దశ నుండే మంచి జీవన శైలి అలవడితే దేహానికి, దేశానికి లాభం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఉద్యోగ రంగాల పట్ల దృష్టి సారించాలి

తెలంగాణ రాష్ట్రదశాబ్ది వేడుకలో భాగంగా జూన్ 20న విద్యాదినోత్సవం జరిపారు. గత 9 సంవత్సరాలుగా విద్యావ్యవస్థ గాడి తప్పింది. గురుకుల పేరుతో హంగామా చేస్తున్న ప్రభుత్వం ప్రభుత్వబడుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోలేదు.గత సంవత్సరం నుండి మన ఊరు, మన బడి పేరుతో కొంతమార్పు చేస్తున్నట్లు ప్రచారాలు చేస్తున్నారు. విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు, బట్టలు ఇవ్వలేరు. విద్యార్థుల సరిపడా టీచర్లను నియమించలేదు. ఇన్ని వేల ఉద్యోగార్థుల తొలగించారు. క్రమంతప్పకుండా టెట్ డీఎస్సీ నోటిఫికేషన్లు జారీచేయాలని నిరుద్యోగులు ఉన్నగత 9 సంవత్సరాలుగా ఈ నోటిఫికేషన్ల పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు. ప్రభుత్వంఇప్పటికైనామేల్కొని,ఉద్యోగరంగాలపట్లదృష్టి సారించాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### పెరుగుతున్న నేరాలు

నేరాలు, హత్యలురోజురోజుకు పెరిగిపోతున్నాయి.తమకు, తమ కుటుంబానికి అన్యాయంచేశారనే కారణం వల్ల, ప్రేమవ్యవహారాలవల్ల హత్యలు చేసి జైల్లో మగ్గిపోతున్నారు. తమను పోలీసులు పట్టుకోరనే భావనతో హత్యలు చేస్తూ ఉండవచ్చు. కానీ సెల్ఫోన్ లోకేషన్, సిసికెమెరాల సహాయంతో పోలీసులు సులభంగా పట్టుకుంటారనే విషయాన్ని గుర్తించి హత్యలను ఆలోచన రాకుండా ఒకటడం మంచిది.

-ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఏరువాక సాగేదెలా! సాగునీరు పారేదెలా?

ఈ యేడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు కష్టాలు మొదలయ్యాయి. తొలకరి వర్షం పడిన వెంటనే విత్తనాలు వేసుకోవచ్చని ఎదురుచూస్తున్న రైతులకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. వర్షాలు ఆలస్యంగా పడితే పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు లేకపోతే సరైన దిగుబడి రాక రైతన్నలు నట్టేట మునిగే ప్రమాదం ఉంది. ఏదేమైనప్పటికీప్రకృతి రైతులపై కన్నెర్ర చేయడంతో ఆందోళన పరిస్థితి నెలకొంది. జూన్ నెల చివరికి వచ్చినా నేటికీ పగలంతా ఎండకాలంలా విపరీతమైన ఎండలు, వడగాల్పులు వీస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు పొలాలకు ముందుగానే కౌలు చెల్లించారు. సకాలం లో వర్షాలు రాకపోతే సరైన పంటలు రాక పెట్టుబడుల కోసం చేసిన అప్పులు ఎలా చెల్లించాలోనని కౌలు రైతులు చర్చించుకుంటున్నారు.



డా.సంగని మల్లేశ్వర్

దేశవ్యాప్తంగా ఎండ తీవ్రత కొనసాగుతూనే ఉంది. వడగాల్పులు వీస్తున్నాయి. తెలంగాణలో చుక్కవర్షం లేక రైతులు అల్లాడిపోతున్నారు. రోహిణికార్తెలో పడుతాయనుకున్న వర్షాలు మృగశిరకార్తె ముగిసినా చినుకు జాడలేదు. వర్షం చుక్క కోసం జనం ఆకాశంవైపు ఆశగా చూస్తున్నారు. జూన్‌లో జోరుగా పడాల్సిన వానలు నెలాఖరొచ్చినా కరుణించడం లేదు. రుతుపవనాలు వచ్చాయని ఆశపడుతున్న అన్నదాతలకు అన్నమో రామచంద్రా అనేంత పని చేస్తున్నాయి. ఖరీఫ్ ప్రారంభంలో అక్కడక్కడా కురిసిన వర్షాలు ఆ తరువాత జాడలేకుండా పోయాయి. వేడి గాలులతో ఎండలు తీవ్రంగా కొడుతున్నాయి. కొంత మెత్తబడే వరకు రైతులు కొన్ని చోట్ల బాయిలకాడా నార్లుపోసుకున్నారు.పత్తి విత్తనం నాటినారు. మొలకెత్తక, ముఖం చాటేస్తున్న మేఘం రైతులను నిలువునా కుంగదీస్తోంది. అనేక ప్రాంతాల్లో వేసవి వాతావరణం సాయంత్రం ఏడుగంటలు అయినా పొద్దుకుక్కడం లేదు. సాధారణంగా నైరుతి సీజన్‌లో ఖరీఫ్ పనుల ప్రారంభానికిజూన్‌లో కురిసే వర్షాలు ఎంతో కీలకం. అటువంటిది ఆరుద్రకార్తె వచ్చే వరకు కూడా దేశవ్యాప్తంగా 159 మి.మీ వర్షపాతానికి కేవలం 104.3 మి.మీ. (34మిమీ లోటు) మాత్రమే నమోదైంది. సాధారణం కంటే దక్షిణాదిన 30.మి.మీ మధ్యభారతంలో 36.మి.మీ వాయవ్య భారతంలో 34 మి.మీ తూర్పు ఈశాన్య భారతంలో 35.మి.మీ తక్కువ వర్షం కురిసింది. దేశంలో ఒక్క తూర్పు రాజస్థాన్, జమ్మూకాశ్మీర్‌లో మాత్రమే సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. విదర్భలో 74 శాతం, తూర్పు మధ్య ప్రదేశ్‌లో 66, జార్ఖండ్‌లో 60, ఢిల్లీ,పశ్చిమ యూపీలో 62 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతన్నలను కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో ముందస్తు పంటలకు సిద్ధం కావాలన్న తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు సిద్ధం చేసినా ఫలితం లేకుండాపోయింది. ఖరీఫ్‌కు జూన్‌లో వర్షాలే కీలకం. తెలంగాణలో కొన్ని చోట్ల అసలు వర్షమే లేక పోవడంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టక గందరగోళంలో పడ్డారు. దేశవ్యాప్తంగా తీవ్ర వర్షాభావం కొనసాగింది. రుతుపవనాలొచ్చినా కనుకరించని మేఘాల వల్ల దిగులుగా చినుకు జాడకోసం రైతులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. ఈ యేడాది రుతుపవనాలు సాధారణం కంటే వారం ఆలస్యంగా జూన్‌లో కేరళను తాకాయి. ఆ తర్వాత అరేబియా సముద్రంలో ఏర్పడిన తుఫాను రుతుపవనాల విస్తరణకు అడ్డంకిగా మారడంతోపాటు అటు అరేబియా సముద్రం, ఇటు భూ ఉపరితలంపై తేమను దొంగిలించింది. ఆ తరువాత రుతుపవనాలు పుంజుకున్నా ఆశించిన వర్షాన్ని ఇవ్వలేదు. దక్షిణాది మొత్తానికి రుతుపవనాలు విస్తరించాయని చెప్పడమే తప్ప చినుకు కురిసిన దాఖలాలు మచ్చుకు కూడా కనిపించలేదు. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీని రుతుపవనాలు తాకాల్సి ఉండగా జాప్యం అవుతుంది. శాస్త్రవేత్తలకైతే అంతుపట్టడం లేదు. మరో నాలుగైదు రోజులు పడుతుందని జ్యోతిష్యం చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో దుర్భిక్షంగామారింది. రెండు రాష్ట్రాల్లో చూసుకుంటే తెలంగాణలో ఈ సీజన్‌లో నిన్నటి



వరకు ఏపిలో సాధారణం కంటే 31 శాతం, తెలంగాణలో 37 శాతం లోటు వర్షపాతం నమోదైంది.ఎండల కారణంగా వ్యవసాయంతోపాటు నడుస్తున్న ఎసిలకు, ఫ్యాన్‌లకు కరెంట్ బిల్లులు కట్టలేక జనం గగ్గోలు పెడుతున్నారు. బిపర్‌జోయ్ తుఫానులు ప్రతిబంధకాలుగా మారాయి. మండుతున్న ఎండలను చూసి కాలు బయట పెట్టలేని పరిస్థితి. జాడలేని రుతుపవనాలతో తెలంగాణలోని కోల్‌బెల్ట్ ఏరియా నిప్పుల కొలిమిలా మండుతోంది. జూన్ చివరివారంలో దడపుట్టిస్తున్న ఎండలు, వడగాల్పులు మరో మూడు రోజులు కొనసాగనున్నాయి. వర్షం ఎప్పుడు పడుతుందా అని ఆకాశం వైపు చూస్తున్నారు. కదలని నైరుతి, 'తొలకరి పలకరింపు' మరింత ఆలస్యం అవుతుందనే భావంతో రైతన్నలు డీలా పడిపోయారు. సాధారణంగా ప్రతి యేడాది తొలకరి చినుకులు కురిసినవెంటనే రైతన్నలు తమ పొలాల్లో విత్తనాలను వేసుకొని పంటల సాగులో నిమగ్నమయ్యేవారు. ఈ యేడాదికూడా తొలకరి వర్షాలు వస్తాయని వేసవిలో రైతులు పొలాలను దుక్కులు దున్ని, గతంలో వేసిన పంట వ్యర్థాలను తీసివేశారు. పొలాలను సేద్యాలు చేసుకొని సాగుకు సిద్ధం చేసి తొలకరి వర్షాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. పలు గ్రామాల్లో రైతులు ఖరీఫ్ సాగు కోసం వేసవిలోనే పొలాలను సిద్ధం చేసుకుని తొలకరి చినుకులు కురిసిన వెంటనే పలు రకాల విత్తనాలు వేసే విధంగా గత మే నెలలో కురిసిన వర్షాల కారణం గా రైతన్నలు తమ పొలాలను సిద్ధం చేసి తొలకరి చినుకులు పడిన వెంటనే విత్తనాలు వేయాలన్న సంకల్పంతో ఇప్పటికే విత్తనాలను కూడా అప్పులు చేసి తెచ్చి పెట్టుకున్నారు. అయితే ఆదిలోనే వర్షాలు లేక రైతన్నకు కష్టాలు మొదలయ్యాయి. గత సంవత్సరం ఈ సమయం కల్లా మండలంలో రైతులు విత్తనాలు వేయడంతోపాటు మొలకలు కూడా వచ్చి వ్యవసాయ పనుల్లో బిజీగా గడుపుతూ ఉన్నారు. ఈ యేడాది మాత్రం ప్రతిరోజు సాయంత్రం సమయంలో మేఘాలు ఊరిస్తూ, వీస్తున్న గాలులకు రైతన్నలు వర్షాలు పడుతాయన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎంతకు వాతావరణంలో మార్పులు అగుపడకపోయే సరికి నిరాశ చెందుతున్నారు. ఈ యేడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు కష్టాలు మొదలయ్యాయి. తొలకరి వర్షం పడిన వెంటనే విత్తనాలు వేసుకోవచ్చని ఎదురుచూస్తున్న రైతులకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. వర్షాలు ఆలస్యంగా పడితే పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు లేకపోతే సరైన దిగుబడి రాక రైతన్నలు నట్టేట మునిగే ప్రమాదం ఉంది. ఏదేమైనప్పటికీప్రకృతి రైతులపై కన్నెర్ర చేయడంతో ఆందోళన పరిస్థితి నెలకొంది. జూన్ నెల చివరికి వచ్చినా నేటికీ పగలంతా ఎండకాలంలా విపరీతమైన ఎండలు, వడగాల్పులు వీస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు పొలాలకు ముందుగానే కౌలు చెల్లించారు. సకాలంలో వర్షాలు రాకపోతే సరైన పంటలు రాక పెట్టుబడుల కోసం చేసిన అప్పులు ఎలా చెల్లించాలోనని కౌలు రైతులు చర్చించుకుంటున్నారు. తొలకరి పలకరింపు లేక రాష్ట్రంలో కొనసాగుతున్న గ్రీష్మతాపం తొలకరి కోసం రైతుల ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. గతనెలలో కురిసిన వర్షాలతో తొలకరి సాగుకు సన్నద్ధం అవుతున్న రైతులు వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. కొన్ని చోట్ల విత్తనం, మరికొన్ని చోట్ల దుక్కులు దున్ని ఎదురు చూస్తున్నారు. ఈనెల చివరి వారంలో రుతుపవనాల గమనంపై స్పష్టత రానుంది. గతంలో ఈదురు గాలులు, అకాల వర్షాలు, వడగండ్ల జడివానలతో నష్టపోయిన రైతన్నలను ముందుగా ప్రిపేర్ చేస్తే రోహిణికార్తె, మృగశిర కార్తెలో ఫలితం లేకుండాపోయింది. 30 రోజులు గడిచినా తొలకరి జల్లుల జాడ కనిపించడం లేదు. మృగశిరకార్తెలో కూడా ఎండలు మండే పరిస్థితి ఈ సంవత్సరం కనిపిస్తుంది. పూర్వం కప్పలకి పెళ్లి చేసి ఊరంతా ఊరేగింపుగా ఊరేగిస్తే వర్షాలు కురిసేవనీ, ఎపి కొత్తపేట మండలంలో కప్పలకు పెళ్లి చేసినట్లు చెప్తున్నారు. భానుడు శాంతించాలి. నైరుతి రుతుపవనాలు త్వరగా రావాలని పూజలు నిర్వహిస్తున్నారు. ●

# చైనాకు రష్యా,ఉత్తరకొరియా తోడ్పాటు


కనుమ ఎల్లారెడ్డి

ఏనాడూ చైనాకు రష్యాసహకారం ఇవ్వలేదు. ఉత్తర కొరియా అడపాదడపా మద్దతు ఇచ్చినా రష్యా దూరంగా ఉండేది. అయితే మారుతున్న పరిణామాల దృష్ట్యా చైనాకు రష్యాదగ్గర అవుతున్నట్లు కనపడుతోంది. ఇటీవల చైనా అధ్యక్షుడికి డెబ్బై ఏళ్లు నిండిన సందర్భంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రత్యేకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు అందించారు. అయితే ఇది గతంలో లేదు. ఉక్రెయిన్‌తో యుద్ధం వచ్చినప్పటి నుంచి రష్యాను కొన్ని దేశాలు పక్కన పెట్టాయి. అది తెలిసే రష్యా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు దగ్గర కావాలని, చైనా, రష్యా నుంచి భాగస్వామ్యదేశాలుగా ఉండాలని ఒకరికొకరు తమ ప్రయత్నాలను ముమ్మరంచేశారు. ఈ దిశలో మాస్కో,బీజింగ్ మరింత దగ్గరగా వచ్చాయని మనస్నేహం పటిష్టంగా ఉంటుందని పుతిన్ తన సందేశంలో పేర్కొన్నారు. ఇందుకు చైనా అధ్యక్షుడు చేసే ప్రతి ప్రయత్నాన్ని పుతిన్ ప్రశంసించారు. జిన్‌పింగ్ చేసే కృషి వల్లనే మా మధ్యసయోధ్య పెరిగిందని ఒకరికొకరు నమ్మకంగా, విశ్వాసంగా ఉన్నామని వెల్లడించారు. సుదీర్ఘకాలం చైనాకు అధ్యక్షుడిగా వ్యవహరించడం రాజకీయ పరిణితి చెందిన నాయకునిగా అన్ని విషయాలలో ఆయనకు పట్టుఉందని ఓ బలమైన దేశం, మరో బలమైన దేశంతో సఖ్యతతో, సామరస్యంగా మెలగడం గొప్ప చర్యఅని జిన్‌పింగ్‌కు ఉన్నటువంటి ఆదరణ చైనాలో స్పష్టమైందని పుతిన్ వ్యాఖ్యానించారు. ఆయన సారథ్యంలో చైనా అన్ని రంగాల్లో పుంజుకుందని, ముఖ్యంగా పౌరుల జీవన ప్రమాణాలు క్రమక్రమంగా పెరుగుతున్నాయని, విశ్వంలోబీజింగ్ స్థాయి, స్థానం బలపడుతోందని రష్యా అధ్యక్షుడు చెప్పడం గమనార్హం. రెండు దేశాల మధ్య సహకారం బలపడుతోందని ఇది ఆశించిన స్థాయిలో మరింత బలోపేతం కావాలని పుతిన్ వక్కాణించారు. పుతిన్ చైనా గురించి ఎన్నడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఇప్పుడు చైనాతో సంబంధాలు బలపడడంతో ఆ దేశానికి దగ్గరకావాలని కాంక్షిస్తున్నారు. అదేవిధంగా జిన్‌పింగ్‌కు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జంగ్ ఉన్ కూడా డెబ్బైవ జన్మదిన శుభాకాంక్షలు అందించారు.కిమ్‌జింగ్ ఉన్ అసాంతం చైనా అధ్యక్షుడిని ప్రశంసలతో ముంచెత్తాడు. విశ్వవ్యాప్తంగా చైనా స్థానం దృఢతరంగా ఉందని ఒకేమహత్తర శక్తివంతమైన నాయకత్వాన్ని ఆయన కొనసాగిస్తున్నారని చైనా ప్రపంచ దేశాలకు ఒక మార్గదర్శిగా ఉండగలదని, రాబోయే రోజుల్లో చైనా ఒక బలమైన స్థానం పొందగలదని తన సందేశంలో పేర్కొన్నాడు. అంతేగాక ఆయన ఒకే నిరంతర శ్రామికుడు ఉత్సాహవంతమైన ఆయన హయాంలో చైనా కమ్యూనిస్టు పార్టీ బలం పుంజుకుందని కిమ్ అభినందనలతో ముంచెత్తాడు. చైనా తన పరిధిని విస్తరించుకుంటుందని ఆ దేశంతో మా స్నేహం బలపడాలని కోరుకుంటున్నట్లు కిమ్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలోనేకాక అంతర్జాతీయపరంగా చైనా శక్తివంతమైన దేశంగా ఉందని, ఆ దేశంతో మాకు తోడ్పాటు, సహకారం సహాయం అవసరమని మీ నాయకత్వంలో చైనా అగ్రదేశంగా దూసుకుపోవాలని కిమ్ తన సందేశంలో పేర్కొన్నారు. అందుకు సూచనగా కిమ్ చైనా అధ్యక్షునికి 'పూలు' పంపారు.పూలు పంపడంలో ఉద్దేశ్యం ఏమనగా చైనాకు ఇక ఎదురు ఉండదు. చైనాతో ఎల్లప్పుడూ మేము స్నేహితులుగానే ఉంటామని తెలుస్తోంది. ఈ మేరకు కొరియా వార్త సంస్థ కూడా చైనా అధ్యక్షుడి గురించి ఆయన నాయకత్వ పటిమను వెల్లడించింది. జిన్‌పింగ్ పుట్టిన రోజు సందర్భంగా వైట్‌హౌస్ కాని, భారతదేశం కానీ ఏమాత్రం స్పందించలేదు. రష్యా, చైనా స్నేహం భారత్ గమనిస్తోంది. భారత్‌తో స్నేహాన్ని రష్యా ఎప్పుడూ వదులుకోదు. అది రష్యాకు కూడా తెలుసు. అయితే చైనా దృక్పథం వేరు.ఆసియా ఖండంలో భారత్ ప్రాభవాన్ని తగ్గించాలని చైనా తలుస్తోంది.అందు నిమిత్తమే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు రావాల్సిన శాశ్వత స్థానానికి ప్రధాన అడ్డంకి చైనాయే. ఒకదశలో అమెరికా ఒప్పుకున్నా వీటోఅధికారంతో చైనా తన పవర్ చూపిస్తుంది. భారత్ అంటేనే చైనాకు గిట్టదు. అదే విధంగా ఉత్తరకొరియాకు కూడా భారత్‌తో సరైన సంబంధాలు లేవు. ఆసియా ఖండంలో ఈ మూడు దేశాలు ఉన్నా చైనా, ఉత్తరకొరియా ఎప్పుడూ భారత్‌కు వ్యతిరేకమే. ఇప్పుడు చైనాకు అండగా రష్యా చేరడంతో చైనాకు కొత్త ఊపు వచ్చినట్లు అయింది. రష్యాను దగ్గరకు తీసుకుంటే అమెరికాను ఏకాకి చేయవచ్చని చైనా ఆలోచనగా ఉంది.కాని అది అంత సులభంకాదు. ప్రపంచంలోనే అత్యంత బలవంతమైన దేశం అమెరికా.విశ్వంలో అన్నిదేశాలు ఏకమైనా, అమెరికా చెక్కు చెదరదు. అందుకే చైనా, రష్యా, ఉత్తరకొరియా, దేశాల తోడ్పాటు కోరుకుంటోంది. చైనా, రష్యా బంధం ఎన్నాళ్లు ఉంటుందో తెలియదు. పుతిన్‌కు జిన్‌పింగ్ వైఖరి తెలుసు. గతంలో భారత్‌తో చేసుకున్న పంచశీల ఒప్పందానికి తూట్లు పొడిచిన సంగతి కూడా పుతిన్‌కు అవగతమే. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ రష్యా భారత్‌ను విడువదు. భారత్‌తో స్నేహ భగ్నం కావాలని జిన్‌పింగ్ ఆలోచన ఉండొచ్చు. అయితే అదంతా అనుకున్నట్లుగా జరగదు. ●

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించలేమా?

డి.జె.మోహనరావు

ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ప్రయాణించాలంటే తన కాళ్లనే నమ్ముకున్న మనిషి చక్రం ఆవిష్కరణతో సులువుగా, వేగంగా, సుఖవంతంగా తన గమ్యాన్ని చేరుకునే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని వ్యక్తిగత ప్రయాణం కోసం బస్సులు, కార్లు, ఆటోలు, మోటారు సైకిళ్లు, సరుకు రవాణా కోసం లారీలు, లగేజీ వ్యాన్లు, మొదలైన వాటిని ఉపయోగించే స్థితికి చేరుకోవడానికి ఎన్నో యేళ్లు పట్టింది. దీనికిగాను ఇరుకు రహదారుల నుండి విశాలమైన రహదారులను నిర్మాణం చేసుకొన్నాడు. ప్రస్తుత పరిస్థితుల్లో సుమారు అందరూ వివిధ అవసరాల కోసం ప్రయాణాలు చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్నిసార్లు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిలో ఎక్కువ ప్రమాదాలు నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్నాయి. మనదేశంలో ప్రతి రోజూ ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇందులో స్వల్పమైన గాయాలతో గట్టెక్కిన వారు కొందరు తీవ్ర గాయాలతో శరీరంలోని కొన్ని భాగాలను కోల్పోయిన వారు మరికొందరు కాగా చాలా మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోతున్నారు. కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీవారి 2022-23 సంవత్సరం విడుదల చేసిన నివేదిక ప్రకారం దేశ వ్యాప్తంగా ద్విచక్ర వాహనాలు, కార్లు,జీపులు,టాక్సీలు, బస్సులు, సరుకు రవాణా చేసేలారీలు, టిప్పర్లు మొదలైనవి ఇతర వాహనాలతో మొత్తంకలిపి 2003వ సంవత్సరంలో 67,007 ఉండగా 2020వ సంవత్సరానికి 3,26,299 వాహనాలు రిజిస్టర్ కాబడి ఉన్నాయి. జాతీయ రహదారులు,రాష్ట్ర రహదారులు, జిల్లా, ఇతర రహదారులతో కలిపి సుమారు 63.32లక్షల కిలో మీటర్ల పొడవు కలిగి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రోడ్లు కలిగి ఉన్నది మన భారతదేశం. 2005 సంవత్సరంలో జరిగిన 4,39,255రోడ్డు ప్రమాదాలలో 4,65,282 మందిగాయపడగా, 94,968 మంది మరణించారు. అదే 2021 సంవత్సరం వచ్చేసరికి మొత్తం 4,12,432 రోడ్డు ప్రమాదాలలో 3,84,448 మంది గాయపడగా,1,53,972 మంది చనిపోయారని ఈ నివేదిక పేర్కొంది. ఇందులో 1,28,825 (31.2శాతం) ప్రమాదాలు జాతీయ రహదారులలో 96,382 (23.4శాతం) ప్రమాదాలు రాష్ట్ర రహదారుల్లో 1,87,225 (45.4) ప్రమాదాలు మిగిలిన రహదారుల్లో జరుగుతున్నాయి. ఇక మరణాల విషయం చూస్తే 35.8 శాతం జాతీయరహదారులపై 24.6శాతం రాష్ట్ర రహదారులపై 39.6 శాతం ఇతర రోడ్లపై జరుగుతున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో అత్యధికంగా జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారని కేంద్ర మంత్రిత్వశాఖ నివేదిక బట్టి తెలుస్తుంది. దురదృష్టకరం ఏమిటంటే మొత్తం మరణాల్లో 67 శాతం మంది 15సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య



వయస్సు కలిగినవారే ఉన్నారు. 2020 సంవత్సరంలో 36 శాతంగా ఉన్న మరణాలు 2021 సంవత్సరంలో 37.3 శాతంగా పెరగడం ఆందోళన కలుగచేస్తుంది. 2022 డిసెంబరులో విడుదల చేసిన నివేదిక ముందుమాటలో తెలిపిన సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో మరణించిన ప్రతి మందిలో ఒక్కరు భారతీయుడే ఉంటున్నారు. ఈ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన, అవయవాలను కోల్పోయిన, మరణించిన వారి కుటుంబాలకు నష్టం వాటిల్లడమే కాకుండా,దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడడం వలన అభివృద్ధి కొంత మేర క్షీణించే ప్రమాదం ఉంది. ప్రధానమైన కారణం వాహనాలు అతివేగంగా నడపడం. కార్లలో సీటుబెల్టు పెట్టుకోకపోవడం, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, మద్యంతాగి వాహనాలు నడపడం, లారీలను క్లీనర్లు డ్రైవ్‌చేయడం, సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ వాహనాలు నడపడం, ఇయర్‌ఫోన్లు లేదా బ్లూటూత్‌లు ధరించి వాహనాలు డ్రైవ్ చేయడం, కాలం చెల్లిన, భద్రతా ప్రమాణాలు లేని వాహనాలలో ప్రయాణం చేయడం. ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, కండిషన్ లేని వాహనాల్లో ప్రయాణం, అర్థరాత్రి దాటిన తరువాత కూడా నడపడం,డ్రైవర్లు పూర్తిస్థాయిలో నిద్రపోకపోవడం, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, రోడ్లపై నోపార్కింగ్ జోన్‌లో వాహనాలు నిలపడం, జంక్షన్లలో సిగ్నల్స్ పాటించకపోవడం, డ్రగ్స్‌తీసుకొని వాహనాలు నడపడం, కార్, బైక్‌లతో రేసింగ్‌లలో పాల్గొనడం, వయసు మళ్లిన వారు డ్రైవ్ చేయడం మొదలైన కారణాల వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్నో చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా మోటార్ వెహికల్ చట్టం (సవరణ) 2019 చట్టాన్ని తీసుకువచ్చింది. అలాగే జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా ఏ ప్రదేశాలలో జరుగుతున్నాయో గుర్తించి ఐఆర్‌ఎడి ఇడిఎఆర్‌ల సహాయంతో అంతర్జాతీయస్థాయి పద్ధతులతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలను నడుపరాదు. మద్యతాగి డ్రైవింగ్ చేయరాదు. ఎప్పటికప్పుడు వాహనాల ఇంజన్లను తనిఖీలు చేయించుకోవాలి. కార్లలో సీట్‌బెల్ట్ పెట్టుకోవాలి. అర్థరాత్రి తరువాత వాహనాలు నడుపరాదు. ట్రాఫిక్ రూల్స్‌ని పాటించాలి. రాంగ్‌రూట్‌లో వెళ్లరాదు.మలుపుల దగ్గర నిదానంగా వెళ్లాలి.ఎప్పటికప్పుడు కళ్లను పరీక్షించుకోవాలి. రాత్రిపూటపార్కింగ్ దగ్గర మాత్రమే వాహనాలు ఆపాలి. వాహనాలను ఓవర్టేక్ చేయవలసి వస్తే జాగ్రత్తగా నడపాలి. జీబ్రా క్రాసింగ్‌ల దగ్గర, పాఠశాల దగ్గర, జనసమూహం ఎక్కువగా ఉన్న దగ్గర నెమ్మదిగా వెళ్లవలెను. మైనర్లు డ్రైవింగ్ చేయకూడదు. యువకులు రేస్ల జోలికి పోకూడదు. ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన పెంచుకోవాలి. లారీలను లైసెన్స్‌లేని వారు నడుపరాదు. ద్విచక్రవాహదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు. వీటిని అతిక్రమించిన వారిపై సంబంధిత అధికారులు చర్యలుతీసుకోవాలి. పెద్దపెద్ద ప్రమాదాలు జరగడానికి కారణమయ్యేవారిపై కేసులుపెట్టి వారి లైసెన్సులు రద్దు చేయాలి. పాదచారులుకూడా రోడ్డుపై నడిచేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ●

# జెఇ అమీర్ ఖాన్ ఇంటికి సీలు వేసిన సిబిఐ

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగా రైలు దుర్ఘటనలో మరో కీలక పరిణామం చోటు చేసు కుంది. ఈ కేసును విచారిస్తున్న సిబిఐ అధికారులు బహనాగా వద్ద గల బాలేశ్వర్ సిగ్నల్ జేఈ అమీర్ ఖాన్ ఇంటికి సీలు వేయడంతో పాటు అతని ఇంట్లో సో దాలు చేబట్టి రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. ఈ దుర్ఘటన వెనుక కుట్ర కోణం వుందని మొదటి నుంచి రైల్వే శాఖ అనుమానిస్తున్నట్లుగానే దీనికి సంబంధించి సిబిఐకి కీలక ఆధారాలు లభించాయని సమాచారం.

ఈ నెల రెండవ తేదీన జరిగిన బహనాగా రైలు దుర్ఘటన 292మంది ప్రయాణీకులను బలిగొనడం తెలిసిందే. హౌరా నుంచి చెన్నై వస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు బహనాగా స్టేషన్‌లో వున్నట్లుండి లూప్ లైన్‌లో ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొనడం విదితమే. ఈ ఘటనలో 1200 మంది వరకు గాయపడ్డారు.

ఈ ఘటనలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు లోకో పైలట్ గుణనిధి మహంతి తీవ్రంగా గాయపడి కోలుకోగా అతన్ని కలిసేందుకు కుటుంబ సభ్యులకు ఇప్పటి వరకు అనుమతి ఇవ్వక పోవడం ట్విస్ట్‌గా చెప్పాలి. ఈ ఘటనపై మొదట రైల్వే సేఫ్టీ కమిషనర్ విచారించి సిగ్నల్ టాంపరింగ్ వల్ల కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు అనూహ్యంగా లూప్‌లైన్‌లో దూసుకుపోయి గూడ్స్ రైలును ఢీకొందని తేల్చింది. ఇందులో కోరమాండల్ ఎక్స్ ప్రెస్ రైలు లోకో పైలట్

## ఇంట్లో సోదాలు, రహస్యంగా విచారణ

## దుర్ఘటన వెనుక కుట్ర ఉందని ఆధారాలు సేకరించిన సిబిఐ?

## ఒడిశా బహనాగా రైలు దుర్ఘటన



తప్పిదం లేదని కూడా అధికారులు తేల్చారు. అనంతరం ఈ ఘటనపై రైల్వేశాఖ సిబిఐ విచా రణకు కోరగా కేంద్రం ఆ మేరకు ఆదేశాలు ఇచ్చింది. దీనిపై సిబిఐ జూన్ ఆరవ తేదీన సిబిఐ విచారణ మొదలవగా రెండువారాలుగా సాగుతున్న ఈ దర్యాప్తులో సోమవారం నాడు అనూహ్యంగా చోటుచేసుకుంది. బహనాగా స్టేషన్ సమీపంలోని బాలేశ్వర్‌లో జూనియర్ సిగ్నల్ ఇంజనీర్ (జేఈ) అమీర్ ఖాన్ ఇంటికి సిబిఐ అధికారులు సీల్ వేశారు. రైల్వేలో జేఈ స్థాయిలో పనిచేసే ఇంజినీర్లు పాయింట్ మిషిన్లు, ఇంటర్ లాకింగ్ సిస్టమ్‌లు, సిగ్నల్‌తో సహా సిగ్నలింగ్ పరికరాల ఏర్పాటు, నిర్వహణ, మరమ్మతులకు సంబంధించిన విధులు నిర్వహిస్తారు. రైళ్లు ఒకచోటు నుంచి మరోచోటుకు సాఫీగా వెళ్లేందుకు ఇవే కీలకపాత్ర వహి స్తాయి. ఇంతటి కీలక పాత్రలో వుండే జేఈ అమీర్ ఖాన్ ఇంటికి సిబిఐ అధికారులు సీలు వేయడంతో పాటు అతని ఇంట్లో అతని సమక్షంలోనే సోదాలు నిర్వహించడం కల కలం రేపింది. బహనాగా దుర్ఘటనకు ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టం తారుమారు చేయడం ప్రధాన కారణంగా తేలడంతో ఇందులో అమీర్‌ఖాన్ పాత్ర వుందని సిబిఐకి ఆధారాలు లభించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే జేఈ అమీర్‌ఖాన్ ఇంట్లో సోదాలు నిర్వహించి, అతని ఇంటికి సీల్ వేసిన అధికారులు అతడిని రహస్య ప్రాంతంలో సుదీ ర్ఘంగా విచారించారు. అమీర్ ఖాన్‌ను విచారించిన సిబిఐ అధికారులు ఇదే సమయంలో సోరోలోని తెంటేయ్ పికే అనే ప్రాంతంలో వున్న బాలేశ్వర్ బహనాగా స్టేషన్ మాస్టర్ ఇం టిని సైతం సిబిఐ అధికారులు తనిఖీ చేశారు.

# బంతి అనుకుని బాంబ్‌తో ఆట.. చిన్నారులకు గాయాలు!



**కోల్‌కతా, జూన్20:** పిల్లలు బంతితో ఆటాడుకుంటుండగా బాంబు పేలి ఐదుగురు చిన్నారులు గాయపడ్డారు. అయితే బంతి అనుకుని బాంబుతో ఆటలాడుతుండగా పేలుడు సంభవించింది. ఈ షాకింగ్ ఘటన పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఇమామ్‌నగర్‌లోని ఓ మామిడి తోటలో ఆడుకోవడానికి పిల్లలు వెళ్లారు. వారికి అక్కడ బంతి ఆకారంలో ఉన్న ఓ వస్తువు దొరికిందని,దానితో ఆటలాడుతుండగా బాంబుపేలిందని చెప్పారు. దీంతో ఐదుగురు చిన్నారులకు గాయాలయ్యాయని తెలిపారు. తక్షణమే చిన్నారులను చికిత్స కోసం బెనియాగ్రామ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఘటన గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పరక్కా పోలీస్ స్టేషన్ అధికారి దేబబ్రత చక్రవర్తి ఆధ్వర్యంలో పోలీస్ బృందం ఘటనా స్థలిలో క్షుణ్ణంగా పరిశీలించింది. ఇదిలాఉండగా, బాంబు పేలుడు ఘటనతో మమతా బెనర్జీ ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఆటస్థలంలో బాంబు పేలుడు ఘటనతో రాష్ట్రంలో శాంతి భద్రతల్లో డొల్లతనం మరోసారి రుజువైందని విపక్షాలు మండిపడుతున్నాయి. బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికల నామినేషన్ వేళ పలు ప్రాంతాల్లో బాంబులు, రాళ్ల దాడుల వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇటీవల అల్లర్లు జరిగిన దక్షిణ 24 పరగణాల్లో పర్యటించిన బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్‌బోస్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతి భద్రతల విషయమై టిఎంసి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

# గుజరాత్, రాజస్థాన్‌లో బిపర్జాయ్ తుఫానువల్ల భారీ నష్టం



**గాంధీనగర్, జూన్20:** బిపర్జాయ్ తుఫాను వాయుగుండంగా మారడంతో గుజరాత్, రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో గత 24 గంటల్లో భారీ వర్షాలు కురిసాయి. గుజరాత్ బనస్కాంత జిల్లా ధనేరా తాలూకాలో వరదలు సంభవించినాయని అధికారులు తెలిపారు. 20 వరకు పశువులు కొట్టుకుపోయాయన్నారు. వచ్చే రెండు రోజుల్లో సౌరాష్ట్ర ప్రాంతంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వానలు పడే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ పేర్కొంది. అదేవిధంగా, రాజస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో గత రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. సంబంధిత ఘటనల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే 15 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పాలి, సిరోహి, బర్మేర్, జలోర్ జిల్లాల్లో చాలా ప్రాంతాలు నీట మునిగాయి. పలు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరదల్లో చిక్కుకున్న 265 మందిని యంత్రాంగం కాపాడింది. అజ్మేర్‌లో కురిసిన వానకు స్థానిక జెఎల్ఎన్ ఆసుపత్రిలోకి వరద ప్రవేశించింది. 18 మంది రోగులను ఇతర వార్డులకు అధికారులు తరలించారు. రాజస్థాన్ మీదుగా ఏర్పడిన అల్పపీడనం బుధవారం కల్లా బలహీనపడుతుందని ఐఎండి తెలిపింది. అస్సాంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురియడంతో పంటపొలాలు, గ్రామాలు,పట్టణాలు నీటి ముంపునకుగురయ్యాయి. లంపూర్‌లోని 25,200 మంది సహా మొత్తం 33,400 మంది వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.రాష్ట్రంలో మరో రెండు రోజులు అతి భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి హెచ్చరికలు జారీ చేసింది. తమిళనాడు రాజధాని చెన్నైలో భారీ వర్షాలు కురుస్తుండటంతో యంత్రాంగం పాఠశాలకు సెలవు ప్రకటించింది. రోడ్లపైకి భారీగా నీరు చేరడంతో పాటు చెట్లు విరిగి పడగటంతో వాహనాల రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడింది.

# వైభవంగా జగన్నాథుడి రథయాత్ర

## 10 లక్షలకు పైగా భక్తులతో కిటకిట

## ఢిల్లీలో జగన్నాథ ఆలయంలో రాష్ట్రపతి ముర్ము ప్రార్థనలు

## ప్రజలకు ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఒడిశా సిఎం శుభాకాంక్షలు

**భువనేశ్వర్, జూన్ 20:** ప్రఖ్యాత జగన్నాథుని రథయాత్ర సందర్భంగా పూరీ నగరం భక్తులతో కిటకిటలాడుతోంది. ఒడిశాతోపాటు దేశంలో వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో శ్రీక్షేత్రం పరిసరాలతోపాటు అక్కడి వీధులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. ‘జై జగన్నాథ’ నినాదాలతో పూరీ నగరంలో మార్మోగుతోంది. మంగళవారం ఉదయం జగన్నాథ, బలభద్ర, సుభద్ర, సుదర్శనుల విగ్రహాలను రథాలపై ప్రతిష్ఠించి తర్వాత మంగళ హారతి చేపట్టారు. మధ్యాహ్నం ఒంటిగంటకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ రథాలపై చెరాపహార (బంగారు చీపురుతో ఊడ్చడం) చేశారు. మూడు గంటల నుంచి భక్తులు లాగుతున్నారు. సాయంత్రం రథాలు గుండిచా మందిరానికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని భావిస్తున్నట్లు శ్రీ జగన్నాథ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్యపరిపాలనా అధికారి రంజన్ కుమార్‌దాస్ తెలిపారు. బలభద్ర, సుభద్ర, శ్రీ జగన్నాథుడి విగ్రహాలను శ్రీ గుండిచ ఆలయం వరకు రథయాత్రతో తోడ్కొని వెళతారు. 12వ శతాబ్దం నాటి మందిరం ముందు ఉంచుతారు. భక్తుల ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో 80 ప్లాటూన్ల బలగాలను మోహరించారు. సాగరతీరం కావడంతో



తీరంలో కోస్ట్‌గార్డ్‌కు చెందిన హెలికాప్టర్ సైతం గస్తీ నిర్వహిస్తోంది. పూరీ రథయాత్ర నేపథ్యంలో 125 ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ నడుపుతోంది. ఇదిలా ఉండగా పూరీ రథ యాత్ర ప్రారంభానికి ముందు ఢిల్లీలోని హౌజ్‌కాస్‌లో ఉన్న జగన్నాథ్ మందిరం వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రార్థనలు నిర్వహించారు. పూరీ రథయాత్ర సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. ‘ఈ పవిత్రఉత్సవాన్ని జరుపుకున్నంటున్న వేళ జగన్నాథస్వామి మన జీవితాలను ఆరోగ్యం, సంతోషం, ఆధ్యాతిక భావనలతో నిండుగా ఉంచాలని కోరుకుంటున్నాను” అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. అంతేగాకుండా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ సైతం ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ పూరీ చేరుకున్నారు. పూరీ శంకరాచార్యస్వామి అయిన నిశ్చలానంద సరస్వతి ఆశీర్వాదం తీసుకున్నారు. **ఇంటి బాల్కనీ కూలిపోయి ఒకరు మృతి , ఐదుగురికి గాయాలు:** అహ్మదాబాద్‌లో జగన్నాథ రథ యాత్ర ఊరేగింపును వీక్షించడానికి ఓఇంటి బాల్కనీలో చాలామంది గుమిగూడటంలో అది కూలిపోయిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా, మరో ఐదుగురు గాయపడ్డారు.అలాగేజార్ఖండ్‌లోని హజారిబాగ్‌లో రథయాత్ర సందర్భంగా పిడుగు పడడంతో 9 మంది గాయపడ్డారు.

# దేశంలో కరోనా తాజా కేసులు 36, మృతి ఒకరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,579 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖవెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటివరకు 4,44,59,838 మంది కోలుకోగా 1844మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,897 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనాపాజిటీవ్ కేసులసంఖ్య 81,69,679కిచేరగా,80,20,986మంది వరకు కోలుకున్నారు. 1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య69,06,878కి చేరింది.అందులో 68,33,834 మంది కోలుకున్నారు. 71,938 మంది మరణించారు.

# అభ్యర్థుల నేరచరిత్ర వెల్లడిలో రాజకీయ పార్టీలు విఫలం

## ఆ పార్టీలపై చర్యలు తీసుకోవాలని ఇసికి ఎఎఫ్‌డిఆర్ లేఖ

**న్యూఢిల్లీ, జూన్20:** అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నేరచరిత్రకు సంబంధించిన విషయాలను వెల్లడించడంలో ఆయా రాజకీయ పార్టీలు విఫలమైనట్లు ఎన్నికల సంస్కరణల వేదిక అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పేర్కొంది. ఇలా విఫలమైన పార్టీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. ఈ విషయంపై సుప్రీంకోర్టు ఇప్పటికే రాజకీయ పార్టీలను మందలించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది. 2023 త్రిపుర, మేఘాలయా, నాగాలాండ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎన్నికలు జరగగా 2022లో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మణిపుర్, పంజాబ్ ఎన్నికలు జరిగాయి. అంతకుముందు 2021లో పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీలకు పోలింగ్ జరిగింది. వాటిలో పోటీచేసిన అభ్యర్థుల నేర చరిత్రను వెల్లడించడంలో విఫలమైన ఆయా పార్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఎడిఆర్ కోరింది. అటువంటివారి జాబితాను ఎన్నికల సంఘం తక్షణమే సుప్రీంకోర్టుకు తెలియజేయాలని కోరింది. వాటిపై చర్యలు తీసుకునే విషయాన్ని పరిశీలించాలని సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు, తదనంతరం ఎన్నికల సంఘం విడుదల చేసిన నిబంధనల ప్రకారం, తమ అభ్యర్థులపై పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు నేర స్వభావం గురించి రాష్ట్ర, జాతీయ స్థాయిలోని రాజకీయ పార్టీలు తమ వెబ్‌సైట్లో పొందుపరచాలి. అంతేకాకుండా అటువంటి వారిని ఎందుకు ఎంపిక చేసుకున్నారు? అనే విషయాన్ని తెలియజేయడంతోపాటు నేరస్వభావం లేనివారిని ఎందుకు ఎంపిక చేసుకోలేదనే విషయాన్ని రాజకీయ పార్టీలు వెల్లడించాలి. ఈ క్రమంలోనే 2020లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల నేర చరిత్రను వెల్లడించకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.అందుకుగాను కోర్టు ధిక్కరణ కింద పది రాజకీయ పార్టీలకు భారీ జరిమానా విధించిన విషయం తెలిసిందే.




# మోడీ యుఎస్ పర్యటనపై చైనా అక్కసు



**బీజింగ్, జూన్ 20:** ప్రధాని మోడీ అమెరికా పర్యటనపై చైనా అక్కసు వెళ్లగక్కింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని మీడియా సంస్థ అమెరికాపై విమర్శలు గుప్పించింది. భారత్‌ను ఎగదోస్తోందని, బీజింగ్‌కు వ్యతిరేకంగా న్యూఢిల్లీని ఒక అడ్డుగోడలా వాడుకోవాలని వాషింగ్టన్ భావిస్తోందని తీవ్ర పదజాలం వాడింది.‘ చైనా పురోగతిని అడ్డుకునేలా భారత్‌ను ఉసిగొల్పేందుకు అమెరికా ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. చైనాపై వేధింపులకు దిగుస్తోంది. చైనా దూకుడుకు అడ్డుగోడలా భారత్‌ను ఉపయోగించుకోవాలని అమెరికా చేస్తోన్న ప్రయత్నాలపై భారత్‌లో ఆందోళన వ్యక్తం అవుతోంది. అమెరికా వేస్తోన్న భౌగోళిక రాజకీయ లెక్కలు విఫలమవు తున్నాయి. ఎందుకంటే ప్రపంచ సరఫరా గొలుసులో చైనా స్థానాన్ని భారత్‌తో పాటు మరే ఆర్థికవ్యవస్థ భర్తీ చేయలేదు. అమెరికా వేసే భౌగోళిక రాజకీయ లెక్కల్ని తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. చాలా మంది భారతీయ ప్రముఖులు భయపడుతున్నట్లుగా, ఢిల్లీతో ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి వాషింగ్టన్ చేస్తోన్న తీవ్ర ప్రయత్నాలు ప్రధానంగా చైనా ఆర్థిక అభివృద్ధిని దెబ్బతీయడం కోసమే. ఆ రెండు దేశాలు ఆర్థిక, వాణిజ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలనుకుంటే, చైనాను లక్ష్యంగా చేసుకోవడానికి బదులు ముందుగా రెండింటి మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలి’ అని చైనా దౌత్యవేత్త వాంగ్ ఈ వాసుకొచ్చారు. అలాగే అమెరికా మాటలు మాత్రమే చెబు తుందని, వాటిలో దేనిని పాటించదని భారత్‌ను చైనా హెచ్చరించింది. చైనాను నియంత్రించేందుకు ఆ దేశం ఆడుతున్న ఆటలకు దూరంగా ఉండాలని కోరింది. చైనాతో ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని ప్రోత్సహించడం భారత వృద్ధికి ఎంతో ముఖ్యమని వ్యాఖ్యానించింది.

# టైటానిక్ శకలాలను చూసేందుకు వెళ్లి..బిలియనీర్ గల్లంతు!



**లండన్, జూన్ 20:** ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలోని జలగర్భంలో నిక్షిప్తమైన టైటానిక్ మహానౌక శకలాలను చూసేందుకు వెళ్లిన ఓ మినీ జలాంతర్గామి ఆచూకీ గల్లంతైంది. దీనిలో యుఎఇలో నివసించే బ్రిటన్‌కు చెందిన బిలియనీర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అడ్వెంచర్ టూరిజం చేయడం ఆయన హాబీ. ఈ ప్రమాదంతో అమెరికా, కెనడా రక్షణ బృందాలు అప్రమత్తమయ్యాయి. 22 అడుగుల పొడవున్న ఆ మినీ జలాంతర్గామి ఆచూకీ కనుగొనేందుకు ఇరు దేశాల కోస్ట్‌గార్డ్ బృందాలు కొన్ని వందల చదరపు కిలోమీటర్లలో గాలింపు చర్యలు చేపట్టాయి. దాదాపు 13వేల అడుగుల లోతున్న చోట ఆ మినీ జలాంతర్గామి చప్పుళ్లు వినేందుకు సోనార్లను జారవిడిచారు. ఈ మునిగిపోయిన జలాంతర్గామిలో మొత్తం ఐదుగురు ఉన్నట్లు రియర్ అడ్మిరల్ జాన్ ముగెర్ పేర్కొన్నారు. వారెవరనేది ఇంకా కచ్చితంగా గుర్తించలేదని పేర్కొన్నారు. అందులో ఉన్న వారిని రక్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని పేర్కొన్నారు. వారు యాత్రను మొదలుపెట్టిన 1.45 గంటల్లో కమ్యూనికేషన్‌ను కోల్పోయారని అమెరికా కోస్ట్‌గార్డ్ బృందం పేర్కొంది. పి-8నిఘా, సి-130 రవాణా విమానాలను కూడా రంగలోకి దించారు. వాణిజ్య నౌకలను కూడా గాలింపులో భాగస్వాములను చేశారు. మునిగిన ఆ జలాంతర్గామిలో ఇంకా 72గంటలకు సరిపడా ఆక్సిజన్ ఉన్నట్లు సమాచారం. 10,432 కిలోల బరువున్న జలాంతర్గామి 4వేల మీటర్ల లోతు వరకు వెళ్లగలదు. ఈ మునిగిపోయిన మినీ జలాంతర్గామిలో బ్రిటన్‌కు చెందిన బిలియనీర్ హామీష్ హార్డింగ్ (58) కూడా ఉన్నట్లు ఆయన కంపెనీ యాక్షన్ ఏవియేషన్స్ ఇన్‌స్టాగ్రామ్ పోస్టు ఆధారంగా తెలుస్తోంది. ‘జలాంతర్గామి ఇప్పుడే బయల్దేరింది. హామీష్ విజయవంతంగా డైవింగ్ చేస్తున్నారు’ అని దానిలో వెల్లడించింది. గతంలో హామీష్ ఈ భూమిపై ఉన్న సముద్ర గర్భాల్లో అత్యంత లోతైన ప్రదేశమైన పసిఫిక్‌లోని ది ఛాలెంజర్ డీప్‌'ను సందర్శించిన తొలి బృందంలో సభ్యుడిగా కూడా ఉన్నాడు. 2022లో బ్లూఆరిజిన్ స్పేస్ ఫ్లైట్‌లో కూడా ఇతడు సభ్యుడు. ఈయన ఆస్తి సుమారు ఒక బిలియన్ డాలర్ల వరకు ఉంటుంది. టైటానిక్ శకలాలు చూపించేలా ఓషన్ గేట్ అనే సంస్థ నిర్వహిస్తున్న ఈ యాత్ర టిక్కెట్ ధర 2.50 లక్షల డాలర్లు. ఈ యాత్రలో భాగంగా 400 మైళ్ల దూరం ప్రయాణిస్తారు. ఈ మినీ జలాంతర్గామిలో అత్యాధునిక సేఫ్టీ ఫీచర్లున్నాయని ఓషన్ గేట్ కంపెనీ చెబుతోంది.

# ఆదిపురుష్‌ని బ్యాన్ చేయండి

## ప్రధానికి సినీ వర్కర్స్ అసోసియేషన్ లేఖ

**న్యూఢిల్లీ, జూన్20:** ఆదిపురుష్ విడుదలైనప్పటి నుంచి ఒకదాని తర్వాత మరొకటి వివాదాలు చుట్టుముడుతూనే ఉన్నాయి. ఈ సినిమాను నిషేధించాలంటూ ప్రధాని నరేంద్ర మోడీకి ఆల్ ఇండియన్ సినీ వర్కర్స్ అసోసియేషన్ లేఖ రాసింది. సినిమా స్క్రీన్‌ప్లే, అందులోని డైలాగులు రాముడు, హనుమంతుడి గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, వెంటనే సినిమాను నిలిపివేయాలని కోరింది. ఆదిపురుష్ సినిమా హిందువుల మనోభావాలను, సనాతన ధర్మాన్ని తీవ్రంగా దెబ్బతీసేలా ఉంది. శ్రీరాముడు అందరికి దేవుడు. ఈ సినిమాలోని డైలాగులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడిని బాధపెట్టేలా ఉన్నాయి అని లేఖలో పేర్కొన్నారు. దేవుళ్లను వీడియో గేమ్‌లలో పాత్రల్లా చిత్రీకరించారని మండిపడ్డారు. ఇంతటి అవమాన కరమైన చిత్రం భారతీయ సినిమా చరిత్రలో భాగం కాకూడదని సినీ ఆర్టిస్టుల అసోసియేషన్ చెప్పింది. శ్రీరాముడిపై, రామాయణంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని పూర్తిగా విధ్వంసం చేసేలా ఈ సినిమా ఉందని మండిపడింది. థియేటర్లలో సినిమా ప్రదర్శనను వెంటనే నిలిపివేయాలని, భవిష్యత్తులో ఓటిటిలో కూడా ప్రదర్శించవద్దని, ఈ మేరకు ఆదేశించాలని ప్రధాని మోడీని కోరింది. ఆదిపురుష్ దర్శకుడు, రైటర్‌పై కేసు పెడతామనిచెప్పింది.రామాయణం ఆధారంగా దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కించిన సినిమా ఆదిపురుష్.జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా ఇప్పటివరకు రూ.340కోట్లువసూలు చేసిందని చిత్రబృందం ప్రకటించింది.



# ట్రక్కులో టిఎన్‌టి నింపి..శుత్రువుపైకి వదిలి.. రష్యా కొత్త వ్యూహం..



**మాస్కో, జూన్ 20:** ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం కొత్త మలుపులు తిరుగు తోంది. తాజాగా రష్యా కొన్ని టన్నుల టిఎన్‌టి నింపిన ఓ ట్రక్కును ఉక్రెయిన్ సైనికులపైకి వదిలి రిమోట్ సాయంతో పేల్చేసింది. ఈ విషయాన్ని రష్యా రక్షణ శాఖకు చెందిన ఓటెలిగ్రామ్ ఛానల్‌లో వెల్లడించారు.ఈ ట్రక్కులో 3.5 టన్నుల కుపైగా టిఎన్‌టిని నింపి ఐదు ఎఫ్ఎబి-100బాంబులను అమర్చారు. సాధారణంగా ఒక ఎఫ్ఎబి-100బాంబులో 100 కిలోల పేలుడు పదార్థం ఉంటుంది. దీని గురించి ఈ రష్యా కమాండర్ వివరిస్తూ, శత్రువుకు 300 మీటర్ల దూరంలో ట్యాం కును వారిపైకి మళ్లించి, మా సైనికుడు దూకేసి వెనక్కి వచ్చేశాడు. ఆ వాహనం వారి వద్దకు వెళ్లాక రేడియో కంట్రోల్ సాయంతో నేను దానిని పేల్చివేశాను అని పేర్కొన్నాడు. ఆ ట్యాంకులో టన్నుల కొద్దీ పేలుడు పదార్థాలు ఉండడంతో భారీగా విస్ఫోటం సంభవించి షాక్‌వేవ్ పుట్టుకొచ్చింది. ఈ ఘటనలో ఉక్రెయిన్ సేనలు భారీ నష్టాన్ని చవిచూసినట్లు రష్యా వెల్లడించింది. ఈ దాడి మొత్తాన్ని డ్రోన్ సాయంతో రష్యన్లు చిత్రీకరించారు. మరో రష్యా వార్ బ్లాగర్ మాత్రం, సదరు ట్యాంకు ఉక్రెయిన్ సైనికుల వద్దకు చేరక ముందే ఓ మందుపాతరపైకి వెళ్లి పేలి పోయిందని వెల్లడించాడు. ఈదాడి మరింకాలోని ఉక్రెయిన్‌స్థావరంపై జరిగిందని వెల్లడించాడు.

# యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో కిల్లర్ క్వశ్చన్లు ఉండవు

## వెల్లడించిన దక్షిణ కొరియా

**సియోల్, జూన్20:** యూనివర్సిటీ ప్రవేశాల కోసం దక్షిణ కొరియా నిర్వహించే ఓ పరీక్ష ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన విషయం తెలిసిందే. అయితే అందులో వచ్చే కొన్ని కఠినమైన ప్రశ్నలు అక్కడి యువతలో తీవ్ర ఒత్తిడికి కారణమవుతున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. దీంతో ఈ పరీక్షలో కీలక మార్పులకు దక్షిణ కొరియా ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో కిల్లర్ క్వశ్చన్లుగా పిలిచే ప్రశ్నలు ఇకనుంచి లేకుండా చూస్తామని దక్షిణ కొరియా విద్యాశాఖ ప్రకటించింది. దక్షిణకొరియాలో పన్నెండో తరగతి పాసైన విద్యార్థులు యూనివర్సిటీలో చేరడానికి సన్‌అంగ్ అనే ప్రవేశపరీక్ష నిర్వహిస్తారు. ఏటా నవంబరులో నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షకు భారీ పోటీ ఉంటుంది. ఒకేరోజు ఎనిమిది గంటలపాటు జరిగే ఈ పరీక్షకు దాదాపు 5లక్షల మంది హాజరవుతుంటారు. కొరియా భాషతోపాటు ఇంగ్లీష్, గణితం, చరిత్ర, సైన్సు తదితర సబ్జెక్టుల్లో విద్యార్థుల నైపుణ్యాలను విశ్లేషించే ప్రశ్నలుంటాయి. కేవలం కాలేజీ భవితనే కాకుండా కెరీర్,వివాహం వంటి విషయాల్లోనూ ఈ పరీక్ష కీల పాత్ర వహిస్తుందట. అందులో వచ్చే కొన్ని కఠిన ప్రశ్నలను కిల్లర్ క్వశ్చన్స్‌గా పేర్కొంటుంటారు. సాధారణ విద్యార్థులకు ఇవిశాపంగా మారుతున్నాయనే వాదన ఉంది. ఈ పరీక్షలో గట్టెక్కేందుకు ప్రైవేటు ట్యూషన్లను పెట్టుకోవడం తల్లిదండ్రులకు ఆర్థికంగా భారంగా మారడంతో పాటు విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుందని తేలింది. మరోవైపు విద్యావ్యవస్థలో తీవ్ర పోటీ కారణంగా పిల్లల్లో ఒత్తిడి, ఆత్మహత్యల రేటు పెరుగుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాపరీక్షల తీరుపై తీవ్ర విమర్శలు వస్తుండటంతో వీటిలో మార్పులు చేయాలని దక్షిణకొరియా విద్యాశాఖ నిర్ణయించింది.సాధ్యమైనంత వరకు అటువంటి ప్రశ్నలు ఉండకుండా దీన్ని రూపొందిస్తామని విద్యాశాఖ మంత్రి లీజూ హో ప్రకటించారు. సన్‌అంగ్ పరీక్ష జరిగేరోజున దేశం మొత్తం నిశ్శబ్దంగా మారుతుంది. టివిలు, మ్యూజిక సిస్టమ్స్ మూగబోతాయి.రోడ్లమీద ట్రాఫిక్‌పిల్లలకుఅడ్డంరాకూడదని కోర్టులు,బ్యాంకు లూ స్టాక్‌మార్కెట్‌తో సహా కార్యాలయాలన్నింటినీ ఆలస్యంగా ప్రారంభించి త్వరగా మూసేస్తారు.ఏకాగ్రతకి భంగం కలకుండా చూడటానికి దేశమం తటా విమానాల రాకపోకల్ని నిలిపివేస్తారు.మిలిటరీ శిక్షణ,నిర్మాణ పనులనూ ఆపేస్తారు. విద్యార్థుల కోసం బస్సులు, ట్యాక్సీలను ఉచితంగా నడుపుతారు. పోలీసులతో పాటు ప్రత్యేక బలగాలు కూడా విద్యార్థుల కోసం అందుబాటులో ఉంటాయి.



# బెంగాల్ పంచాయతీ ఎన్నికలకు కేంద్ర దళాలు

## మమతా బెనర్జీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, జూన్20:** పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికల వేళ మమతా బెనర్జీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బెంగాల్‌లోని సున్నితమైన జిల్లాల్లో కేంద్రబలగాలను మోహరించాలంటూ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశిస్తూ, హైకోర్టుఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టులో మమతాబెనర్జీ సవాల్ చేయగా, సుప్రీంకోర్టు ఆ పిటిషన్లను తోసిపుచ్చింది. బెంగాల్‌లో ఒకే రోజులో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నందున స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరగాలన్నదే హైకోర్టు ఆదేశాల వాస్తవ ఉద్దేశమని జస్టిస్ బివినాగరత్న, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన వెకేషన్ బెంచ్ స్పష్టంచేసింది. బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికల కోసం కేంద్ర బలగాలను మోహరించడానికి అనుకూలంగా కోల్‌కతా హైకోర్టు ఈ నెల 15న తీర్పునిచ్చింది. ముఖ్యంగా రాష్ట్రపోల్ ప్యానల్ గుర్తించిన సున్నితమైన ఏడు జిల్లాల్లో కేంద్ర పారామిలిటరీ బలగాలను తప్పనిసరిగా మోహరించాలని ఆదేశించింది. స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు పశ్చిమబెంగాల్ రాష్ట్ర పోలీస్ బలగాలతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం కేంద్ర ఎన్నికలను మోహరించాలని, కోరాలని తాముభావిస్తున్నట్లు జస్టిస్ హిరణ్య భట్టాచార్యతో కూడి ధర్మాసనం పేర్కొంది. రాష్ట్రంలో హింసాత్మకఘటనలు చోటుచేసుకున్న అన్ని జిల్లాల్లోనూ కేంద్ర బలగాలను మోహరించాలంటూ ఎస్ఇసికి ఆదేశాలిచ్చింది. జులై8న పశ్చిమబెంగాల్ పంచాయతీ ఎన్నికలు జరగాల్సి ఉండగా గతవారం నామినేషన్ల సందర్భంగా పలు చోట్ల హింసాత్మకఘటనలు చోటుచేసుకుని సుమారు ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

# మహిళ మృతికి కారకులను శిక్షించాలి

## దిశ ఫౌండేషన్ డిమాండ్

**తాడేపల్లిగూడెం,జూన్20,ప్రభాతవార్త:** బకాయి వసూలులో అతి కర్కశంగా వ్యవహరించి మహిళపై దాడి చేసి ఆ మహిళ మనస్తాపానికి గురై చివరకు ఆత్మహత్యకు పాల్పడి ప్రాణం



ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కు విన్నవిస్తున్న దిశ టీమ్ సభ్యులు

కోల్పోయేలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దిశ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ రాష్ట్ర కోశాధికారి కొల్లా విజయలక్ష్మి డిమాండ్ చేసారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం నీలాద్రి పురం గ్రామంలో నాగలక్ష్మి అనే మహిళ రోడ్డు ప్రక్కన టిఫిన్ సెంటర్ నడుపుతూ అక్కడే నివసిస్తోంది. ఈమె వద్దకు తేతలికి చెందిన కొందరు మహిళలు, పురుషులు వచ్చి బాకీ వసూలు కోసం దాడి చేసారు. గ్రామ సర్పంచ్ రాజమహేంద్రవరపు లక్ష్మణరావు వద్దకు కూడా వెళ్లగా ఆ మహిళకు అప్పు ఇచ్చినట్లు ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించగా అలాంటివేమీ లేవని చెప్పడంతో అయితే వెళ్లిపోవాలని చెప్పారు. అయిన ప్పటికీ వారు వినకుండా ఆ మహిళ వద్దకు వెళ్లి దాడికి దిగారు. దీంతో మనస్తాపానికి గురైన నాగలక్ష్మి ఏలూరు కాల్వలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనను దిశ ఫౌండేషన్ సభ్యులు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే ఆయన స్పందించి పోలీసులకుఆదేశాలు జారీచేసారు. సర్పంచ్ లక్ష్మణరావు, దిశ టీమ్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మహిళ మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రూరల్ మండలం మహిళా ప్రెసిడెంట్ నూనెరాధ, దిశ టీమ్ సభ్యులుపాల్గొన్నారు.

# షణ్ముఖునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరు వీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'శ్రీ షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు.



షణ్ముఖస్వామికి ప్రత్యేక అలంకారాలు

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# పవన్‌కల్యాణ్ ప్రసంగంపై ముద్రగడ లేఖ

**కాకినాడ బ్యూరో, జూన్ 20, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు సూటి ప్రశ్నలతో కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం లేఖ విడుదల చేశారు. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి ముద్రగడ స్వగృహంలో మంగళవారం విడుదల చేసిన లేఖలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో పదేపదే ప్రసంగాలలో తొక్క తీస్తా నార తీస్తా కింద కూర్చోబెడతా అనడం సరైన చర్య కాదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎంతమందిని తొక్క తీశారో నార తీశారో సెలవు ఇవ్వాలి అని పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యేలపై తిట్ల దండకం కాదండి రాష్ట్ర సమస్యలపై దృష్టి సారించండి అంటూ హితవు పలికారు. పార్టీ పెట్టిన తర్వాత పలువురి చేత ప్రేమించబడాలి కాని వీధి రౌడీలా మాట్లాడటం సరైన చర్య కాదు పవన్ కళ్యాణ్ అంటూ ఛలోక్తులు విసిరారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ మీరన్నట్టే దొంగ అయితే వచ్చి ఎన్నికల్లో ఆయనపై పోటీ చేసి ఓడించాలంటూ సవాల్‌గా లేఖలో పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు తన లేఖ ద్వారా సూటి ప్రశ్నలను కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం వేశారు.

# మార్గదర్శిలో అక్రమాలు నిజమే

## ఎపి సిఐడి అదనపు డిజి సంజయ్ వెల్లడి

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లో అనేక అక్రమాలు జరిగాయని ఎపి సిఐడి అదనపు డిజి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ 1982 చిట్‌ఫండ్ చట్టాన్ని మార్గదర్శి సంస్థ ఉల్లంఘించి అక్రమంగా పెద్ద ఎత్తున డిపాజిట్లు సేకరించిందని, ఈ నిధులను ఇతర కంపెనీలకు బదలాయించడంతో పాటు వివిధ మార్గాల్లో తప్పుడు పద్దతుల్లో పెట్టుబడులుగా పెడుతో ందని తెలిపారు. మార్గదర్శి చిట్‌ఫండ్స్‌పై మార్చి పదవ తేదీన విచారణ చేబట్టామని, ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు ఏడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని ఆ యన అన్నారు. ఇందులో ఎ1గా రామోజీరావు, ఎ2గా శైలజా కిరణ్, ఎ3, ఎ4గా మార్గదర్శి ఫోర్‌మెన్, ఎ5గా ప్రిన్సిపల్ ఆడిటర్ శ్రవణ్ కుమార్ నిందితుల పేర్లను చేర్చినట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను విచారించినా వారు సహకరించలేదని సంజయ్ వెల్లడించారు. వేల కోట్ల రూపాయల ్ఞలా వాదేవీలు నిర్వహిస్తున్న మార్గదర్శి కంపెనీ లెక్కలు చూస్తే అంతా అయారాం, గయారాం, గోల్‌మాల్ గోవిందం తరహాలో వుందని ఎవరికయినా అర్థమవుతుందని ఆ యన తెలిపారు. ఈ కేసులో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఇచ్చిన సమాచారం ఆడిటింగ్ చేశామన్నారు. 108 బ్రాంచిలతో నాలుగు రాష్ట్రాల్లో మార్గదర్శి కార్యకలాపాలు సా గిస్తోందని, ఎపిలో 37 శాఖలు, 2351 గ్రూప్‌లు వున్నాయని ఆయన తెలిపారు. రెండు జిఓల ద్వారా ప్రభుత్వం 1035కోట్ల ఆస్తులను అటాచ్ చేసిందని సంజయ్ తెలిపారు. మార్గదర్శికి ఆస్తులతో పాటు మ్యూచువల్ ఫండ్స్ కూడా వున్నాయని, కంపెనీ మూతపడితే ఖాతాదారులకు డబ్బులు చెల్లించాల్సిన బాధ్యత స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖకు వుంటుందని సంజయ్ తెలిపారు.

# పేదలను హింసించడం జగన్‌కు ఆనందం

## పాదయాత్రలో నారా లోకేష్

**రాపూరు(నెల్లూరు), జూన్20 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజలను హింసించడం రాష్ట ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి ఆనందమని తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. యువగళం పాదయాత్ర 132వ రోజు మంగళవారం రాపూరు మండలంలోని అంజనేయపురం, రాపూరు, మద్దెలమడుగు, మసీదుపేట, బండేపల్లి, సిద్దవరం గ్రామాలలో నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి తిరుపతి జిల్లా డక్కిలి మండలంలో పాదయాత్ర ప్రవేశించింది. రాపూరులో పలువురు మహిళలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి లోకేష్‌కు వారి సమస్యలను చెప్పుకున్నారు. కరెంటు చార్జీలు



పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్

విపరీతంగా పెంచారని, నిత్యావసర సరుకులు ధరలు అకాశాన్ని అంటుతున్నాయని, వంట గ్యాస్ ధర విపరీతంగా పెంచారని తెలిపారు. ఇందువల్ల వచ్చే ఆదాయం చాలక బతకడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పేదలు బాధపడుతుంటే జగన్ ఆనందపడుతాడనితెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నులు భారం తగ్గిస్తామని, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామనిచెప్పారు. మద్దెలమడుగు సెంటర్‌లో మండలంలోని జోరేపల్లి గ్రామస్తులు లోకేష్‌ను కలసి తమ గ్రామం నుండి సిద్దవరం గ్రామానికి 2 కిలోమీటర్లు రోడ్డు ఫారెస్ట్‌లో వుందని అందువల్ల రోడ్డు లేకపోవడంతో తాము వెంకటగిరి తిరుపతి వెళ్లాలంటే ఆదనంగా 17 కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందని, అటవీ అనుమతితో రోడ్డు నిర్మిస్తే తామకు దూరంతో పాటు, కాలం కూడా ప్రయాణానికి కలిసి వస్తుందని తెలిపారు. లోకేష్ మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ఆదికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను గాలికి వదిలివేశాడన్నారు. టిడిపి ఆధికారంలోకి వచ్చిన వెంటనే అటవీ అనుమతులతో రోడ్డు నిర్మించి ప్రజల ఇబ్బందులు తీర్చుతామని తెలిపారు. పాద యాత్రలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి, వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, టీడీపీ నాయకులు డాక్టర్ బొలగల మస్తాన్ యాదవ్, ఆనం కైవల్యా రెడ్డి, ఆనం శుభకర్‌రెడ్డి, టిడిపి నాయకులు దందోలు వెంకటేశ్వరరెడ్డి, కొండ్లపూడి రాఘవరెడ్డి, పచ్చిగళ్ల రత్నం, నువ్వుల శివరామ కృష్ణ షేక్ ముక్తియార్, పెద్ద ఎత్తున జిల్లాలోని పలువురు టిడిపి అగ్రనేతలు, పెద్ద ఎత్తున టిడిపీ కార్యకర్తలు వున్నారు.

# సేవా కార్యక్రమాలలో వాసవి క్లబ్‌లు ముందంజ: గవర్నర్ కృష్ణాజీ

**తాడేపల్లిగూడెం,జూన్20,ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాలలో వాసవి క్లబ్‌లు ముందంజలో ఉన్నాయని జిల్లా గవర్నర్ కృష్ణాజి అన్నారు. తాడేపల్లిగూడెం వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లను మంగళవారం ఆయన సందర్శించారు. గవర్నర్ పర్యటన సందర్భంగా వాసవి, వాసవి వనిత క్లబ్‌లు సంయుక్తంగా 20 రకాల సేవా కార్యక్రమాలు చేపట్టాయి. వాసవి క్లబ్ అధ్యక్షులు అధ్యక్షులు శీమకుర్తి రాజా, వనిత క్లబ్ అధ్యక్షురాలు ఆలపాటి అచ్యుతలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు దాతలు సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు జరిగాయి. తొలుత గవర్నర్ కృష్ణాజీ ని పూర్ణకుంభ స్వాగతంతో స్థానిక వాసవి మాత ఆలయానికి తీసుకువచ్చి వాసవి మాతకు విశేషమైన పూజలు నిర్వహించారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆడిటోరియం వద్ద గత జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిరుపేద మహిళలకు జీవనోపాధి నిమిత్తం రెండు కుట్టు మిషన్లను గ్లోయింగ్ స్టార్ కిట్టి సభ్యులు, ఛార్మి లేడీస్ కిట్టి సభ్యులు దాతృత్వంతో అందజేసారు. 50 మంది వృద్ధులకు చీరలు, దుప్పట్లు, బియ్యం, వృద్ధాప్య పెన్షన్లు పంపిణీ చేసారు. స్థానిక పాతూరు సంజీవ నగర్ మునిసిపల్ హైస్కూల్ లో గ్లోయింగ్ స్టార్ కిట్టి సభ్యులు ఆలపాటి కృష్ణ కుమార్ దాతృత్వంతో పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని, మడిపల్లి భాస్కరం, నున్న బాలత్రిపుర సుందరరావు (సుందరం) సౌజన్యంతో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు, చాక్లెట్లు అందజేసారు. అనంతరం 9వ వార్డు అంగన్‌వాడీ స్కూల్ లో పిల్లలకు స్టీలు కంచలు, గ్లాసులు పంపిణీ చేసారు. వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్‌ల సౌజన్యంతోపౌష్టికాహారం, మందులు అందజేసారు. పొన్నగంటి సత్య కోటేశ్వరి దాతృత్వంతో గోశాలకు దాణా అందజేసారు.



పడాల వృద్ధాశ్రమంలో వాసవి, వనిత క్లబ్ సేవా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గవర్నర్ కృష్ణాజీ

పడాల వృద్ధాశ్రమంలో మట్టే లావణ్య దాతృత్వంతో సిమెంట బెంచ్ అందజేసారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు టవల్స్, సబ్బులు, పండ్లు పంపిణీ చేసారు. మరోవైపు స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి సత్రంలో విజయవాడ కామినేని హాస్పటల్స్ వారిచే ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఇసిజి, ఎకో, షుగర్, బిపి పరీక్షలు ఉచితంగా చేసారు. ఈ సందర్భంగా గవర్నర్ కృష్ణాజీని శాలువాలు, కిరీటం, గజమాలతో సత్కరించి జ్ఞాపిక అందజేసారు. ఆయన మాట్లాడుతూ తన చేతులు మీదుగా వాసవి, వనిత క్లబ్ లు ఇంత పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. తమ జిల్లా పరిధిలో తాడేపల్లిగూడెం వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్‌లు సేవా కార్యక్రమాలతో ముందంజలో ఉన్నాయని అభినందించారు. ఈ కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి నాగేంద్రరావు, కార్యదర్శి మండా బ్రహ్మాజీ, కోశాధికారి నున్న బాలత్రిపుర సుందరరావు (సుందరం), రీజియన్ ఛైర్మన్ జి.బాలమురళీకృష్ణ, డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ కేదారిశెట్టి రవికుమార్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ జి.వెంకటేశ్వర్లు, జోన్ ఛైర్‌పర్సన్ నున్న శ్రీనాగలక్ష్మి, వనిత క్లబ్ సెక్రటరీ పొన్నగంటి స్వర్ణకాంతి, ట్రెజరర్ కొకకళ్ళ ప్రభ, వాసవి క్లబ్ సెక్రటరీ పసుమర్తి అనిల్, ట్రెజరర్ మండ పవన్, సింహాద్రి పద్మ, మహాలక్ష్మీ, కె.రాణి, స్వర్ణరోజా, లీల, శాంతి, జి.మంగ, కె.సుశీల, పి.వాసవి, పి.విజయలక్ష్మి, పి.పద్మావతి, డిస్ట్రిక్ట్ జాగృతి ఛైర్మన్ పులవర్తి రాంపండు, పులవర్తి మల్లికార్జున్, భోగవల్లి రమేష్, మద్దుల బాలాజీ, పొన్నగంటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు. దాతలను సత్కరించి జ్ఞాపికలు అందజేసారు.

# ఎసిబికి చిక్కిన ఎర్రగుంట్ల సిఐ మంజునాథరెడ్డి

### ఓ లారీ యజమానిని వేధిస్తూ లంచం డిమాండ్

### రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన ఓ పాత్రికేయుడు

### ఇరువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న తిరుపతి ఎసిబి అదనపు ఎస్పీ దేవప్రసాద్

**కడప క్రైం, జూన్ 20, ప్రభాతవార్త:** అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) అధికారులు జూలు విధిలించారు. లంచం డిమాండ్ చేస్తూ మధ్యవర్తిద్వారా లంచం తీసుకుంటున్న కడప జిల్లా ఎర్రగుంట్ల సీఐ మంజునాథరెడ్డిని మంగళవారం ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఇతనికి లంచం ఇచ్చే విషయంలో మధ్యవర్తిగా కొనసాగిన పాత్రికేయుడును కూడా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ అవినీతి సీఐ మంజునాథరెడ్డి అరెస్టుకు సంబంధించి తిరుపతి ఏసీబీ అదనపు ఎస్పీ దేవప్రసాద్ అందించిన వివరాల మేరకు.. ఎర్రగుంట్లకు చెందిన గరీష గంగాధర్‌రెడ్డి 2018లో ఓ లారీని కొనుగోలు చేసి దాని ద్వారా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గరీష గంగాధర్‌రెడ్డి ఎర్రగుంట్ల గనుల్లో ఉన్న నాపరాయి పౌడర్‌ను ప్రొద్దుటూరు తదితర ప్రాంతాల్లోని ఇటుక బట్టీ



వ్యాపారస్థులకు సరఫరా చేస్తూ వ్యాపా రం చేసుకుంటున్నా డు. ఈ క్రమంలో సీఐ మంజునాథరెడ్డి నాపరాయి పౌడర్‌ను సరఫరా అక్రమమని లారీని అదుపులోకి తీసుకోవడంతో పాటు ఓనర్ గంగాదర్‌రెడ్డిపై కేసులు నమోదు చేస్తామని బెదిరింపులకు గురిచేసే వాడు. ఈ నేపథ్యంలో నెలకు గతంలో రూ.15వేలు లంచం ఇచ్చేం దుకు గంగాదర్‌రెడ్డి అంగీకరించి ప్రతి నెలా ఇచ్చేవాడు. అయితే సీఐ మంజునాథరెడ్డి నెల నెలా రూ.15వేలు సరిపోదని లోడుకు రూ.3300 చెల్లించాలని అదీ లేనిపక్షంలో రూ.1000 ఇవ్వాలని డిమాండ్ చేయడంతో గంగాధర్‌రెడ్డి అంత డబ్బు ఇవ్వలేనని తన లారీని ఇంటి వద్దనే ఉంచుకున్నాడు. అయితే స్థానికంగా ఉన్న ఓ పాత్రికేయుడు లారీ ఓనరుకు, సీఐల మధ్య నెల మామూళ్ల విషయంలో రాజీ కుదుర్చి నెలకు రూ.18వేలు ఇచ్చేలా ఇరువురిని ఒప్పించాడు. ఈ క్రమంలో గంగాధర్‌రెడ్డి ఈనెల 10వ తేదీ పాత్రికేయుడు ద్వారా రూ.18వేలు వారిద్దరి మధ్య జరిగిన ఒప్పందం మేరకు సీఐ తీసుకున్నాడు. అయితే ఇంకా రూ.8600 ఇవ్వాలని గంగాదర్‌రెడ్డిపై సీఐ ఒత్తిడి చేయడంతో పాటు లారీని ఆపి కేసులు పెడతామని బెదిరిం చడంతో ఆయన కడప ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు తిరుపతి ఏసీబీ అదనపు ఎస్పీ దేవప్రసాద్ తన సిబ్బందిని ఆదేశించి మధ్యవర్తి ద్వారా రూ.8600నగదు తీసుకుంటుండగా వారిని పట్టుకున్నారు. సీఐ మంజునాథరెడ్డి, పాత్రికేయుడును అదుపులోకి తీసుకొని విచారించి వారిరువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీదేవప్రసాద్ తెలిపారు. గత కొంత కాలంగా జిల్లాలో పోలీసు శాఖతో పాటు పలు శాఖల్లో ఈ అవినీతి అక్రమాలు జోరుగా సాగుతున్నా ఏసీబీ స్తబ్దుగా ఉంటోంది. అయితే గరిష గంగాధర్‌రెడ్డి ఫిర్యా దుతో తమ ఉనికి కోసం ఒక్కసారిగా ఏసీబీ పోలీసుశాఖపైనే దాడి చేసి సీఐని అరెస్టు చేయడం పట్ల జిల్లాలో చర్చనీ యాంశంగా మారింది. దీంతో అవినీతి అధికారులగుండెల్లో దడ పుట్టడంతో పాటు ఒక్కసారిగా లంచం తీసుకుంటున్న అధికారులు ఉలిక్కిపడ్డారు.

# కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల ఇళ్లల్లో సోదాలు

### అక్రమ సంపాదనతో కూడబెట్టిన ఆస్తుల డాక్యుమెంట్లు, నగదు, ఆభరణాలు స్వాధీనం

**విజయవాడ క్రైం, జూన్ 20, ప్రభాతవార్త:** అవతవకలకు పాల్పడిన కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న నలుగురు ఉద్యోగులను అరెస్ట్ చేసిన పటమట పోలీసులు, వారితో పాటు పరారీలో ఉన్న మరో ఉద్యోగి ఇంటిపై దాడులను మంగళవారం నిర్వహించారు. విజయవాడ డివిజన్, కమర్షియల్ టాక్స్ కార్యాలయ డిప్యూటీ కమీషనర్ గత నెల 30న తమ డివిజన్ లోని ఇంటలిజెన్స్ విభాగంలోని కొంత మంది ప్రభుత్వాధికారులు ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వాదాయానికి నష్టం కలిగించే విధంగా డీలర్లు, వ్యాపారస్థులతో కుమ్మక్కై వారి పదవులను దుర్వినియోగం చేస్తూ వారి స్వప్రయోజనాల కోసం తనిఖీలు, దాడులు చేస్తూ సమన్ల రూపంలో తప్పుడు రికార్డులు సృష్టించి, పంపిణీ రిజిష్టర్‌లోని ఫైళ్ళను మాయం చేసి ఎపి జిఎస్‌టి చట్టం 2017 క్రింద పొందుపర్చబడిన విధిని ఉల్లంఘించారని ఇచ్చిన ఫిర్యాదుపై పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. దీని దర్యాప్తుపై సిపి క్రాంతి రాణా టాటా ఏసిపి స్థాయి అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపి నిందితులను గుర్తించారు. విజయవాడ కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో పనిచేస్తున్న జిఎస్‌టి అధికారి బి.మెహార్ కుమార్, గుడివాడ కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో పనిచేస్తున్న జిఎస్‌టి అధికారి కె.సంధ్య, చీఫ్ కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ కెవి చలపతి, విజయవాడ కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో పనిచేస్తున్నన ఆఫీస్ సబార్డినేట్ ఎం.సత్యన్నారాయణ, చీఫ్ కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో పనిచేస్తున్న సూపరింటెండెంట్ కె.రామ సూర్యనారాయణలపై కేసు నమోదు చేశారు. వీరిలో నలుగురిని అరెస్ట్ చేసి రిమాండుకు పంపారు. వారు చేసిన అవకతవకలపై, వారు కల్గి ఉన్న అక్రమ ఆస్థులపై పూర్తి సమాచారం సేకరించేందుకు ఎసిబి కోర్టు నుండి ముందస్తుగా అనుమతిని పొందారు. సిపి క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్ని పర్యవేక్షణలో సెంట్రల్ ఎసిపి భాస్కరరావు నేతృత్వంలో ఆరు ప్రత్యేక బృందాలు నిందితుల ఇళ్ళపై మంగళవారం ఏక కాలంలో సోదాలను నిర్వహించారు. ఈ సోదాల్లో నిందితులు అక్రమ సంపాదనతో కూడబెట్టిన ఆస్థులకు సంబంధించిన డాక్యుమెంట్లు, నగదు, బంగారు, వెండి ఆభరణాలు, విలువైన సమాచారం నిక్షిప్తమై ఉన్న నిందితులకు చెందిన లాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్‌లు, కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో కనిపించకుండా పోయిన ఫైల్స్ వివరాలను సేకరించారు. మరిన్ని విలువైన ఆస్థి పత్రాల కోసం, కేసుకు సంబంధించిన ఇతర ఫైళ్ళ కోసం ఇంకా సోదాలను కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు సోదాల్లో స్వాధీనం చేసుకున్న సొత్తును నేడు కోర్టుకు వశపరుస్తామని ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా తెలిపారు.



సోదాల కోసం నిందితుల ఇళ్ల వద్దకు చేరిన పోలీసులు

# అందుబాటులోకి ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా ప్రశ్న పత్రాలు

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇటీవల జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్1 మెయిన్స్ ప్రశ్నా పత్రాలు అందరికి అందుబాటులోకి వచ్చాయి. ఏపీపీఎస్సీ వీటిని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాయి. జూన్ 3 నుంచి 10వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా 10 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు 5,028 మంది అభ్యర్దులు హాజరయ్యారు. తాజాగా ఏపీపీఎస్సీ అధికారులు ఈ పరీక్షపేపర్లను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసారు. పరీక్ష రాసిన వారితో పాటు ఈ తరహా పరీక్షలకు సిద్ద పడుతున్న అభ్యర్దులకు ఇవి ఉపకరిస్తాయని ఏపీపీఎస్సీ అభివృద్ధి పడుతుంది. ఈ పేపర్లను పోటీ పరీక్షలకు హాజరయ్యే వారు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, వీటి డౌన్‌లోడ్ చేసుకునేందుకు వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా ఒక లింక్‌ను నిర్దేశించారు. దానిపై లింక్ చేసి, ప్రశ్నా పత్రాలను డౌన్ లోడ్ చేసుకోవచ్చును.

# మచిలీపట్టణంలో బాలికపై అత్యాచారం

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా మచిలీపట్టణంలో ఘోరం చోటు చేసుకుంది. ఒక బాలికకు మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేసాడో యువకుడు. నగరానికి చెందిన సతీష్ అనే యువకుడు కొంత కాలం కితం స్దానికు రాలైన ఒక బాలికతో పరిచయం పెంచుకున్నాడు. ఆమెను మంచి మాటలతో మచ్చిక చేసుకున్నాడు. ఆమె స్నేహంగా మసులుతూ వచ్చాడు. ఆమెను ఎదో విధంగా లోబర్చుకోవాలని సతీష్ ప్రయత్నించాడు. అయితే ఆ బాలిక అతనితో హద్దులు మీరి ప్రవర్తించడానికి అవకాశం కల్పించలేదు. ఈ క్రమంలో అతను బాలిక విషయాన్ని తన స్నేహితులు కల్యాణ్, మణికంఠలకు తెలిపాడు. దాంతో వాళ్ళు సతీష్‌ను ఆమెను నమ్మకంగా పిలిపించి అత్యాచారం చేయమని సలహాఇచ్చారు. వాళ్ళు చెప్పినట్లుగానే బాలికను కలవాలని ఉందని ఓ ప్రాంతానికి పిలిపించాడ. ఆమెకు తెలియకుండా మత్తు మందు కలిపిన డ్రింక్‌ను తాగించాడు. అది తాగిన తరువాత బాలిక మత్తులోకి జారుకుంటుండగా ఆమెను తీసుకుని ఓలాడ్జికి తీసుకుని వెళ్ళాడు. అక్కడ ఆమె అత్యాచారానికి పాల్పడ్డాడు. మత్తునుంచి కోలుకున్న తరువాత సతీష్‌ను ఆమె నిలదీసింది. అయినప్పటికి ఇంటికి వెళ్ళి జరిగిన వాస్తవాన్ని తల్లిదండ్రులకు వివరించి. వాళ్ళతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఈ ఘటనపై 376ఫోక్సో కేసును నమోదు చేసారు. సతీష్‌ను అరెస్ట్‌చేసికోర్టులో హాజరుపరిచారు. అతనికి సహకరించిన ఇద్దరు స్నేహితులు పరారీలో ఉన్నారు.

# ఐకమత్యమే బలం..రాబోవు ఎన్నికల్లో అదే మన విజయం

## ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూన్ 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధికారం లోవున్న మనమంతా రాష్ట్రస్థాయి నుండి గ్రామ స్థాయి వరకు పలు బాధ్యతలను నిర్వర్తిస్తున్న మనమంతా సంఘటితంగా పనిచేస్తే మళ్ళీ విజయం సాధిస్తామని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిపరంగా అగ్రభాగాన నిలుపుతున్నామని ప్రభుత్వ సహకారంతో కోట్లాది రూపాయల నిధులతో, దాతల తోడ్పాటుతో అసంఖ్యాక పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహ్మద్‌పేట గ్రామంలో రాత్రి ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత కార్యకర్తలు ఉదయభానుకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధి-సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి జరుగుతుందన్నారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తాను ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేనివారే ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. చంద్రబాబు చెప్పే మాటలన్నీ అబద్దాలేనని, ప్రజలు ఎవ్వరూ వీరి మాటలను నమ్మేస్థితిలో లేరని అన్నారు. రాబోవు ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపించేందుకు ప్రతి కార్యకర్త కృషిచెయ్యాలని, మళ్ళీ జగన్మోహనరెడ్డిని సిఎంగా చేయటం ద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి పనులు, పేదలకు అద్భుతమైన పథకాలు అందుతాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో 175 స్ధానాలకు 175 స్ధానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తంచేశారు.



పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

కాగా కార్యక్రమంలో కెడిసిసి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట నియోజకవర్గ యువజన నేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాదు, యార్డు ఛైర్మన్ ముత్తినేని విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట మండల వైఎస్ఆర్‌సిపి బిసిసెల్ అధ్యక్షునిగా చాపల వెంకటేశ్వర్లును నియమించినట్లు విప్ఉదయభాను ప్రకటించారు.

# పోలీసుల అదుపులో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేత సూర్యనారాయణ!

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించారనే ఆరోపణలపై విజయవాడ పటమట పోలీసులు నమోదు చేసిన కేసులో ఏ5 నిందితునిగా ఉన్న ఏపీ ఉద్యోగుల సంఘం నేత కెఆర్ సూర్యనారాయణను పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.అధికారికంగా ఆయన అరెస్ట్‌ను పోలీసులు ధృవీకరించాల్సి ఉందన్నారు.సూర్యనారాయణ ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం విజయివాడ ఏడిజే కోర్టులో వేసిన పిటిషన్‌ను ఈ నెల 15వ తేదిన తిరస్కరించింది. ఈనెల ఒకటవ తేది నుంచి అజ్ఞాతంలో ఉన్న సూర్యనారాయణ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తునే ఉన్నాయి.ఈ క్రమంలో విశాఖ, విజయవాడ, ఢిల్లీతో పాటు పలునగరాల్లో గాలించిన పోలీసులు నిన్న సూర్యనారాయణను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.నగరంలోని ఓ రహస్య ప్రదేశంలో ఆయనను ఉంచి విచారణ జరుపుతున్నట్లు సమాచారం. సూర్యనారాయణ వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగిగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల్లో ఒక సంఘం నేతగా ఆయన ఏపీ ప్రభుత్వంపై నేరుగా గవర్నర్‌కు ఫిర్యాదు చేసి,వివాదాల్లో ఇరుకున్నారు.ఆయనకు ఈ విషయంలో ప్రభుత్వం ద్వారా నోటీసు అందుకున్నారు.ఈ నోటీసుకు ఆయన వివరణ ఇవ్వాల్సిన తరుణంలో హైకోర్టు ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందారు.అయితే ఆయన ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించారనే అభియోగాల్లో నిందితునిగా పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ క్రమంలో ఆయన ముందస్తు బెయిల్ కోసం ఆయన న్యాయస్థానంను ఆశ్రయించారు.అయితే ఆయనకు ఆ దిశలో ప్రతికూల ఫలితం వచ్చింది.దాంతో ఆయన అరెస్ట్ అనివార్యమైన స్థితిలో అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు.ఇప్పడు ఆయన పోలీసుల అదుపులో ఉన్నారంటున్నారు.

# ముద్రగడ..ఎవరికోసం .. దేనికోసం ఈ ఆరోపణలు

## కాపులకు రిజర్వేషన్లు ఇవ్వడం కుదరదన్న జగన్‌కు వత్తాసు పలకడం సిగ్గుచేటు: బాబ్జీ



**కొత్తపేట, జూన్ 20, ప్రభాతవార్త:** రాజకీయాలకు, కాపు ఉద్యమానికి దూరంగా ఉంటున్నానని చెప్పిన ముద్రగడ పద్మనాభం ఇప్పుడు ఏ కారణంతో బయటకు వచ్చి ఆరోపణలు చేస్తున్నారో చెప్పాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జీ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడారు. కాపు ఉద్యమ సమయంలో ముద్రగడ పద్మనాభం తనను, తన కుటుంబాన్ని పోలీసులు వేధించారని టిడిపి ప్రభుత్వంపైనా, చంద్రబాబు పైనా అవాస్తవ ఆరోపణలు చేస్తూ కులస్థులను పక్కదోవ పట్టించారన్నారు. అగ్రకుల రిజర్వేషన్లలో 5శాతం కాపులకు కేటాయించిన చంద్రబాబు నాయుడును నిత్యం విమర్శించిన ముద్రగడ రిజర్వేషన్లు అవసరం లేదన్న జగన్‌ని ఒక్కమాట అనలేకపోయారని ధ్వజమెత్తారు. ఎన్నికల అనంతరం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యమం నుంచి పక్కకు తప్పుకున్నట్టు ప్రకటించి చేతులు దులిపేసుకున్న ముద్రగడ ఇప్పుడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేకతను, పాలక ఎమ్మెల్యేల పనితీరుపై ఒక ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడిగా విమర్శనాత్మకంగా మాట్లాడుతుంటే ఆయనపై లేఖల పేరుతో విమర్శలు చేయడం ఆయన తీరుకు అద్దం పడుతుందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ పార్టీని స్థాపించి గత పదేళ్లుగా ఆ పార్టీ అధినేతగా రాజకీయ కార్యక్రమాలు నిర్వహిసుంటే ఆయనను సినీ నటుడిగా పేర్కొంటూ పద్మనాభం లేఖ రాయడం ఆయన స్వభావానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికి వైసిపి అధినేత వైఎస్ జగన్ తరుపున ఆయన పని చేయడాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనించారన్నారు. 1994లో కొత్తపేటలో స్వర్గీయ సలాది స్వామి నాయుడు కాపు రిజర్వేషన్ పోరాట సమితి తరుపున అలుపెరగని పోరాటం చేస్తే ఆ ఉద్యమాన్ని తన చేతుల్లోకి తీసుకుని రాష్ట్ర కాపు నాయకుడిగా పద్మనాభం నిజ స్వరూపం గుర్తు చేశారు. కేవలం తన ప్రయోజనాలే పరమావధిగా కార్యక్రమాలు చేపట్టే పద్మనాభం నిజ స్వరూపం ఆయన లేఖలతో బహిర్గతం అయ్యిందన్నారు. టిడిపి పార్టీ పైనా, ఇతర పార్టీలపైనా విమర్శలు చేయాలను కుంటే మళ్ళీ రాజకీయాల్లోకి వచ్చి చేయాలన్నారు. అంతే తప్ప కులం ముసుగులో ఆరోపణలు చేస్తే కులస్థులు ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్న విషయాన్ని పద్మనాభం గ్రహించాలని హితవు పలికారు.

# ధర్మవరం ఎమ్మెల్యే అండతో రెచ్చిపోతున్న గూండాలు

## మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ




మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

**అనంతపురం, జూన్ 20 ప్రభాతవార్త బ్యూరో:** ధర్మవరం నియోజకవర్గంలో రోజురోజుకీ శాంతి భద్రతలకు పెద్ద ఎత్తున భంగం వాటిల్లుతోంది. ధర్మవరం ఎమ్మెల్యే అండదండలతో నియోజకవర్గ వ్యాప్తంగాఎక్కడో ఒక చోట ప్రతిరోజు దొమ్మిలు, దౌర్జన్యాలు, దాడులు, హత్యాయత్నాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నాయని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అండతో వైసీపీ గూండాలు రెచ్చిపోతున్నారని ఎమ్మెల్యేకు, అతను పెంచిపోషిస్తున్న గూండాలను ప్రజలు తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. పోలీసులు సైతం అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. నిన్నటి రోజున వైసీపీ గూండాల చేతిలో చిన్న రామయ్య అనే వ్యక్తి బలయ్యాడన్నారు. మృతి చెందిన చిన్న రామయ్య భౌతికకాయాన్ని అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం ఆయన సందర్శించి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ధర్మవరంలో ఆరాచక పాలన అంతమయ్యేందుకు సమయం దగ్గర పండిందని ఆయన ధ్వజమెత్తారు. బత్తలపల్లి ఎస్.ఐ వైసీపీ కండువా కప్పుకుని విధులు నిర్వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. నిరంతరం కొందరు పోలీసులు ఎమ్మెల్యే ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తగిన మూల్యం వారు చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.బత్తలపల్లి సంఘటనకు బాధ్యులైన వారిని, ఆ దాడికి ప్రోత్సహించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన సత్యసాయిజిల్లా ఎస్పీని కోరారు. బత్తలపల్లి వైసీపీ గూండాల దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న శివకృష్ణను పరామర్శించే వైద్యఖర్చుల కోసం 50వేల రూపాయల ఆర్థికసహాయాన్ని గోనుగుంట్ల బాధిత కుటుంబానికి అందజేశారు.

# విధుల్లో చేరిన హైదరాబాద్ కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ 15 రోజుల సెలవు ముగించుకుని మంగళవారం నాడు విధుల్లో చేరారు. విదేశీ పర్యటన నిమిత్తం ఆయన 15 రోజుల పాటు సెలవులో వెళ్లడం తెలిసిందే. కమిషనర్ సెలవులో వున్న సమయంలో శాంతి భద్రతల అదనపు కమిషనర్ విక్రం సింగ్ మాన్ ఇంఛార్జి కొత్వాల్‌గా వ్యవహరించారు. కాగా మంగళవారం ఉదయం కొత్వాల్ బాధ్యతలు తీసుకోవడంతో పాటు అధికారులతో రోజువారి సమావేశాలు నిర్వహించారు. కాగా కమిషనర్ ఆనంద్ సెలవుపై వెళ్లిన విషయాన్ని, ఆయన స్థానంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ ఇంఛార్జిగా నియమించిన విషయాన్ని పోలీసు శాఖ రహస్యంగా వుంచడం గమనార్హం.

# విశాఖలో కీచక స్వామీజీ లీలలు

## 15యేళ్ల బాలికపై లైంగిక దాడి

## గోలుసులతో బంధించి అత్యాచారం చేసినట్టు బట్టబయలు

## తప్పించుకొని విజయవాడ చేరుకొన్న బాధితురాలు

## విజయవాడ దిశా పీఎస్‌లో కేసు నమోదు

## ఎంవీపీ పీఎస్‌కు బదలీ, దర్యాప్తు



**విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త:** స్వామి జీ ముసుగులో కొదరు ఎన్నో ఆచారకాలకు పాల్పడుతున్నారు. అక్రమ దందాలు నడపడమే కాదు...మహిళల పట్ల అసభ్యంగా ప్రర్తిస్తున్నారు. మాయమాటలు చెప్పి ముసుగులో దింపడమో తమ మాట వినకపోతే బలవంతంగా లొంగదీసుకోవడమో చేస్తున్నారు. చివరికి కామంధులు మైనర్ బాలికల్ని కూడా విడిచిపెట్టడం లేదు తాజాగా విశాఖ నగరంలో ఈ తరహా ఘటనే వెలుగు చూసింది స్వామీజీ ముసుగులో లీలలు కొనసాగిస్తున్నట్టు గుట్టురట్టయింది వివరాల్లోకి వెళ్తే విశాఖ నగరంలో కీచక స్వామీజీ లీలలు వెలుగులోకి వచ్చాయి 15ఏళ్ల బాలికపై అత్యాచారం ఘటన వెలుగు చూసింది ఆశ్రమంలో బాలికపై కీచక స్వామి లైంగిక దాడికి పాల్పడినట్లు బాధితురాలు వాపోతుంది. వెంకోజీపాలెంలోని జ్ఞానానంద రామానంద ఆశ్రమంలో ఘటన చోటుచేసుకుంది 15ఏళ్ల బాలికపై పూర్ణానంద స్వామి గొలుసులతో బంధించి బాలికపై అత్యాచారం చేసిన వైదనం బట్టబయలైంది. అయితే బాలిక అతని చెంత నుంచి తప్పించుకుని విజయవాడకు చేరుకుంది. బాలకి తల్లిదండ్రులు చిన్నప్పడే చనిపోవడంతో పాప పెద్దమ్మ పాపను ఆశ్రమంలో చేర్పించింది. ఆ స్వామిజీపై కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు వాపోతున్నారు. ఈ ఘటనపై విజయవాడ దిశా పోలీసులు కేసు నమోదు చేసారు. తదుపరి దర్యాప్తు అనంతరం ఈ కేసును విశాఖలో ఎంవిపి పోలీసు స్టేషన్ కు బదిలీ చేశారు.

**బాలిక సాహసం..స్వామీజీ బండారం బట్టబయలు:** విశాఖలోని వెంకోజీపాలెంలో శ్రీ జ్ఞానానంద పేరుతో సంపూర్ణనంద స్వామిజీ ఒక ఆశ్రమం నడుపుతున్నాడు. ఈ ఆశ్రమంలో ఓ బాలిక పెరుగుతోంది. రాజమండ్రి దగ్గరలోని గండెపల్లికి చెందిన ఆ బాలిక చిన్నప్పడే తన తల్లిదండ్రుల్ని కోల్పోయింది. తనకు పన్నెండేళ్ల వయసు ఉన్నప్పడు ఆ ఆశ్రమంలో చేరింది. అప్పటి నుంచి అక్కడే ఉంటున్న ఆ బాలికపై కీచక స్వామి లైంగిక దాడి చేశాడు. తర్వాత ఎంతో సాహసంతో చాకచక్యంగా వ్యవహరించి ఆ ఆశ్రమం నుంచి బాలిక బయటడింది. వారి కంట పడకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఎక్కడికైనా పారిపోవాలనుకొని ఓ ట్రెయిన్ ఎక్కింది ఆ ట్రెయిన్లో కంకిపాడు కు చెందిన ఓ కుటుంబానికి ఆ యువతి దొరికింది. తనకు జరిగిన అన్యాయం గురించి వారికి వివరించింది. ఆ కుటుంబ సమాయంతో ఆ బాలిక విజయవాడ సీడబ్ల్యూసీకి చేరింది అంతకుముందే ఆ కుటుంబం కంకిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అక్కడి నుంచి ఆ బాలికని తీసుకెళ్లి విజ యవాడ సీడబ్ల్యూకి ఆ కుటుంబం అప్పగించింది సీడ బ్ల్యూకి ఆ కుటుంబం అప్పగించింది. సీడబ్ల్యూసీ ద్వారా ఆ బాలిక దిశ పోలీసుల్ని ఆశ్రయంచింది. ఆ బాలిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ అనంతరం విశాఖలోని ఎంవీపీ పీఎస్‌కు బదిలీ చేశారు.

# దొంగ కేసులు పెట్టడంలో సిఎం జగన్‌కి డాక్టరేట్ ఇవ్వాలి

## వైఎస్ కుటుంబం నవ్వుల పాలు అవుతుంటే బాధేస్తోంది: మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి

**అనంతపురం, జూన్ 20 ప్రభాతవార్త బ్యూరో :** దొంగ కేసులు పెట్టడంలో సీఎం వైఎస్ జగన్‌కి డాక్టరేట్ ఇవ్వాలని, వైఎస్ కుటుంబం నవ్వుల పాలు అవుతుంటే బాధేస్తోందని మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలో బిజెపి 9 ఏళ్ల పాలనపై బిజెపి మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నేత, మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డితోపాటు బిజెపి ఏపి రాష్ట్ర సహాయ ఇన్‌చార్జ్ సునీల్ డియోడర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ తీర్పుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం చేకూరుతుందని, ఈ విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంలు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ సీఎం, బిజెపి నేత కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ప్రధాని నరేంద్రమోదీకి సామాన్య ప్రజల కష్టాలు తెలుసు కాబట్టే దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలనను కొనసాగిస్తున్నారన్నారు. ప్రదాన మంత్రి నరేంద్రమోది 9ఏళ్ల పాలనలో దేశంతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని విధాలా సహకారాన్ని అందిస్తున్నారన్నారు. తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో సాగునీటి రంగానికి జీవనాడి అయిన పోలవరం నిర్మాణంవల్ల రాయలసీమకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించే రాష్ట్ర విభజనను వ్యతిరేకించానన్నారు. ప్రధానంగా క్రిష్ణ ట్రిబ్యూనల్ (బ్రిజేష్‌కుమార్) కమిటీ నిర్ణయం వల్ల మిగులు జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు నష్టం చేకూరే అవకాశం ఉన్నందు వల్ల సుప్రీం కోర్టులో తాను సీఎంగా ఉన్న సమయంలో పిటీషన్ వేసి ఆ తీర్పును నిలువరించ గలిగామన్నారు. ప్రస్తుతం సుప్రీం కోర్టులో స్టే కొనసాగుతోందని, ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీఎంలు ఈ తీర్పుపై దృష్టి కేంద్రీకరించి బ్రిజేష్‌కుమార్ తీర్పుపై పోరాడాలని లేదంటే రానున్న రోజుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తాగునీటి విషయంలో తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాల పునర్విభజన వల్ల అస్తవ్యస్థంగా జిల్లాలఏర్పాటు జరిగిందని ఆయన విమర్శించారు. కేంద్రంలో, రాష్ట్రంలో సుపరిపాలన కావాలంటే బిజెపి పాలన వల్లే సాధ్యమవుతుందని రాష్ట్రప్రజలు ఈ విషయంలో జాగ్రత్తగా వహించి రానున్న ఎన్నికల్లో బిజెపిని ఆదరించాలని సూచించారు. బిజెపి ఏపి రాష్ట్ర సహాయ ఇన్‌చార్జ్ సునీల్ డియోడర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధికోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంటే స్పెషల్ స్టేటస్ పేరిట బంగారు ఉంగరాన్ని కాదని ఇనుప ఉంగరాన్ని రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీ నేతలు కోరుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కుటుంబ పాలన, అవినీతి పాలన, కులతత్వ పార్టీల పాలన ప్రాంతీయ పార్టీలో ఉందని, ఇందుకు భిన్నంగా బిజెపి అభివృద్ధి పాలనను బిజెపి అందిస్తుందని, రానున్న రోజుల్లో బిజెపిని రాష్ట్ర ప్రజలుఆదరించాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కనంపల్లి చిరంజీవిరెడ్డి,జిల్లాఅధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులుతోపాటు పలువురు రాయలసీమ నేతలు పాల్గొన్నారు.






సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, హాజరైన బిజెపి నేతలు

# అమ్మవారికి ఆషాఢం సారె

## కనకదుర్గమ్మ సేవలో కేరళ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 20, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా మహారాజ మండపము 6వ అంతస్థులో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ మూర్తి శ్రీ కనకదుర్గమ్మకు సారె సమర్పించడానికి వివిధ ప్రాంతాలకు చెందిన బృందముల వారు రాగా ఆలయాధికారులు వారిని స్వాగతించి, ఉత్సవ మూర్తికి పూజలు నిర్వహించి, అందరికి ఆశీర్వచనాలు అందచేయడం జరిగింది.

**కనకదుర్గమ్మ సేవలో కేరళ రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయానికి మంగళవారం కేరళ రాష్ట్ర పశు సంవర్ధక మరియు డైరీ డవలప్‌మెంట్ శాఖ మంత్రి జె చెంచురాణి మరియు కేరళ రాష్ట్ర శాసన సభ్యులు రాగా వారికి ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి, అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ట్రస్ట్ సభ్యులు బచ్చు మాధవీకృష్ణ, ఏఈవో పి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**గురువారం ఆలయ హుండీలు లెక్కింపు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల దేవస్థానం మహామండపము 6వ అంతస్థులో 22న ఉదయం 8 గంటల నుండి హుండీల లెక్కింపు కార్యక్రమము నిర్వహించబడుతుందని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**నిత్యాన్నదాన పథక విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో నిత్యము నిర్వహించే నిరతాన్నదాన పథకమునకు హైదరాబాద్, కూకట్‌పల్లి, వెస్ట్రన్ హిల్స్‌కు చెందిన రాలి భానుమూర్తి కుటుంబ సభ్యులతో కలసి రూ.1,00,000/-లు విరాళమును ఆలయాధికారులకు అందచేశారు.

దాతలకు అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటము, ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.





అమ్మవారి ఆలయంలో కేరళ మంత్రులు మరియు ఎమ్మెల్యేలు, ఆలయ అధికారులకు అన్నదాన విరాళం అందిస్తున్న దాతలు

# లక్షలోపు రుణాలు మాఫీ ఉత్త మాటేనా?

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** ఎన్నికలలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామిని నిలబెట్టుకోవడం లేదని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. రెండు సార్లు ఓట్లు వేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర ఈ ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. దేశానికి రైతే పెద్ద దిక్కు అని, రైతు కష్టపడకుంటే అన్ని వ్యవస్థలు, రంగాలు ఆగిపోతాయన్నారు. అలాంటిరైతుల బాగోగులు చూడటం లేదన్నారు. 2014 మాదిరి ఎన్నికల్లో రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని, 2018 ఎన్నికలల్లోనూ అదే హామి ఇచ్చి రైతులను బురిడి కొట్టించారు. రెండోసారి అదికారంలోకి వచ్చి నాలుగేండ్లు దాటిని ఇప్పటి వరకు రుణామాఫీ చేయలేదన్నారు. విడుదల వారీగా 90వేలలోపు రుణామాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారు. కేవలం రూ.37వేలలోపు రుణాలు ఉన్న రైతులకు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నారు. 5.66 లక్షల మందికి మాత్రమే రుణామాఫీ చెప్పి మోసం చేశారు. కేవలం రూ.37వేలలోపు రుణాలు ఉన్న రైతులను మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నారు. సిఎం కెసిఆర్ తీరుతో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతునాన్రన్నారు. అది కెసిఆర్ దొర పుణ్యం అన్నారు. రైతు రుణమాఫీ కాకపోవడంతో రైతులు మనస్థాపం చెంది పురుగుల మందు తాగుతున్నా కెసిఆర్ ఇచ్చిన హామిని నెరవేర్చడం లేదన్నారు. చనిపోయిన రైతు కుటుంబాలను బ్యాంకర్లు వేదిస్తున్నా, కెసిఆర్‌కు దున్నపోతు మీద వానపడ్డట్లుగా ఉందన్నారు. లోన్లు ఇచ్చిన బ్యాంకులు, రైతులను డిఫాల్టర్లుగా ముద్రవేశారన్నారు. ఈ విషయంలో కెసిఆర్ సిగ్గుతో తలదించుకోవాలన్నారు. రుణమాఫీతో నిధులను పక్కదారి పట్టించిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. ఆనాడు మహానేత వైఎస్సార్ ఇచ్చిన హామి ప్రకారం యేడాదిలోనే రుణామాఫీ చేస్తే, కెసిఆర్ నాలుగేండ్లు దాటినా ఇచ్చిన హామి నిలబెట్టుకోలేదన్నారు. మాట ఇస్తే తలనరుక్కుంటానని చెప్పే కెసిఆర్ వేల సార్లు మాట తప్పారన్నారు. మాట మార్చారన్నారు. ఇకనైనా రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పి, రైతులకు రుణామాఫీ చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రైతులందరికి రూ.లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తమది కిసాన్ సర్కార్ అని దేశాలు తిరిగి దొంగ ప్రచారం చేసుకుంటున్న కెసిఆర్ ఇచ్చిన హామిని నిలబెట్లుకోవాలని, లేకపోతే రైతులంతా మీ సర్కారుపై తిరగబడి, మీ కారుకూతల సర్కారును బొందపెడతారన్నారు.

> వెంటనే రూ.21వేల కోట్లు విడుదల చేయండి
>
> 31 లక్షల మంది రైతులకు రుణాలను తక్షణమే మాఫీ చేయండి
>
> వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

# నేటి నుంచి తెలంగాణలో 15 కేంద్రాల్లో

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ మూల్యాంకనం ప్రారంభం

## జూలై రెండో వారంలో ఫలితాలు

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ముగియడంతో నేటి(బుధవారం) నుంచి మూల్యాంకనను ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. అందులో ఒకటి ఒకేషన్ విద్యార్థుల జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రం.

ఈ నెల 12 నుంచి 17 వరకు ఇంటర్మీడియట్ ప్రధాన పరీక్షలు జరగగా.. సోమవారం, మంగళవారంలో బ్రిడ్జి కోర్సు పరీక్షలు జరిగాయి. మూల్యాంకనాన్ని జులై మొదటి వారంలో పూర్తి చేయనున్నారు. జులై రెండో వారంలో ఫలితాలను వెల్లడించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించడం లేదు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 933 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

మొదటి సంవత్సరం పరీక్షలకు 2,70,583 మంది విద్యార్థులు.. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 1,41,742 మంది కలిపి మొత్తంగా 4,12, 325 మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు.

# హైదరాబాద్‌కు తరలివెళ్లనున్న ఎంపి ఎంవివి

## రాజకీయాలు, వ్యాపారలావాదేవీల వల్లే అసత్యఆరోపణలు

**విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త:** విశాఖపట్నం వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలే రౌడీషీటర్ హేమంత్ మరో ఐదుగురితో కలిసి ఎంపీ భార్య, కుమారుడు, ఆడిటర్‌ను కిడ్నాప్ చేయడం సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన జరిగిన తర్వాత ఎంపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. విశాఖపట్నాన్ని వదిలేసి హైదరాబాద్ వెళ్లిపోవాలని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉన్న వ్యాపారాలపై ఎక్కువ దృష్టి పెట్టనున్నారు. ఏపీలో రాజకీయాలు, వ్యాపారాలు ఒకేసారి చేయడం కష్టమైపోతోందని, రాజకీయాల్లో ఉండటం వల్ల ఎవరో ఒకరు ఏదో ఒకటి వ్యాఖ్యానిస్తుంటే బాధ కలుగుతోందని ఎంపీ అన్నారు. విశాఖలో ప్రజాసేవ కోసం రాజకీయాలు చేస్తానని, వ్యాపారం మాత్రం హైదరాబాద్‌లో చేయాలనే నిర్ణయానికి వచ్చినటు తెలిపారు. అధికార పార్టీలో ఉండటం వల్ల తనపై అసత్య ప్రచారాలు ఎక్కువగా వస్తున్నాయని, వైజాగ్ అభివృద్ధిలో ఎంవీవీ బిల్డర్స్ ముఖ్యపాత్ర పోషించిందని చెప్పారు. ఇక్కడి ప్రజలకు మంచి ప్లాట్లతో పాటు మంచి సరీ స్ కూడా అందించామనే తృప్తి ఉందన్నారు. డబ్బుల కోసం కిడ్నాప్ చేశారని, విశాఖ వదిలి వెళ్లనని, రాజకీయాలకు ముడిపెట్టి వ్యాపారాలను ఎత్తి చూపుతున్నా రన్నారు. ప్రశాంతంగా వ్యాపారం చేసుకునేందుకు హైదరాబాద్ వెళ్లాలను కుంటున్నట్టు చెప్పారు. తన కుటుంబ సభ్యులను కిడ్నాపర్లు చిత్రహింసలకు గురిచేశారని, వారి స్థానంలో తానుంటే చచ్చిపోవడం లేదంటే చంపడమో చేసేవాణ్ని అన్నారు. ఈ విషయమై ప్రత్యేకంగా సీఎంను కలిసే ఉద్దేశం లేదన్నారు. కిడ్నాపర్లకు శిక్ష పడేంతవరకు తాను ఏం చేయాలో అంతా చేస్తానన్నారు. గతంలో మధురవాడలోని సాయిప్రియ గార్డెన్స్ వద్ద ఎంపీ ఎంవీవీ చేపట్టిన ప్రాజెక్టు విషయంలో కూడా వివాదం తలెత్తిన సంగతి తెలిసిందే. ఎంపీపై కేంద్ర ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన నాన్ కేడర్ ఎస్పీ ఒకరు ఆరోపణలు చేశారు.



# పిల్లల జీవితాలకు బలమైన పునాది అంగన్‌వాడీ కేంద్రాలు

## బిజెపి నేత విక్రమ్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** పిల్లల జీవితాలకు బలమైన పునాది అంగన్‌వాడీ కేంద్రాల నుంచే ప్రారంభం అవుతుందని బిజెపి నేత విక్రమ్‌గౌడ్ అన్నారు. మంగళవారం గోషామహల్ నియోజకవర్గం పరిధిలో 53 అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు ఉచితంగా ప్రీ మెటీరియల్ పంపిణీ చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీ స్వాధీనం

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : లారీలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళవారం జంగారెడ్డిగూడెం సివిల్ సప్లయిస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మంకు చెందిన ఆత్మకూరు జగదీష్ రైస్ స్టాక్ ఓనర్స్ జంగారెడ్డిగూడెం మండల పరిసర ప్రాంతాల నుంచి సేకరించి కాకినాడ తరలిస్తుండగా వేగవరం వద్ద తనిఖీ చేసి పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల అధికారి రుద్రరాజు సత్యనారాయణ రాజు తెలిపారు. లారీలో 480 బస్తాలు 24వేలు కిలోలు ఉంటుందని, వీటి విలువ రూ. 4. 32లక్షలు, వాహనం విలువ మరో రూ. 9లక్షలు వెరసి మొత్తం రూ. 13. 32లక్షలుగా పేర్కొన్నారు. రైసు మిల్లు యజమాని జగదీష్, లారీ డ్రైవర్ కమ్, ఓనర్ షేక్ నాగూర్ మీరాపై 6ఏ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ దాడుల్లో సహాయ పౌర సరఫరాల అధికారి ప్రతాప్‌రెడ్డి, సివిల్ సప్లయిస్ డీటీ వైవి. లక్ష్మీకుమారి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# తానా అమెరికా ,గ్రేస్ ఫౌండేషన్‌చే ఉచిత మెడికల్ ,క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు






తణుకు, అత్తిలి –ప్రభాత వార్త:మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ , విద్యా గారపాటి సంయుక్త ఆధ్వర్యంలో ఇరగవరం గ్రామంలో తానా ఉత్తర అమెరికా మరియు గ్రేస్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచితంగా మెడికల్ , క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపును తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ తణుకు మాజీ మున్సిపల్ వైస్ చెర్మన్ డా. దొమ్మేటి వెంకట సుధాకర్ ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంప్ లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్ధారణ పరీక్షలు,వినికిడి పరీక్షలు,కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తానా అమెరికా, గ్రెస్ ఫౌండేషన్ వారి భాగస్వామ్యంలో తణుకు నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. అందులో భాగంగా ఇరగవరం గ్రామంలో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.దాదాపుగా 400 మందికి పైగా ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ, ఇరగవరం గ్రామ పార్టీ అధ్యక్షులు వేండ్ర జనార్ధన్, క్లస్టర్ ఇంచార్జ్ వేండ్ర నాగ రాజేశ్వరరావు, ఇరగవరం మండల సెక్రటరీ బొంతు శ్రీను, బూత్ కన్వీనర్ కడలి పైళ్లరావు, మండల తెలుగు యూవత ఉపాధ్యక్షులు తంగిరాల నాగవెంకట నరసింహమూర్తి, కునుకు సత్తిబాబు, చవాకుల సత్యనారాయణ, ఏలూరి వీర వెంకటేశ్వరరావు, ఈలింద్రపర్తి పద్మారావు, తానేటి సుబ్రహ్మణ్యం, పోలమూరు కొండయ్య, పేటిశెట్టి వేణుగోపాల్, తాతపూడి మారుతి రావు తదితరులు పాల్గొన్నారు.


# వేగవంతంగా భీమవరం పట్టణం అభివృద్ధి...

## - ఇప్పటికే 62 కోట్లతో పట్టణ అభివృద్ధి...
## - మరో ఏడు కోట్ల తో చేపట్టే పనులకు శ్రీకారం...
## - మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమీక్ష...



భీమవరం జూన్ 20 ప్రభాతవార్త : భీమవరం పట్టణాన్ని వేగవంతంగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గత నాలుగేళ్లుగా చూస్తే ఇప్పటివరకు భీమవరం పట్టణ అభివృద్ధికి రూ 62 కోట్ల నిధులను ఖర్చు చేయడం జరిగిందని, ప్రతి వార్డులోను సిసి రోడ్ల నిర్మాణంతోపాటు డ్రైనేజీ నిర్మాణాలు కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో పట్టణ అభివృద్ధి పై ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమీక్ష జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో మరో ఏడు కోట్ల 17 లక్షల నిధులతో చేపట్టే పనులకు త్వరలోనే శ్రీకారం చుడతామన్నారు. పట్టణ అభివృద్ధికి సంబంధించి ప్రతి వారం కూడా నివేదికలను అందించాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. చేపల మార్కెట్లో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదే మాదిరిగా ఏడవవార్డులోని లెప్రసికాలనీలో కూడా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆర్టీసీ డిపో వెనుక, రూపాంతరం దేవాలయం వద్ద మెయిన్ డ్రైన్ లను అభివృద్ధి చేయనున్నామని అన్నారు. అమృత పథకంలో ఇప్పటికే పూర్తయిన రెండు మంచినీటి రిజర్వాయర్లను త్వరలోనే ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న డిఇ, ఏఈ పోస్టులను వెంటనే భర్తీ చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ప్రస్తుతం సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది జగనన్న లేఔట్లకు సంబంధించి గృహ నిర్మాణాల వర్కులో ఉన్నందున వారి సేవలను మున్సిపాలిటీకి వినియోగించు కోలేకపోతున్నామని, అందుకే మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న డిఇ,ఏఈ పోస్టులను వెంటనే భర్తీ చేసే విధంగా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారితో మాట్లాడటం జరుగుతుందని అన్నారు. అదే మాదిరిగా విస్సాకోడేరు లే అవుట్ లో జగనన్న కాలనీలో లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేశారని, లేఔట్లోకి ఇంటి నిర్మాణ మెటీరియల్ తీసుకెళ్ళేందుకు వెంటనే రహదారిని నిర్మిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే భీమవరం పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ, ఎంఇ త్రినాధరావు, డిఇలు తోట నారాయణరావు, విజయ్, ఏఈలు శ్రీనివాస్, నవ్య, కృష్ణమూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.

# నాడు నేడు పనులలో న్యాయం లోపిస్తే క్షమించేది లేదు కలెక్టర్ ప్రశాంతి




పెనుమంట్ర, జూన్–21, ప్రభాతవార్త: నాడు నేడు పనులలో నాణ్యత లోపిస్తే క్షమించేది లేదని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి హెచ్చరించారు. మంగళవారం ఆమె మండల కేంద్రం పెనుమంట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండలంలోని ఆలమూరు శివారు కోమటి చెరువు మండల పరిషత్ పాఠశాలలో నాడు – నేడు పనులను జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చేసిన పనులను అన్ని పరిశీలించి ఇప్పటివరకు చేసిన ఖర్చులకు సంబంధించి బిల్లులను వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని కలెక్టరు సూచించారు. నాడు– నేడు పనులు అకౌంటు బులిటీతో అత్యంత భాద్యతతో చేపట్టాలని అన్నారు. పనులలో నాణ్యత లోపిస్తే క్షమించేది లేదని కలెక్టరు తెలిపారు. మిగిలిన పనులు శ్రద్ధ పెట్టి పూర్తి చేయించాలని కలెక్టరు సూచించారు. టాయిలెట్స్ ఇంకా పూర్తి కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టరు ఆదేశించారు. పాఠశాలలో అన్ని గదులు, పరిసరాలతో పాటు ఆట స్థలం అంతా పరిశుభ్రంగా ఉండాలని ఆమె అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడ వలసిన బాధ్యత ఉపాధ్యాయులదే నని ఆమె అన్నారు. వారంలో రెండు రోజులు పాఠశాలలు, కళాశాలలు విజిట్ చేసి క్వాలిటీ చెక్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదే శించామని కలెక్టరు అన్నారు. ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సెక్రటరీ వారంలో రెండు రోజులు విధిగా పాఠశాలల్లో తనిఖీకి వెళ్లాలని తనిఖీలో ఉన్నది ఉన్నట్లు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని అప్పుడే లోటు పాట్లు సరిచేయటకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టరు ఆదేశించారు.అంతేకాకుండా మండలంలో జగనన్న లే అవుట్లు ఇండ్ల నిర్మాణాలు ఏలా జరుగుతున్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం పథకం విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరంగా పెట్టాలన్నారు. పెనుమంట్రలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనాన్ని జిల్లా కలెక్టరు పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బెస్మెంటు పూడిక పనులు పూర్తి చేసి ఈ రోజు సాయంత్రానికి వాట్సాప్ పెట్టాలని ఆదేశించారు. పెనుమంట్ర మండల ప్రాథమిక పాటశాల మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. కోడి గుడ్డు సైజ్ ను స్వయంగా పరిశీలించి నిర్ణీత బరువు ఉన్నది లేనిది తూకం వేయించారు. పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా ఆమె అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు అర్థం అయ్యే రీతిలో విద్యాబుద్దులు నేర్పించాలని ఆమె అన్నారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకట రమణ,జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి శ్రీనివాస రావు, ఐ సి డి యస్ అధికారి బి.సుజాతా రాణి, తహాశీల్దారు డి. అశోక్ వర్మ యం పి డి వో వి. పూర్ణ బాబ్జీ, యంఇవో ఉంగరాల. నాగేశ్వర రావు, గృహా నిర్మాణ శాఖ సహాయ ఇంజనీరు ఏ కె మల్లేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లు, ఎడ్యుకే షన్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# సరిపల్లి సచివాలయం లో ముదునూరి తనిఖీలు







ప్రభాతవార్త నరసాపురం రూరల్ : మండలంలోని సరిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరు ప్రసాదరాజు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధి నిర్వహణలో బాధ్యత రాహిత్యంగా ఉన్నవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు ప్రజలకు సేవ చేసేందుకు వచ్చామని వారికి ఎలాంటి ఇబ్బంది రాకూడదు అన్నారు రైతులకు చెల్లించాల్సిన డబ్బు ఏ మేరకు విడుదల చేయండి ఇంకా ఎంత రావలసి ఉంది రైతుల వద్ద ఇంకా ధాన్యం మిగిలి ఉందా తదితర అంశాలను ఆయన మాట్లాడారు ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా ఎవరు పని చేసినా తగిన చర్యలు తీసుకునేందుకు ఉపేక్షించేది లేదన్నారు సచివాలయంలోని రికార్డులను ప్రతి ఒక్కటి ఆయన పరిశీలించారు విధులకు సక్రమంగా హాజరు కాకుండా రిజిస్టర్ లో సంతకం చేయని వీఆర్వో పై చర్యలు తీసుకోమని ఆదేశించారు అలాగే విధులను సరిగ్గా నిర్వహించని వాలంటీర్ల పై కూడా చర్యలు తీసుకోమన్నారు సచివాలయంలో విధులకు ఆటంకం రాకుండా వాలంటీర్లు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు.

# చదరంగం క్రీడాకారులకు అభయ ప్రోత్సాహం
# విజేతలకు ముదునూరి బహుమతులు



ప్రభాతవార్త..... నరసాపురం: మాస్టర్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో గత నెల 28వ తారీఖున జరిగిన ఆన్లైన్ ఆరవ నూలి సాయి అభయ చదరంగం పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రత్యేక బహుమతులు ఈరోజు స్థానిక ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు క్యాంప్ కార్యాలయంలో చిన్నారులకు బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా బి జి బి ఎస్ ఉమెన్స్ కాలేజీ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా తన కుమారుడి పేర్న 50 వేల నగదు బహుమతి నిర్వహిస్తున్నామని అన్నారు. స్పెషల్ ప్రైజెస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు బహుమతి మేమెంటోస్ ప్రశంస పత్రాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో మాస్టర్ చెస్ అకాడమీ సెక్రెటరీ ఎస్ ఎస్ చంద్రశేఖర్ జాయింట్ సెక్రెటరీ పాండురంగరావు తదితరులు పాల్గొన్నారు. ఈ ఆన్లైన్ పోటీల్లో 2000 మంది మంది క్రీడాకారులు 17 దేశాల నుండి పాల్గొన్నారు.

# బిసి విద్యార్థి దహనాన్ని ఖండించిన విడివాడ

తణుకు , అత్తిలి – ప్రభాత వార్త :తణుకు మండలం యర్రాయి చెరువు గ్రామంలో జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విడివాడ రామచంద్రరావు మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం రాజోలు గ్రామంలో వైసిపి అల్లరి మూకలు అమర్నాథ్ గౌడ్ అనే పదో తరగతి చదివే బీసీ బాలుడిని సజీవ దహనం చేయడం క్షమించరాన్ని నేరమని అన్నారు. బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇదేనా పెద్దపీట అన్నారు. దీనికి బాధ్యులైన వెంకటేశ్వర రెడ్డి ని కఠినంగా శిక్షించాలని విడివాడ రామచంద్రరావు పార్టీ తరపున డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తణుకు మండలం అధ్యక్షులు చిక్కాల వేణు యర్రయ్య చెరువు జనసేన పార్టీ నాయకులు పెచెట్టి నాగేశ్వరావు పాల శివకృష్ణ కేత శ్రీనివాస్ పాల నాగయ్య మరియు ఇరగవరం మండలం అధ్యక్షులు ఆకెట్ కాశి తణుకు టౌన్ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీ తామరపు నరసింహారావు జనసేన పార్టీ తణుకు మండలం ఉపాధ్యక్షురాలు తెలగరెడ్డి లక్ష్మి తణుకు పట్టణం యూత్ అధ్యక్షులు గర్రె తులసీరామ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూలు బస్సు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : ప్రైవేట్ విద్యా సంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా స్కూలు బస్సులను నడుపుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ డిమాండ్ చేసింది. మంగళవారం ఈ మేరకు వినతి పత్రాలను ఆర్డీవో డాక్టర్ ఝాన్సీరాణి, రవాణా శాఖ అధికారులకు అందజేశారు. తొలుత జంగారెడ్డిగూడెంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం బి. యశ్వంత్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి. సూర్యకిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 1400 నుంచి రెండు వేల వరకు అధిక స్కూలు బస్సు ఫీజులు వసూలు చేస్తున్నారని, 45 సీట్లు ఉన్న బస్సులో 50 నుంచి 60 మంది చిన్నారులను తరలిస్తున్నారని ఆరోపించారు. బస్సు ఎక్కి దిగే సమయంలో క్లీనర్ లేకపోవడంతో బ్యాగులతో పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్రేక్, కండీషన్‌లో లేని బస్సులను ఆర్డీవో విచారించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్కూలు బస్సు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు. డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# జన్మభూమి కమిటీల ద్వారా నిండా దోచుకున్నారు

## - చంద్రబాబు పాలనలో అవినీతి అడ్డా - విమర్శించిన ముదునూరి

నరసాపురం ప్రభాతవార్త : గత పాలకులు రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమలు పూర్తిగా అవినీతికి బంధుప్రీతికి దోపిడీకి పాల్పడ్డారని వారు చేసిన అనేక అవకతవకలు అప్పులు వల్ల రాష్ట్రం మునిగిపోయిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాదరాజు విమర్శించారు చంద్రబాబు హయాంలో ఆరోగ్యశ్రీ బకాయిలు 6800 కోట్లు మూడు గాయని జన్మభూమి కమిటీల ద్వారా పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడ్డారు అన్నారు వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏ సంక్షేమాన్నయితే చాటి చెప్పారో దానిని తూచా అమలు చేశామని ప్రజల ముందుకు గర్వంగా ధైర్యంగా ముందుకు వెళ్ళగలమన్నారు దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయలేని సంక్షేమాన్ని పార్టీ రహితంగా కులాలకు అతీతంగా ప్రతి పేదవాడికి న్యాయం జరగాలని తలంపుతో పూర్తి పారదర్శకతతో సంక్షేమాన్ని అమలు చేస్తున్నామన్నారు కేవలం రాజకీయ ఓట్ల కోసం చంద్రబాబు ఆయన వర్గీయులు ప్రజలను తప్పు ద్వారా పట్టించే ఆలోచన చేస్తున్నారన్నారు నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి తెచ్చి పనులు చేయించడం జరుగుతుందన్నారు.



# లక్కవరంలో జలాభిషేకం

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం రామాలయంలో వరుణుడు కరుణించాలని కోరుతూ స్వామివారికి 1108 బిందెలతో జలాభిషేకం నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు, గ్రామ రైతులు, మహిళలు పాల్గొన్నారు.



# బాల కార్మికులకోసం స్పెషల్ డ్రైవ్.

అత్తిలి – ప్రభాత వార్త :తణుకు రెండవ సర్కిల్ సహాయ కార్మిక అధికారులు బి లక్ష్మణ్ కుమార్ , ఎస్ దుర్గారావు బాల కార్మికుల తనిఖీలలో భాగంగా అత్తిలి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కార్మిక అధికారుల తో పాటు పోలీస్ శాఖ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకట్రావు , హెడ్ కానిస్టేబుల్ ఐ కృష్ణారావు , ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ నుంచి సూపర్వైజర్లు ఎం శ్రీదేవి, డి వి మాణిక్యాంబ , అసిస్టెంట్ సి డి పి ఓ ఎం ఆశా రోహిణి స్పెషల్ డ్రైవ్ నందు పాల్గొన్నారు. ఈ తనిఖీల్లో అత్తిలి గ్రామం నందు ఇద్దరు బాల కార్మికులను కనుగొని వారిని పనిలో పెట్టుకుని పనిచేయించుకుంటున్న



యజమానులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తణుకు డ్రగ్ ఇన్ స్పెక్టర్ అబిద్ ఆలీ ఆలీ బదిలీ

తణుకు, అత్తిలి –ప్రభాత వార్త: తణుకు డ్రగ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న అబిద్ ఆలీ షేక్ భీమవరం జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న మల్లికార్జునరావును తణుకు బదిలీ చేశారు. ఈ మేరకు ఔషధ నియంత్రణ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రగ్ మాఫియాను ఛేదించిన అబిద్ ఆలీ షేక్ పనితీరును ఉన్నతాధికారులు ప్రశంసించారు. ఔషధ నియంత్రణ శాఖ ఉన్నతాధికారులు సైతం శాఖలోని పనితీరు ఆధారంగా భీమవరం జిల్లా కేంద్రానికి ఆలీను బదిలీ చేయడం విశేషం.

## ఐ సెట్ లో ఎస్కేఎస్డీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

.తణుకు , అత్తిలి – ప్రభాత వార్త ఏ పి .ఐ సెట్ లో ఎస్కేఎస్డీ కళాశాలకు చెందిన 15 మంది విద్యార్థులు 5 వేలలోపు ర్యాంకులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కరుటూరి రామకృష్ణ తెలిపారు .ఆర్ .గాయత్రీ సాత్విక 432 ర్యాంకు డివిఎన్ పీఎల్ శ్రీజ 957 ర్యాంకు సాధించినట్లు తెలిపారు .మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెన్స్ చిట్టూరి సత్య ఉషారాణి వైస్ ప్రిన్సిపాల్ యూ .లక్ష్మీ సుందరి బాయ్ తదితరులు అభినందించారు .

## వర్షంతో ఆగిరిపల్లి ప్రాంత వాసులు ఊరట.

ఆగిరిపల్లి జూన్ 20 ప్రభాతవార్త :గత నెల రోజులుగా ప్రచండ భానుని ప్రతాపం చూసి తట్టుకోలేని ప్రజలు మంగళవారం కురిసిన వర్షంతో కొంత ఊరట చెందారు. జూన్ .మొదటి వారంలోనే ప్రారంభం కావలసిన తొలకరి నైరుతి రుతుపవనాలు ఆలస్యంతో వర్షాలు లేక రైతులు చెకో ర పక్షులు లాగా ఎదురు చూశారు. మామిడి సీజన్లో అకాల వర్షం పడి మామిడి రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఇప్పటినుంచి అయినా వర్షాలు సకాలంలో పడి వరి పంట దిగుబడి పెరగాలని పలువురు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## చింతలపూడి పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న రైతు బజార్లు సందర్శించిన ఆదర్శ రాజేంద్రన్

చింతలపూడి ప్రభాతవార్త 20..... జూన్ చింతలపూడి నగర పంచాయతీ స్పెషలాఫీసర్ నూజివీడు సబ్ కలెక్టర్ ఆయన ఆదర్శ రాజేంద్రన్ జనరల్ విజిట్ లో భాగంగా చింతలపూడి లో బుధవారంవిజిట్ చేయడం జరిగింది. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న రైతు బజార్ సందర్శించారు. రైతు బజార్లో నిరుపయోగంగా ఉన్న షాపులు విషయమై కమిషనర్ను అడిగి తెలుసుకున్నారు. రైతు బజార్లో రైతులు కాకుండా ఒక్క వ్యాపారి మాత్రమే ఉండటాన్ని గమనించారు. తదుపరి పట్టణ శానిటేషన్ పరిశీలన చేశారు అనంతరం ట్రావెలర్ బంగ్లా లో ఆయనను కలవటానికి వచ్చిన వైసీపీ నాయకులతో మాట్లాడారు. త్వరితగతిని సెంట్రల్ లైటింగ్, పార్క్ & వాకింగ్ ట్రాక్, పాత బస్టాండ్ లో



ప్రయాణికుల ప్రాంగణము, వాష్రూమ్స్ త్వరితగతిని పూర్తి చేస్తామని తెలియజేశారు. సబ్ కలెక్టర్ ను కలిసిన వారిలో వైసిపి నగర అధ్యక్షుడు కొప్పుల నాగు, మిరియాల దిలీప్, నిమ్మగడ్డ దుర్గారావు, ఆత్కూరు సుబ్బారావు, బొల్లేపల్లి ప్రసాద్ రాజు మొదలగువారు ఉన్నారు

# లయన్స్ క్లబ్ రాజేష్ కు సత్కారం

భీమవరం జూన్ 20 ప్రభాతవార్త : లయన్స్ ఇంటర్నేషల్ డిస్టిక్ టాప్ స్టార్ క్లబ్ అవార్డు అందుకున్న క్లబ్ అధ్యక్షులు నందమూరి రాజేష్ ను స్వచ్ఛంద సంస్థల అధ్వర్యంలో సత్కరించారు. యూత్ హాస్టల్స్ జిల్లా కార్యదర్శి మట్లపూడి సత్యనారయణ, శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన వ్యక్తి రాజేష్ అని, తండ్రి స్వర్గీయ తాతాజీ అదర్శలతో సమాజంలో సేవలందిస్తున్నారని, లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఉచిత మెడికల్ క్యాంప్స్, పేద విద్యార్థులకు చేయుత లాంటి సేవా కార్యక్రమాలు చేసి రాజేష్ కు లయన్స్ ఇంటర్నేషల్ డిస్టిక్ టాప్ స్టార్ క్లబ్ అవార్డు అందుకోవడం విశేషమని అన్నారు. కళారంగల ప్రతినిధులు జవ్వాధి శ్రీనివాస్, చుక్కనశ్రీ, భట్టిప్రోలు శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ కార్యదర్శి నరహరిశెట్టి కృష్ణలు రాజేష్ సేవలను కొనియాడారు. రాజేష్ మాట్లాడుతూ ఈనెల 18న



జరిగిన యాన్యువల్ అవార్డు ప్రదానోత్సవంలో ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. అనంతరం రాజేష్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గంటా సుందర కుమార్, యూత్ హాస్టల్స్ డైరెక్టర్ పాండు రంగారావు, సంస్కార్ స్కూల్ ప్రిన్సిపల్ అడపా సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## యోగ ఆరోగ్యానికి ఆయుధం .. ఆర్డీవో దాసి రాజు

# యోగ అవశ్యకత అవగాహనా, ర్యాలీ

భీమవరం జూన్ 20 ప్రభాతవార్త : యోగ ఆరోగ్యానికి ఆయుధమని, చిన్న పెద్ద కాకుండా అందరూ యోగ చేయడం వల్ల శారీరక మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని ఆర్డీవో దాసి రాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో యోగ దినోత్సవ వేడుకలలో భాగంగా ఎస్ సిహెచ్ బీఈఎం హైస్కూల్ విద్యార్థులతో యోగ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో దాసి రాజు మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగ ఒక భాగంగా ముందుకు సాగాలని, ప్రాచీనకాలంలో యోగ వల్లే 100 ఏళ్లు జివించరని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ఉద్యోగులు కూడా యోగ చేయాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు యోగపై అవగాహన కల్పించాలని



అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, పియిటిలు జిపిసి శేఖర్ రాజు, పి రామబద్రి రాజు ఉపాధ్యాయులు విద్యార్థులకు పాల్గొన్నారు..

# త్రాగునీటి సమస్య పరిష్కారం కోరుతూ తాసిల్దార్ అనిత కుమార్ కి వినతిపత్రం

మొగల్తూరు జూన్ 20 ప్రభాతవార్త :మొగల్తూరు : తమకు త్రాగేందుకు నీరు అందించాలని కోరుతూ శేరేపాలెం పంచాయతీ పరిధి గాంధీనగర్ వాసులు సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. గత మూడు నెలలుగా అధికారులు ప్రజాప్రతినిధులు చుట్టూ తిరుగుతున్న తమ దాహార్తిని తీర్చేందుకు ఎవరు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ దాహం తీర్చుకునేందుకు త్రాగునీరు కొనుగోలు చేసుకుని చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. సుమారు నాలుగు కిలోమీటర్లు వెళ్లి మొగల్తూరు లోని త్రాగునీరు తీసుకుని రావాల్సి వస్తుందన్నారు. అనంతరం స్పందనలో తాసిల్దార్ జి అనిత కుమారికి వినతిపత్రం అందించారు. ఆయా కార్యక్రమాల్లో విల్లూరు జ్యోతి ,లీల,



మణమ్మ, ఉండమట్ల మెరిసి, విల్లూరు సుధారాణి, శిరోమణి, ఉండమట్ల చిన్నబాబు, నల్లి రాజు ,విల్లూరి చిరంజీవి, సుగుణ రావు, ప్రసాద్ ప్రసాద్ బాబు గ్రామప్రజలు తదితరులున్నారు.

## బీసీ సేన పగో జిల్లా అధ్యక్షునిగా కముజు నాగ వెంకటప్రసాద్

భీమవరం జూన్ 20. ప్రభాతవార్త భీమవరం మండలం 7 వార్డు కుముజువారిపాలెంలో బీసీ సేన జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సేన అధ్యక్షులు సొంటి నాగరాజు పశ్చిమగోదావరి జిల్లా బీసీ సేన నూతన అధ్యక్షునిగా కముజు నాగ వెంకట ప్రసాదు కు నియామక పత్రాన్ని అందజేశారు.పశ్చిమగోదావరి జిల్లా బీసీ సేన కోఆర్డినేటర్ గా ఏలూరి రంగబాబునునియమించారు.ఈ సందర్భంగా కముజు నాగ వెంకటప్రసాద్ మాట్లాడుతూ బీసీలకు ఏ ప్రభుత్వం లోను న్యాయం జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను ఐక్యం చేసి వారి హక్కుల సాధన కోసం పోరాటం చేస్తానన్నారు.ఈ సమావేశంలో బీసీ నాయకులు ఆషిక్ పాశం,కొమ్మన బోయిన రమేష్, కొముజు సూరిబాబు, హరి తదితరులు పాల్గొన్నారు



# భీమడోలు మండలంలో మజ్జిగ పంపిణీ




భీమడోలు (నిడమర్రు), జూన్ 20, ప్రభాతవార్త : భీమడోలు మండలంలోని గుండుగొలను, ఆగడాల లంక, చెట్టున్నపాడు, లక్ష్మీపురం, కళింగపేట గ్రామాల్లోని పాదచారులు, ప్రయాణీకులు, ఉపాధి హామీ కూలీలకు మంగళవారం మొబైల్ వ్యాన్ ద్వారా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ ఫౌండేషన్ చైర్మన్ పత్సమట్ల ధర్మరాజును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అద్దంకి శ్రీను, అనిల్, నాగరాజు, జానుబాబు, చింతయ్య, కుటుంబరావు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఏపీ లా సెట్లో నాల్గవ ర్యాంకు సాధించిన సత్యనారాయణ



ఉంగుటూరు (నిడమర్రు), జూన్ 20, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ లా సెట్లో ఉంగుటూరకు చెందిన అంబటి సత్యనారాయణ నాల్గవ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా అతనిని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీరాణి శాలువా కప్పి, సత్కరించారు. అనంతరం ఆమెమాట్లాఉడతూ నూజివీడు ట్రిపుల్ ఐటీలో మెటలర్జీ విభాగంలో బీటెక్ పూర్తి చేసిన సత్యనారాయణ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూ లా సెట్కు సన్నద్ధమై, నాల్గవ ర్యాంకు సాధించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు అడపా శోభారాణి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నగరపాటి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు కాకిలేటి వెంకటేశ్వరరావు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నూకల రోహిత్నాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లాలమ్మ ఆలయంలో వారాహి నవరాత్రులు ప్రారంభం



ఉంగుటూరు (నిడమర్రు), జూన్ 20, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉంగుటూరు చల్లాలమ్మ వారి ఆలయ ప్రాంగనంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న వారాహి నవరాత్రులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, జనసైనికులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సీపీఎం ధర్నా



నిడమర్రు, జూన్ 20, ప్రభాతవార్త : పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నిడమర్రు మండలం బువ్వనపల్లి క్యాంపు కార్యాలయం వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, 200 యూనిట్ల సబ్సిడీ విద్యుత్ను అమలు చేయాలని, లో, హై వోల్టేజీలను నిలువరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ మీటర్ల విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, ట్రూఅప్ ఇంధనం ఛార్జీలు పేరుతో అదనంగా వసూలు చేస్తున్న విద్యుత్ ఛార్జీలను తగ్గించాలన్నారు. నాణ్యమైన విద్యుత్ను సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిలి నాని, కోనా శ్రీనివాసరావుఆ, గవర సత్యనారాయణ, ఏసురెడ్డి, అలుమోలు చంటి, బాపిరాజు, వెలగలేటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మొగల్తూరు లో చిరంజీవి అభిమానులు భారీ సంబరాలు

మొగల్తూరు జూన్ 20 ప్రభాతవార్త : మండలంలోని మెగా స్టార్ చిరంజీవి తనయుడు రామచరణ్ ఉపాసనా దంపతులకు మంగళవారం ఉదయం సుమారు ఆరు గంటల ముప్పై నిముషాల సమయం లో ఉపాసన బిడ్డకు జన్మనిచ్చింది అభిమానులు వివిధ రాష్ట్రాలోనే కాకుండా వివిధ జిల్లాల, మండలలో భారీగా సంబరాలు జరుపుకున్నారు చిరంజీవి సొంత గ్రామమైన మొగల్తూరు లో చిరంజీవి చిన్న నా టీ స్నేహితుడు అయిన పువ్వాడ రాజా, చిరంజీవి అభిమానులు కలిసి ఆంజనేయస్వామి ఆలయం లో పూజలు నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టి అభిమానం చాటుకున్నారు ఈ కార్యక్రమంలో కొపల్లి శ్రీనివాస్, దూసనపూడి కోటి, లక్కు బాబి, ముక్కు గిరి సంకు తిలక్, గన్నాబత్తుల రామ్ కుమార్, దాసరి క్రిష్ణజి, తదితరులు చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు

# పవన్ కల్యాణ్, లోకేష్ పొలిటికల్ కమెడియన్స్

అత్తిలి –ప్రభాత వార్త :పవన్ కళ్యాణ్ వారాహి, లోకేష్ యువగళం పేరుతో యాత్రలు చేస్తూ అర్థంలేని మాటలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఒకరిని మించి ఒకరు పోటీపడుతూ ప్రజలకు విపరీతమైన కామెడీని అందిస్తున్నారని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు అన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రజలు పవన్ కళ్యాణ్, లోకేష్ లను అత్యంత దారుణంగా తిరస్కరించి ఓడించిన ఇద్దరిలోనూ ఎటువంటి మార్పు రాలేదని, ప్రజలు తమ నుండి ఏ విధమైన పరివర్తన కోరుకుంటున్నారో కూడా తెలుసుకోలేని అజ్ఞానులని విమర్శించారు.పవన్ కళ్యాణ్ తనను విపరీతంగా అభిమానించే యువ అభిమానులను రెచ్చగొట్టి తద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారుని, అందులో భాగంగానే తనకు ప్రాణహాని ఉందని, చంపేస్తామని బెదిరిస్తున్నారని అర్థం లేని వ్యాఖ్యలు చేస్తూ అభిమానులను ఆందోళనకు గురిచేసి వారి జీవతాలను నాశనం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారుని అన్నారు. నిజంగా పవన్ కళ్యాణ్ కు బాధ్యత, చిత్తశుద్ధి ఉంటే అంటువంటి బెదిరింపులు వాస్తవమైతే ముందుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి తప్ప ఇలాంటి ఊకదంపుడు ఉపన్యాసాలు, విషప్రచారాలు చేయడం బాధ్యతారాహిత్యం అని అన్నారు. చంద్రబాబుకు ఊడిగం చేయడమే ఎజెండాగా పవన్ కళ్యాణ్ తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తున్న విషయాన్ని ప్రజలు పసిగట్టే రెండు చోట్ల దారుణంగా ఓడించారని,చివరకు నోటాకి వేస్తున్న ఓట్లైనా నాకు వెయ్యండి అని అడుక్కునే స్థితికి పవన్ కళ్యాణ్ దిగజారిపోయారని, అసలు నోటా అంటే ఏమిటో, నోటాకి ఓటు ఎందుకు వేస్తారో కూడా పవన్ తెలుసుకోకపోవడం శోచనీయమన్నారు.ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ చంద్రబాబు బానిసత్వం నుండి బయటకు వచ్చి బాధ్యతతో కూడిన రాజకీయాలు చేయాలని, అంతేగాని చంద్రబాబు లోకేష్ రాజకీయ భవితవ్యం కోసం ప్రాకులాడితే మరోసారి ప్రజలు చేతిలో భంగపాటు తప్పదని హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన హీల్ విద్యార్థులు



ఆగిరిపల్లి జూన్ 20 ప్రభాతవార్త : ఆగిరిపల్లి మండలం తోటపల్లి హీల్ పారడైజు కు చెందిన హేమ సాయి కోమలి కావ్య పదవ తరగతి వారు పవిత్ర 9వ తరగతి బాలికలు రాష్ట్ర స్థాయిలో జరిగే ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బి సాయిబాబు తెలిపారు. ఇటీవల నూజివీడు ధర్మ అప్పారావు కళాశాలలో జరిగిన ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి బాలబాలికల బాస్కెట్ బాల్ పోటీలలో వీరికి ఎంపిక జరిగిందని తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఎంపికైన బాలికలను హీల్ కార్యదర్శి తాతనేని లక్ష్మి ఫెసిలిటీస్ డైరెక్టర్ టి భాస్కర్ సీఈవో అజయ్ కుమార్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనర్ నాగరాజు తదితరులు బాలికలను అభినందించారు.

## ఊర చెరువులో మురుగునీరు పారడానికి డ్రెయిన్ నిర్మాణం

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం పరిధిలోని ఊర చెరువు ప్రాంతంలో మురుగునీరు పోవడానికి నిర్మిస్తున్న డ్రెయిన్ నిర్మాణాన్ని మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి, కమిషనర్ పి.భవానీప్రసాద్లు పరిశీలించారు. చెరువులో దశాబ్దాల నుంచి మురికి నీరు పోవడానికి సరైన మార్గం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్బాబు ఎం.పీ ల్యాండ్స్ నుంచి రూ. 30లక్షలు విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పట్టణంలో డ్రెయినేజీ సమస్యలుండవని, సీసీ రోడ్లు నిర్మాణం కూడా చేస్తామని, ముఖ్యమంత్రి జగన్ సారథ్యంలో పట్టణాల్లో మౌలిక సౌకర్యాలు సమకూరుతాయన్నారు. రెండో వార్డులోని కళింగ



కల్వర్టుకు రూ. 9లక్షలు, ఉప్పలమెట్ట డ్రెయినేజీ రూ. 7లక్షల పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు. చైర్పర్సన్ వెంట మున్సిపల్ కౌన్సిలర్లు చిటికెల అచ్యుతరామయ్య, దొంతు మాధవరాజు, సంకు సురేష్, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ

ఆగిరిపల్లి జూన్ 20 ప్రభాతవార్త : ఆగిరిపల్లి మండలం తోటపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈ సంవత్సరమునకు గ్రామ ప్రముఖులు మండల శివరామకృష్ణ ప్రసాద్ దంపతులు నోటు పుస్తకములు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు నూతనంగా మంజూరైన స్కూల్ అసిస్టెంట్ పోస్టు వివరాలు తెలుసుకొవాలన్నరు. పాఠశాలలో విద్యార్థులు పెరిగేలా ఉపాధ్యాయుల కృషి చేయాలి అన్నారు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని తమ పిల్లలను పాఠశాలకు పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ, పట్టుదలతో కష్టపడాలి

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : నేటి పోటీ ప్రపంచంలో విజేతలుగా నిలవాలంటే క్రమశిక్షణ, పట్టుదలతో కష్టపడాలని లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ పంతగాని వెంకన్న అన్నారు. నీట్లో 115వ ర్యాంకు సాధించిన జంగారెడ్డిగూడెంకు చెందిన ఘంటా హేమ వైష్ణవిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు బవిరిశెట్టి మురళీ, నంబూరు రామచంద్రరాజు, కొండపల్లి పండు, నాయకులు అట్లూరి సురేష్, మద్దిపాటి నాగేశ్వరరావు, ఉక్కుర్తి సీతారాం, దాసరి శేషకుమార్, రాజాన పండు, నంగులూరి జగత్కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# లయన్స్ క్లబ్ కార్యవర్గ ఎన్నిక

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం జంగారెడ్డిగూడెం లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో జరిగింది. అధ్యక్షుడిగా కన్నం హనుమంతరావు, కార్యదర్శిగా కొండపల్లి పండు, కోశాధికారిగా కాకర్ల వీరభద్రరావు, అడ్మినిస్ట్రేటర్గా పంతగాని వెంకన్నలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆపన్నులకు అభయహస్తం అందించేందుకు లయన్స్ సేవా తత్పరులు ఎల్లవేళలా ముందంజలో ఉంటారన్నారు. సమాజానికి అవసరమైన సేవా కార్యక్రమాలను నూతన కార్యవర్గం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పంతగాని వెంకన్న, డీసీలు మద్దిపాటి నాగేశ్వరరావు, అట్లూరి సురేష్, ఉక్కుర్తి




సీతారాములు, బవిరిశెట్టి మురళీ, కార్యదర్శి నంబూరి రామచంద్రరాజు, కోశాధికారి కొండపల్లి పండు, నాయకులు దాసరి శేషకుమార్, నంగులూరి జగత్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మద్ది ఆలయానికి పోటెత్తిన భక్తులు



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు జిల్లా నలుమూలల నుంచి విచ్చేసి దర్శించుకున్నారు. పలువురు భక్తులు 108 ప్రదక్షిణలు చేసి, మొక్కుబడులను తీర్చుకున్నారు. కాగా, స్వామివారి నిత్యాన్నదాన పథకానికి టి.నర్సాపురం మండలం వల్లంపట్ల గ్రామానికి చెందినబొర్రా వెంకటేశ్వరరావు రూ. 50,116లు విరాళాన్ని అందజేశారు.అనంతరం దాతను స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించారు. మధ్యాహ్నం 1 గంట వరకు స్వామివారి దేవస్థానానికి వివిధ సేవల రూపేణా ఒక లక్షా 89వేల 266 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్తలు మల్నీడి మోహన్కృష్ణ (బాబి), పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు పర్యవేక్షించారని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కీసరి సరిత విజయభాస్కర్రెడ్డి, ఆలయ ఈవో కొండలరావు తెలిపారు.

# ధోనీ లెజెండ్‌గా ఎలా మారాడంటే!

## ఆసక్తికర ఘటనను పంచుకున్న మాజీ క్రికెటర్



**న్యూఢిల్లీ:** ఎంఎస్ ధోనీ క్రికెట్‌లో ఈ పేరే ఓ సంచలనం. టీమిండియాకు రెండోసారి వన్డే ప్రపంచకప్ అందించినా ఐపిఎల్‌లో తన జట్టును అయిదో సారి విజేతగా నిలబెట్టినా ఆ క్రెడిటంతా మహేంద్రుడికే దక్కుతుంది. ఇలా తనదైన వ్యూహాలతో ముందుకు సాగుతూ ఎంతో మంది యువ ఆటగాళ్లకు స్ఫూర్తిగా నిలుస్తాడు ఈ దిగ్గజం. అతడి గొప్పతనం గురించి తెలిపే ఎన్నో ఘటనలు ఉన్నాయి. వాటిలో ఓ ఆసక్తికరమైన విషయాన్ని మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా పంచుకున్నాడు. తన ఆలోచనా విధానంతో ధోని ఓ లెజెండ్‌గా ఎలా మారాడో వివరించాడు. 2004లో టీమిండియా జింబాబ్వే, కెన్యా పర్యటనలో ఉంది. ఆ సమయంలో ధోనీ కంటే దినేశ్ కార్తీక్‌కు జట్టులో ఎక్కువ ప్రాధాన్యం ఉండేది. మహీ రిజర్వ్ కీపర్‌గా ఉండగా డికె తుది జట్టులో ఉన్నాడు. ఓ సమయంలో నెట్స్‌లో డికెకు ధోనీ బౌలింగ్ చేయడం చూశా. వెంటనే ధోనీ వద్దకు వెళ్లి ఎందుకు అతడికి బౌలింగ్ చేస్తున్నావు? అతడు నీకు పోటీ కదా. అతడు బాగా ఆడితే నీకు అవకాశాలు రావు కదా. నువ్వు బ్యాటింగ్ లేదా కీపింగ్ ప్రాక్టీస్ చేయాలి. ఎందుకు బౌలింగ్ చేస్తున్నావు? అని ప్రశ్నించాను. వెంటనే దానికి ధోనీ నన్ను ఆపొద్దు, నేను బౌలింగ్ చేయాలి. నువ్వు బ్యాటింగ్ చేస్తానంటే నీకూ బౌలింగ్ చేస్తా అని బదులిచ్చాడు అని చోప్రా ట్విటర్ వీడియోలో ఆనాటి ఘటనను గుర్తు చేసుకున్నాడు. ఆ తర్వాత ధోనీ ఆలోచనా విధానం ఇన్ని సంవత్సరాలుగా అతడిని ఓ విజయవంతమైన క్రికెటర్‌గా ఎలా మార్చిందో నాకర్థమైంది. అతడు ప్రపంచంలోనే గొప్ప క్రికెటర్‌గా ఎలా మారాడో తెలిసింది అని చోప్రా అన్నాడు. అప్పుడు ధోనీ చెప్పిన సమాధానంలోని అర్థం నాకు తెలిసింది. కావాలనుకున్నదాన్ని అతడు ఎలా సాధించగలిగాడో నాకర్థమైంది. ధోనీ , దినేశ్ కార్తిక్‌ను కానీ మరే ఇతర ఆటగాడిని కానీ పోటీగా అనుకోలేదు. అతడితోనే అతడు పోటీ పడ్డాడు.

అందుకే అంటుంటారు నీకు నువ్వే పోటీ. ఎప్పుడూ బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తుండాలి అని అంటూ ఆనాటి ఘటనను వివరించాడు. ధోనీ తన గేమ్‌లో మాస్టర్. తన గొప్పతనాన్ని తిరిగి ఆవిష్కరించుకుంటూనే ఉంటాడు. అతడికి ఎవరైనా పోటీ ఉన్నారంటే అది అతడు మాత్రమే అంటూ మహేంద్రుడి గురించి ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. ఇక ఇటీవల ముగిసిన ఐపిఎల్‌లో తిరిగి చెన్నై జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు ధోనీ. అయిదోసారి ధోనీ సేన విజేతగా గెలిచి అత్యధిక సార్లు టైటిళ్లు గెలిచిన ముంబయి రికార్డును సమం చేసిన విషయం తెలిసిందే. విజేతగా గెలిచి అత్యధిక సార్లు టైటిళ్లు గెలిచిన ముంబయి రికార్డును సమం చేసిన విషయం తెలిసిందే.

# ఐపిఎల్ 2023 : సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి శుభ్‌మన్ గిల్!

**హైదరాబాద్:** టీమిండియా యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్ సంచనల నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఐపిఎల్‌లో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గుజరాత్ టైటాన్స్‌కు గుడ్‌బై చెప్పే యోచనలో గిల్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఐపిఎల్ 2024లో శుభ్‌మన్ గిల్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. ఆరెంజ్ ఆర్మీలో ఆటగాడిగానే కాకుండా కెప్టెన్‌గా జట్టును నడిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆరెంజ్ ఆర్మీలో ఆటగాడిగానే కాకుండా కెప్టెన్‌గా జట్టును నడిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ శుభ్‌మన్‌గిల్‌కు కెప్టెన్సీ ఆఫర్ ఇచ్చినట్లు ఆ జట్టు వర్గాలు పేర్కొన్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో పాటు పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ కూడా గిల్‌కు కెప్టెన్సీ ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు శుభ్‌మన్‌గిల్ అంగీకరిస్తే ట్రేడింగ్ ద్వారా గుజరాత్ టైటాన్స్ నుంచి అతన్ని తెచ్చుకునేందుకు ఈ రెండు ఫ్రాంచైజీలు సిద్ధంగా ఉన్నాయని, అతని కోసం డబ్బులతో పాటు ఇతర ఆటగాళ్లను కూడా వదుకునేందుకు ఈ రెండు జట్లు రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు శుభమన్‌గిల్ కూడా దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే ఆలోచనలో ఉన్నాడని ప్రచారం జరుగుతోంది. సూపర్‌ఫామ్‌లో ఉన్నప్పుడే అవకాశాలను అందిపుచ్చువాలని, ఐపిఎల్ ఫ్రాంచైజీకి సారథ్యం వహించడం ద్వారా టీమిండియా కెప్టెన్‌గా ఎదగవచ్చని గిల్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.



ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ కెరీర్ చివరి దశలో ఉండటం, 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత అతన్ని సారథ్య బాధ్యతల నుంచి తప్పించే అవకాశాలు ఉండటంతో గిల్ తన ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. హార్దిక పాండ్యా పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా కొనసాగినా సుదీర్ఘ ఫార్మాట్‌లో తాను సారథ్య బాధ్యతలు అందుకోవచ్చనే యోచనలో గిల్ ఉన్నట్లు సమాచారం. ఒకవేళ హార్దిక్ కెప్టెన్‌గా కొనసాగినా అతని డిప్యూటీగానైనా తనకు అవకాశం లభిస్తుందని ఈ క్రమంలోనే ఐపిఎల్‌లో వీలైనంత త్వరగా కెప్టెన్ కావాలనే ఉద్దేశంతో గిల్ ఉన్నట్లు తెలుస్తోంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో శుభ్‌మన్ గిల్ అసాధారణ ప్రదర్శన కనబరిచిన విషయం తెలిసిందే. 17 మ్యాచ్‌లలో మూడు సెంచరీలు, 4 హాఫ్ సెంచరీలతో 890 పరుగులు చేసిన గిల్ ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు.

# పంత్‌లేకపోవడం తీరని లోటే

## కానీ భరత్‌ను బలిపశువును చేయొద్దు: మాజీ కెప్టెన్



**న్యూఢిల్లీ:** ఆంధ్ర క్రికెటర్, టీమిండియా వికెట్ కీపర్ కెఎస్ భరత్‌కు భారత మాజీ కెప్టెన్ అంజుమ్ చోప్రా అండగా నిలిచారు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ 2023లో టీమిండియా ఓటమికి అతడిని కారణంగా చూపడం సరికాదంటూ మద్దతు ప్రకటించారు. దయచేసి అతడిని బలిపశువును చేయవద్దంటూ మేనేజ్‌మెంట్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా స్వదేశంలో ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా టీమిండియా తరఫున అరంగేట్రం చేశాడు కెఎస్ భరత్. స్టార్ బ్యాటర్ రిషబ్ పంత్ స్థానంలో వికెట్ కీపర్‌గా అవకా శం దక్కించుకున్న అతడు తన విధులను చక్కగా నిర్వర్తించాడు. కానీ కొంతమంది మాత్రం అతడు బ్యాటర్‌గా పంత్ స్థానాన్ని భర్తీ చేయలేకపోయాడంటూ విషం చిమ్మారు. ఈ క్రమంలో ఇంగ్లండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ 2023లో భరత్ బ్యాటింగ్ తీరుపై కూడా పెదవి విరిచారు. కాగా డబ్ల్యుటిసి ఫైనల్లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన భరత్ తొలి ఇన్నింగ్స్‌లో 5 పరుగులకే అవుట్ కాగా రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం 23 పరుగులు చేయగలిగాడు. ఇక ఈ ప్రతిష్టాత్మక ఫైనల్లో టీమిండియా 209 పరుగుల తేడాతో ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కెఎస్ భరత్ బ్యాటింగ్ ప్రదర్శనపై అనవసరపు విమర్శల నేపథ్యంలో అంజుమ్ చోప్రా అతడికి మద్దతు ప్రకటించారు. జులై 12న మొదలుకానున్న వెస్టిండీస్ పర్యటనకు భరత్ స్థానంలో ఇషాన్ కిషన్‌కు చోటు ఇవ్వనున్నారన్న వార్తల నేపథ్యంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రిషబ్‌పంత్ అందుబాటులో లేకపోవడం టీమిండియాకు తీరని లోటే. కానీ అతడిని దృష్టిలో పెట్టుకుని కెఎస్ భరత్ పట్ల అనుచితంగా ప్రవర్తించడం సరికాదు. నిజానికి వికెట్ కీపర్‌గా అతడు తన బాధ్యతలను చక్కగా నెరవేరుస్తున్నాడు. తన ప్రైమరి జాబ్ కూడా వికెట్ కీపింగే కదా! రిషబ్ పంత్ మాదిరే అతడు కూడా బ్యాటింగ్ అదరగొట్టాలని భావించడం పొరపాటే అవుతుంది. భరత్ లోయర్ ఆర్డర్‌లో ఆడుతున్నాడు. వాస్తవానికి టాపార్డర్ బ్యాటింగ్ బాధ్యతను నెత్తినవేసుకోవాలి. మిడిలార్డర్ వాళ్లకు సపోర్టుగా ఉంటుంది. ఇక లోయర్ ఆర్డర్ వీరందరికీ తమ వంతు సహకారం అందిస్తుందంతే! ఈ విషయాలను మనం ఖచ్చితంగా దృష్టిలో పెట్టుకోవాలని. అంతేగానీ బ్యాటింగ్ సరిగా లేదంటూ అతడిని విమర్శించడం సరికాదు అని అంజుమ్ చోప్రా చెప్పుకొచ్చారు. వికెట్ కీపర్‌గా కెఎస్ భరత్ రాణిస్తున్నాడని అతడిని అదే కోణంలో చూడాలని విజ్ఞప్తి చేశారు. కాగా జులై 12, ఆగస్టు 13 వరకు టీమిండియా వెస్టిండీస్‌లో పర్యటించనుంది.

# ఆటపై ఉన్న అవగాహనతోనే యువరాజ్‌ను కాదని ధోనీని కెప్టెన్ చేశాం

## -మాజీ సెలెక్టర్




**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీకి ఉన్న నాయకత్వ లక్షణాలతో పాటు ఆటపై ఉన్న అవగాహనతోనే అతన్ని సారధిగా ఎంపిక చేశామని అప్పటి భారత సెలెక్టర్ భూపిందర్ సింగ్ తెలిపారు. జట్టులో గౌతమ్ గంభీర్, యువరాజ్‌సింగ్, వీరేంద్ర సెహ్వాగ్ వంటి సీనియర్లను కాదనిధోనిని ఎంపిక చేయడానికి గల కారణాలు ఇవేనని ఆయన తాజాగా వెల్లడించారు. డబ్ల్యుటిసి ఫైనల్ ఓటమి నేపథ్యంలో మరోసారి టీమిండియా ఆటతీరుపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో భూపిందర్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. జట్టులో ఉన్న ఆటగాళ్లలో ఒకరిని సారథిని చేయాలని మేం అనుకోలేదు. మేం కెప్టెన్‌గా నియమించానుకునే ఆటగాడికి క్రికెట్‌పై అవగాహన ఉండటంతో పాటు సరైన బాడీ లాంగ్వేజ్, జట్టును ముందుండి నడిపించే నాయకత్వ సామర్థ్యం, టీమ్ వనరులను ఉపయోగించుకునే నైపుణ్యాలు ఉండాలనుకున్నాం. ఇవన్నీ మాకు ధోనీలో కనిపించాయి. సారథిగా ప్రకటించే ముందు ధోనీ ఆటతీరు, బాడీ లాంగ్వేజ్, ఇతరులతో ఎలా మాట్లాడుతున్నాడనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాం. దాంతో మాకు అతనిపై సానుకూల అభిప్రాయం ఏర్పడింది. అప్పుడే ధోనీని సారథిగా ఎంపిక చేశాం అని భూపిందర్‌సింగ్ చెప్పుకొచ్చాడు. ధోనీ సారథ్యంలో టీమిండియా మూడు ఐసిసి టైటిళ్లు గెలిచింది. 2007 టీ 20 వరల్డ్‌కప్, 2011 వన్డే ప్రపంచకప్‌తో పాటు 2013 ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచింది. అప్పటినుంచి 10ఏళ్లు అయినా టీమిండియా ఐసిసి టైటిల్‌గెలవలేకపోయింది. ద్వైపాక్షిక సిరీస్‌లు గెలిచినా ఐసిసి టోర్నీల్లో నాకౌట్ చేరినా టైటిల్ మాత్రం అందుకోలేకపోతోంది. ఈ క్రమంలోనే ఐసిసి టోర్నీల్లో భారత్ విఫలమైనప్పుడల్లా ధోనీ అభిమానులు రచ్చ చేస్తున్నారు.

# ప్రేమపై కింగ్ కోహ్లీ క్రిప్టిక్ పోస్ట్

## అర్థంకోసం డిక్షనరీ కనిపెట్టమంటున్న నెటిజన్లు





**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ నుంచి ఏ చిన్న పోస్ట్ వచ్చినా అది సోషల్ మీడియాను ఓ ఊపు ఊపేస్తుంది. అదే క్రిప్టిక్ పోస్ట్. అయితే దాని అర్థం ఏమిటో తెలియక నెటిజన్ల తలతిరిగిపోతోంది. అలాంటి పోస్ట్‌నే కోహ్లీ మళ్లీ పెట్టాడు. చివరిసారిగా ఆస్ట్రేలియాతో ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఆడిన కింగ్ కోహ్లీ మంగళవారం ప్రేమ గురించి ఇన్‌స్టా స్టోరీ పెట్టాడు. అందులో ప్రేమ అనేది మనల్ని పంచుకున్న వారికి గుర్తింపు. మీఆనందాన్ని కోరుకునేది మీరే అనిఅర్థం వచ్చేలా ఓ కొటేషన్ షేర్ చేశాడు. అయితే ఆ పోస్ట్‌ని కోహ్లీ ఎందుకు పెట్టాడు? ఎవరి కోసం పెట్టాడనే వివరాలు తెలియరాక అటు విరాట్ అభిమానులు, ఇటు నెటిజన్లు పిచ్చెక్కిపోతున్నారు. దానికి సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను షేర్ చేస్తున్నారు. ఇంకా దానిపై పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఈ పోస్ట్‌కి ఎవరైనా అర్థం చెప్పండయ్యా కోహ్లీ పోస్ట్‌లకు అర్థం చెప్పే డిక్షనరీ ఎవరైనా కనిపెడితే బాగుంటుంది అంటూ రాసుకొచ్చారు.

# వాణిజ్యం

# అలీబాబాకు కొత్త చైర్మన్, సిఇఒ

**బీజింగ్, జూన్ 20:** చైనాకు చెందిన దిగ్గజ వ్యాపార సంస్థ అలీబాబాలో నాయకత్వ మార్పు చోటు చేసుకుంది. ఎనిమిదేళ్లుగా చైర్మన్‌గా వ్యవహరిస్తున్న డేనియల్ ఝాంగ్‌ను పదవి నుంచి తప్పించారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న జోసెఫ్ సాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. అలీబాబాలో కీలకంగా ఉన్న టావోబావో, మాల్ ఆన్‌లైన్ వాణిజ్య విభాగాలకు చైర్మన్‌గా ఉన్న ఎడ్డీ వు, అలీబాబా గ్రూప్‌నకు సిఇఒగా వ్యవహరించనున్నారు. కంపెనీ షేర్ల పతనం, కొవిడ్ తర్వాత పుంజుకోవడంలో సంస్థ తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న తరుణంలో నాయకత్వ మార్పు జరగడం విశేషం. కొత్త బాధ్యతలు స్వీకరించనున్న జోసెఫ్ సాయ్, ఎడ్డీ వు ఇరువురూ అలీబాబా సహ-వ్యవస్థాపకుడు జాక్ మాకు నమ్మకస్తులు కావడం విశేషం. పైగా వీరివురూ కంపెనీ సహ-వ్యవస్థాపకులు కూడా. క్లౌడ్ కంప్యూటింగ్ నుంచి లాజిస్టిక్స్, అంతర్జాతీయ వాణిజ్యంలో కంపెనీని పటిష్టపరుస్తామని ఇటీవలే అలీబాబా ప్రకటించింది. ఇందుకోసం ఆరు మార్గాల పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపింది. ఈ తరుణంలో ఝాంగ్ కీలక పదవి నుంచి వైదొలగనుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. క్లౌడ్ బిజినెస్‌కు ఝాంగ్ నేతృత్వం కొనసాగుతుందని అలీబాబా గ్రూప్ తెలిపింది. 2015లో ఝాంగ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. కంపెనీ ఆన్‌లైన్, భౌతిక స్టోర్లను మిళితం చేస్తూ ఆయన తీసుకొచ్చిన కొత్త రిటైల్ వ్యాపార నమూనా మంచి విజయాన్ని అందుకుంది. దీంతో మాల్స్, సూపర్‌మార్కెట్ల విభాగంలో అలీబాబా అగ్రస్థానానికి చేరుకుంది. ఈ క్రమంలో చైనాలోనే అత్యంత విలువైన కంపెనీగా అలీబాబా అవతరించింది.




# పసిడిపై యేటా 13శాతానికిపైగా రాబడి!




**న్యూఢిల్లీ, జూన్ 20:** సార్వభౌమ బంగారం బాండ్లు పెట్టుబడి దారులకు మంచి రాబడులను అందిస్తున్నాయి. గత ఎనిమిదేళ్ల గణాంకాలను చూస్తే ఇదే విషయం తెలుస్తోంది. 2015లో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. భౌతిక బంగారంలో పెట్టుబడులను తగ్గించేందుకు, ఈ డిజిటల్ బంగారం బాండ్‌ను తీసుకొచ్చింది. భౌతిక బంగారంపై పెట్టుబడులను తగ్గిస్తే అది దిగుమతుల భారాన్ని తగ్గిస్తుంది. తద్వారా కరెంట్ ఖాతా లోటు కూడా తగ్గుతోంది. 2015 నుంచి ఇప్పటివరకు ఆర్‌బిఐ 66 విడతల్లో బంగారం బాండ్లలో పెట్టుబడులను స్వీకరించింది. అప్పటి నుంచి చూసుకుంటే సగటు వార్షిక రాబడి రేటు 13.77 శాతంగా ఉన్నట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. నాటి నుంచి ప్రతి విడత సార్వభౌమ బంగారం బాండ్ల పథకంలో ఇన్వెస్ట్ చేస్తూ వచ్చి ఉంటే, యేడాదికి కనిష్టంగా 4.48 శాతం నుంచి గరిష్టంగా 51.89 శాతం చొప్పున రాబడులు వచ్చాయి. పైగా దీనికి యేటా ఆర్‌బిఐ చెల్లించే 2.5శాతం వడ్డీరేటు అదనం అని చెప్పుకోవాలి. సార్వభౌమ బంగారం బాండ్లలో పెట్టుబడులు పెట్టిన వారికి, పెట్టుబడి విలువపై యేటా 2.5 శాతం చొప్పున పథకం కాల వ్యవధి ఎనిమిదేళ్ల పాటు వడ్డీ చెల్లిస్తారు. కాల వ్యవధి ముగిసిన తర్వాత అప్పటి మార్కెట్ విలువ ఆధారంగా బంగారం పరిమాణంపై చెల్లింపులు చేస్తారు. అంతేకాకుండా ఎనిమిదేళ్లపాటు ఇందులో పెట్టుబడి కొనసాగించి వారికి లాభం ఎంత వచ్చినా దానిపై పన్ను ఉండదు.

# ఇండియాలో స్మార్ట్‌ఫోన్ల తయారీ: గూగుల్

**వాషింగ్టన్, జూన్ 20:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజాలు ఒక్కొక్కటిగా భారత దేశానికి తమ ఉత్పత్తిని మారుస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా తన పిక్సెల్ స్మార్ట్‌ఫోన్ల తయారీకి కొంతమేర భారత్‌కు తరలించే పనిలో గూగుల్ ఉంది. భారత్ అందిస్తున్న ప్రోత్సాహకాలతో ఇప్పటికే ఐఫోన్ మేకర్ ఆపిల్ రికార్డుస్థాయిలో ఉత్పత్తిని కొనసాగిస్తోంది. తాజాగా ఇదే అవకాశాన్ని వినియోగించుకోవాలని గూగుల్ యత్నిస్తోంది. ఇందులో భాగంగా లావా ఇంటర్నేషనల్ లిమిటెడ్, డిక్సన్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్, ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ సంస్థలతో ముందస్తు చర్చలు ప్రారంభించింది. వీటి ద్వారా తయారీని ఇండియాకు మార్చే టెక్ దిగ్గజం ఉంది. చైనాలో కఠినమైన కొవిడ్ లాక్‌డౌన్ నిబంధనలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం వంటి కారణాలతో అప్రమత్తమవుతున్న అనేక కంపెనీలు, మోడీ ప్రభుత్వం అందిస్తున్న అందిపుచ్చుకునేందుకు తమ తయారీని ఇండియాకు షిఫ్ట్ చేస్తున్నాయి. గత నెలలో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయంలో సిఇఒ సుందర్ పిచాయ్‌ని కలిసిన తర్వాత తాజా అభివృద్ధి వెలుగులోకి వచ్చిం ది. ఈ క్రమంలో భాగస్వామ్య చర్చల కోసం గూగుల్ ఎగ్జిక్యూటివ్‌లలో దాని వినియోగదారు హార్డ్‌వేర్ విభాగం ఆపరేటింగ్ చీఫ్ అనా కొరల్స్, గ్లోబల్ సప్లై నింగ్ ప్రొడక్ట్ ఆపరేషన్స్ సీనియర్ డైరెక్టర్ మ్యాగీ వీ ఈనెలలో ఇండియాను సందర్శించారు. గత యేడాది 9 మిలియన్ల పిక్సెల్ స్మార్ట్‌ఫోన్‌లను తయారు చేసిన గూగుల్ తన ఉత్పత్తిని చైనా, వియత్నాం నుంచి తరలించే ప్రణాళికతో ఉందని తెలుస్తోంది.



# ఎలక్ట్రిక్ కార్లపై మహిళల ఆసక్తి

**ముంబై, జూన్ 20:** మహిళలు ఎలక్ట్రిక్ కార్ల పట్ల మక్కువ చూపిస్తున్నారు. టాటా మోటార్స్ సంస్థ టియాగో ఎలక్ట్రిక్ కార్ల విక్రయ గణాంకాలు ఇదే విషయాన్ని తెలియచేస్తున్నాయి. చిన్న పట్టణాల్లో టియాగో ఈవీ అమ్మకాలు ఎక్కువగా నమోదవుతున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో విడుదలైన టియాగో ఈవీ కారు ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ రికార్డులు సృష్టిస్తోంది. తక్కువ ధరకు మెరుగైన ఫీచర్లతో ఈ కారు వస్తుండడం పట్ల కస్టమర్లు మక్కువ చూపిస్తున్నారు. ఇప్పటికే 15వేల యూనిట్లను ఈ సంస్థ విక్రయించింది. మరింత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఇప్పటి వరకు విక్రయించిన యూనిట్లలో మహిళలు సొంతం చేసుకున్నవి అధిక సంఖ్యలోనే ఉన్నాయి. సుమారు 24 శాతం కొనుగోలుదారులు మహిళలుగా ఉన్నారు. కానీ కార్ల పరిశ్రమలో సగటు మహిళా కస్టమర్లు 12శాతంగానే ఉండడం విశేషం. అంటే సంప్రదాయ కార్లతో పోలిస్తే ఎలక్ట్రిక్ కార్ల వైపు మొగ్గు చూపించే మహిళలు రెట్టింపు సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా టియాగో ఈవీ కస్టమర్లలో 56శాతం మంది వయసు 49యేళ్లలోపు ఉండడం గమనించొచ్చు.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 20:** దేశీయ స్టాక్‌మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు దాదాపు చివరి గంటన్నర వరకు అదే బాటలో కొనసాగాయి. కనిష్టాలవద్ద కొనుగోళ్ల మద్దతుతో పుంజుకున్న మార్కెట్లు చివరి అరగంటలో స్పష్టమైన లాభాల్లోకి మళ్లాయి. చివరికిసెన్సెక్స్ 159.40 పాయింట్లు లాభపడి 63,327.70 పాయింట్లు వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 61.25పాయింట్లు పెరిగి 18,816.70 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, కోటాక్‌మహీంద్రాబ్యాంకు, ఎల్అండ్‌టి, విప్రో, నెస్లే ఇండియా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్,సన్‌ఫార్మా, ఎంఅండ్ఎం, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, ఎస్‌బిఐ, ఐటిసి వంటి షేర్లు క్షీణించాయి. ఇన్నోవేటర్స్ ఫకేడ్ సిస్టమ్స్‌కు రెండు భారీ ఆర్డర్లు లభించాయి. కంపెనీ షేరు 10శాతం పెరిగి రూ.145.20 వద్ద నిలిచింది. 500 నేరో బాడీ విమానాల ఆర్డరును ఎయిర్‌బస్‌కు ఇచ్చినట్లు ఇండిగో ప్రకటించిన నేపథ్యంలో కంపెనీ షేరు రూ.2,490 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 0.28 శాతం పెరిగి రూ.2,439 వద్ద నిలిచింది.


# టాటాలకు గట్టి పోటీ ఇస్తున్న ఇండిగో..

**ముంబై, జూన్ 20:** దేశీయ విమానయాన రంగంలో మెజారిటీ వాటాను కలిగి ఉన్న ఇండిగో టాటాల ఎయిర్ ఇండియాకు పోటీ ఇవ్వడంలో తగ్గేదే లేదంటోంది. ఇందుకోసం ప్యారిస్ ఎయిర్ షో వేదికగా చారిత్రాత్మక డీల్ ప్రకటించింది. యూరోపియన్ ఏవియేషన్ కంపెనీ ఎయిర్‌బస్‌లోని ఎ320 కుటుంబానికి చెందిన 500 విమానాలకు ఆర్డర్ పెట్టింది. చరిత్రలో ఎయిర్‌బస్ కంపెనీకి ఇంత పెద్ద సంఖ్యలో విమానాల ఆర్డర్ చేయలేదని ఇండిగో ప్రకటించింది. ఈ మెగా కొనుగోలు డీల్ విలువ 55 బిలియన్ డాలర్లని తెలుస్తోంది. పెద్ద ఆర్డర్ కారణంగా కంపెనీకి తక్కువ ధర ప్రయోజనం లభించనుంది. దీనికి ముందు టాటాల యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా 2022 ఫిబ్రవరిలో 470 విమానాల కోసం మెగా ఆర్డర్ పెట్టింది. బోయింగ్ సంస్థతో చేసుకున్న ఈ డీల్ విలువ దాదాపు 70 బిలియన్ డాలర్ల విలువైనదిగా వెల్లడైంది. ప్రస్తుతం ఏవియేషన్ రంగంలో మెజారిటీ కస్టమర్లకు కలిగి ఉన్న ఇండిగో రెండు దశాబ్దాల్లోనే స్టార్టప్ కంపెనీ స్థాయి నుంచి 60శాతం మార్కెట్ వాటా పొందింది. ఇదే క్రమంలో గత యేడాది మార్కెట్లోకి వచ్చిన ఆకాశ కూడా తన సేవలను విస్తరించేందుకు నిధులను సమీకరిస్తోంది. ప్రస్తుతం ఇండిగో 300లకుపైగా విమానాలతో సేవలను కొనసాగిస్తోంది. ఈ కంపెనీకి ఇప్పటికే ఆర్డర్ పెట్టిన 480 విమానాల డెలివరీ పూర్తికావాల్సి ఉంది. అయితే తాజాగా కొత్త విమానాల కోసం ఆర్డర్ చేయడం ద్వారా 2030-35 నాటికి స్థిరమైన డెలివరీలను పొందుతుందని తెలుస్తోంది. 2006లో గురుగావ్ కేంద్రంగా సేవలను ప్రారంభించిన కంపెనీ ఇప్పటి వరకు మొత్తంగా 1,330 విమానాలకు ఎయిర్‌బస్ వద్ద ఆర్డర్ పెట్టింది.




# ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్‌పై సెబి కొరడా..

**ముంబై, జూన్ 20:** పెట్టుబడి దారుల ప్రయోజనాలను కాపాడేందుకు సెబి మరోసారి రంగంలోకి దిగింది. క్లయింట్ల నిధులను దుర్వినియోగం చేసినందుకు కార్వీ సంస్థపై ఇటీవల చర్యలు చేపట్టింది. తాజాగా ఇదే ఆరోపణల నేపథ్యంలో బ్రోకరేజ్ సంస్థ ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్‌పై కొరడా ఝుళిపించింది. కొత్త ఖాతాదారులను ఆన్‌బోర్డ్ చేయకుండా రెండేళ్లపాటు నిషేధించింది. ఏప్రిల్ 2011 నుంచి జనవరి 2017 మధ్య ఐఐఎఫ్ఎల్ ఖాతా పుస్తకాలను కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటరీ అనేకసార్లు తనిఖీ చేసిన తర్వాత ఆ ఆదేశాలు జారీచేసింది. తన యాజమాన్య ట్రేడ్‌ల సెటిల్‌మెంట్ కోసం క్లయింట్ల నిధులను దుర్వినియోగం చేసిందని సెబి తన విచారణలో తేలింది. అలాగే డెబిట్ బ్యాలెన్స్, క్లయింట్ల ట్రేడ్‌ల విషయంలోనూ ఉల్లంఘనలు జరిగినట్లు గుర్తించింది. ఐఐఎఫ్ఎల్‌కు సంబంధించిన పూర్తి డేటాను పరిగణనలోకి తీసుకుంటే, క్రెడిట్ క్లయింట్ల సొమ్మును దుర్వినియోగం చేసింది. తన స్వంత యాజమాన్య ట్రేడ్‌లకు నిధులు సమకూర్చింది. తద్వారా సెబి 1993 సర్క్యులర్‌లోని నిబంధ నలను ఉల్లంఘించింది అని సెబి సభ్యులు ఎస్‌కె మొహంతి తన 64 పేజీల తుది ఉత్తర్వులో పేర్కొన్నారు. ఏప్రిల్ 2011 నుంచి జూన్ 2014 మధ్య 42 ట్రేడింగ్ రోజులలో తన స్వంత లావాదేవీలకు నిధుల కోసం క్రెడిట్ బ్యాలెన్స్‌లను కలిగిన ఖాతాదారుల నిధులను కంపెనీ ఉయోగించింది. సెబి ప్రవర్తనా నియమావళికి నమోదిత బ్రోకర్‌లు అందరూ కట్టుబడి ఉండాలి. అయితే ఈ నిబంధనలను కూడా బ్రోకింగ్ సంస్థ ఉల్లంఘించినట్లు తేలింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.